తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 24.01.2026 | సంపుటి :12 సంచిక : 185 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698



విదేశీ పెట్టుబడుల తరలింపు, వాణిజ్య ఒప్పందాల జాప్యం, అంతర్జాతీయ అనిశ్చితి కారణమంటున్న నిపుణులు

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశీయ కరెన్సీ రూపాయి పతనం కొనసాగుతోంది. అంతర్జాతీయ విపణిలో డాలరుతో రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ మరోసారి ఆల్‌టైం కనిష్టానికి పడిపోయింది. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో శుక్రవారం ఒక్కరోజే డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.91.99కి 1.9 శాతం పడిపోయింది. ఇవాళ్టి మార్కెట్ వాల్యూ ప్రకారం ఒక్క అమెరికన్ డాలర్ పెడితే,మన డబ్బూ రూ. 91.99లు వస్తాయన్నమాట. మరోవైపు స్టాక్‌మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. 769 పాయింట్ల నష్టంతో 81.537 వద్ద సెన్సెక్స్ ముగిసింది. 241 పాయింట్ల నష్టంతో 25,048 వద్ద నిఫ్టీ ముగిసింది. రూపాయికి ఇప్పటివరకు ఇదే కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు తమ నిధులు తరలించడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఆలస్యం వంటివి సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు కూడా కారణమని అనలిస్టులు పేర్కొంటున్నారు. డిసెంబర్‌లో ఒకసారి 91 మార్కు దాటగా.. తాజాగా మరోసారి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలకు రూపాయి విలువ చేరడం గమనార్హం. పతనానికి ప్రధాన కారణాలు ఏంటంటే.. రూపాయి విలువ ఇంతలా దిగజారడానికి వెనుక పలు కారణాలు ఉన్నట్లు మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. విదేశీ పెట్టుబడుల తరలింపు: దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లు తమ నిధులను భారీగా ఉపసంహరించుకుంటున్నారు. వాణిజ్య ఒప్పందాల జాప్యం: అమెరికాతో జరగాల్సిన కీలక వాణిజ్య ఒప్పందాల్లో జాప్యం జరగడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. **అంతర్జాతీయ అనిశ్చితి:** ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు మరియు డాలర్ బలపడటం వంటివి రూపాయిపై ఒత్తిడిని పెంచాయి. దిగుమతి వస్తువులు(ఎలక్ట్రానిక్స్, ఆయిల్, గోల్డ్) ఎక్కువ ఖరీదవుతాయి. విదేశీ ప్రయాణాలు, చదువులు, రెమిటెన్స్(ఫారెన్ ఎక్స్‌ఛేంజ్ మార్జిన్) ఖర్చు పెరుగుతుంది. ఎక్స్‌పోర్టర్లకు

మిగతా 2లో..

ఫోన్ ట్యాపింగ్‌కేసులో కేటీఆర్‌పై ఏడు గంటల పాటు

ప్రశ్నలవర్షం

ఫోన్ ట్యాపింగ్‌లో ముగిసిన భారాస నేత విచారణ

హైదరాబాద్(జనంసాక్షి): ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచారణ ముగిసింది. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి దాదాపు 7 గంటల పాటు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు ఆయనను ప్రశ్నించారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన విరాళాలు, ఎలక్టోరల్ బాండ్లు.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొందరు వ్యాపారవేత్తలు, రాజకీయ నేతల ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి కేటీఆర్‌పై అధికారులు ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలిసింది. అలాగే ఈ కేసులో నిందితుడు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, కేటీఆర్‌ను కలిపి గంట పాటు విచారణ చేసినట్లు సమాచారం. సిట్ విచారణ అనంతరం కేటీఆర్ నేరుగా తెలంగాణ భవన్‌కు వెళ్లారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అగ్రనేతలు హరీష్ రావు, కేటీఆర్ విచారణ ముగియడంతో తదుపరి వంతు కేసీఆర్‌దేనని రాజకీయవరగాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు 22 సిట్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

ఇది లీకుల ప్రభుత్వం

- సిట్ విచారణకు పూర్తిగా సహకరించాను
- ఇవాళ్టి విచారణలో నేను తప్ప అక్కడ ఏ 'రావూ' లేరు
- ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ కుట్రలు
- దుష్ప్రచారాలు నమ్మి తప్పుడు వార్తలు ఇవ్వొద్దని మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నా :కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాలక్షేప కథాచిత్రాలు నడుపుతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ముగిసిన అనంతరం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. "సిట్ విచారణకు పూర్తిగా సహకరించాను. ఎందుకు లీకులు ఇస్తున్నారని సిట్ అధికారులను ప్రశ్నించాను. ఈ ప్రభుత్వం లీకు వీరుల ప్రభుత్వం. కేవలం లీకుల మీద నడిచే ప్రభుత్వం. హీరోయిన్ల పేరుతో దుష్ప్రచారం చేశారు.. అది నిజమేనా అని సిట్‌ను అడిగా. మేం అలాంటి వార్తలు మీడియాకు చెప్పలేదని సిట్ అధికారులు చెప్పారు.

మిగతా 2లో..

సింగరేణి టెండర్లపై విచారణ జరపండి

సంస్థలో సోలార్ పవర్ కుంభకోణం :హరీశ్

హైదరాబాద్(జనంసాక్షి): సీఎం రేవంత్‌రెడ్డి బంధువు భూ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టామని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆధారాలతో సహా బయటపెట్టేసరికి ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా అయ్యిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ యన మాట్లాడారు. కుంభకోణం ఎలా బయటకు వచ్చిం దని వారంతా తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. రెండేళు దాటినా.. ఇంకా లీక్ రాజకీయాలే చేస్తారా? అని విమర్శించారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు ప్రజలు చరమగీతం పాడతారని వ్యాఖ్యానించారు. "సింగరేణిలో 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లో పెద్ద కుంభకోణం జరిగింది. ఎంఎస్ఎంఈలు పాల్గొనకూడదని మూడింటికి కలిపి ఒకేసారి టెండర్లు పిలిచారు. సోలార్ పవర్ టెండర్ అనుమతులు కఠినం చేశారు. ప్రభుత్వం అనుకున్న వారికి టెండర్లు కట్టబెట్టేందుకు నిబంధనలు మార్చారు. దేశ వ్యాప్తంగా

మిగతా 2లో..

జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటానికైనా సిద్ధం

దేశానికే ఆదర్శంగా మన వ్యవసాయం

రికార్డు స్థాయి దిగుబడులు.. అదే స్థాయిలో కొనుగోళ్లు: మంత్రి ఉత్తమ్

హుజుర్‌నగర్‌లో గరవ్నర్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హుజూర్‌నగర్(జనంసాక్షి): రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85% మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. హుజూర్నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, గతంలో 50 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించామని చెప్పారు. కృష్ణ ,గోదావరి జలాలలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటైనకైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్ నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్

మిగతా 2లో..

సొంత పార్టీ నేతల ఫోన్లనూ ట్యాప్ చేశారు

- ఆ ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుంది
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్(జనంసాక్షి): తాము కక్ష సాధింపు రాజకీయాలు చేస్తే బీఆర్ఎస్ నేతలు జైల్లో ఉండేవారని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. చట్ట ప్రకారమే కేసుల దర్యాప్తు ఉంటుందని తెలిపారు. గతంలో ప్రతిపక్ష నేతలవే కాదు సొంత పార్టీ నేతల ఫోన్లనూ ట్యాప్ చేశారని ఆరోపించారు. హైదరాబాద్ భూములను ప్రైవేట్ వాళ్లకు అక్రమంగా కట్టబెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఫోన్లు మాట్లాడాలంటే భయపడేవాళ్లమని వ్యాఖ్యానించారు. సింగరేణిలో అక్రమాలు ఎప్పుడు జరిగాయో తేటతెల్లం అవుతుందన్నారు. "నక్సల్స్ వంకతో తన ఫోన్ ట్యాపింగ్ చేశారని అధికారులు చెప్పారు. నటులు, వ్యాపారులు ఏమైనా తీవ్రవాదులా.. ఎందుకు ట్యాప్ చేశారు. కవిత బయటపెట్టిన వాటికి ఆధారాలు ఇవ్వాలని కోరుతున్నా. 547 మంది ఫోన్లను ట్యాప్ చేశారని అధికారులు

మిగతా 2లో..

టీవీ సీరియల్‌లా సిట్ విచారణ

- ఇంత వరకూ ఫోన్ ట్యాపింగ్ దొంగలను పట్టుకోని ప్రభుత్వం 2లో..
- కేసీఆర్ కుటుంబం ఎందరి జీవితాలనో నాశనం చేసింది: బండి

డబ్ల్యూహెచ్‌వోనుంచి అమెరికా బయటికి

ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదులుగుతున్నట్లు ప్రకటించిన అగ్రరాజ్యం

వాషింగ్టన్(జనంసాక్షి): అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అనేక విషయాల్లో దూకుడుగా వ్యవహరిస్తున్న ట్రంప్ సర్కార్ ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌వోనుంచి అధికారికంగా వైదొలిగింది. రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు సందర్భాల్లో ఆ సంస్థ నుంచి వైదొలుగుతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా అగ్రరాజ్యం తన నిర్ణయాన్ని ప్రకటించడం గమనార్హం. కొవిడ్ మహమ్మారిని అదుపు చేయడంలో, సంస్కరణలను అమలుచేయడంలో డబ్ల్యూహెచ్‌వో విఫలమైందని అమెరికా ఆరోగ్య, మానవ సేవల విభాగం తెలిపింది. ఇకపై డబ్ల్యూహెచ్‌వోకు అమెరికా నుంచి వచ్చే అన్నిరకాల నిధులు నిలిపివేస్తున్నామని.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దాని అన్ని కార్యాలయాల నుంచి యూఎస్ సిబ్బందిని వెనక్కి పిలిపించినట్లు వెల్లడించింది. ఈ సంస్థకు సంబంధించిన సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపుల నుంచి కూడా తప్పుకుంటున్నట్లు తెలిపింది. అయితే ఇకనుంచి పరిమిత పరిధి మేరకు డబ్ల్యూహెచ్‌వోతో కలిసి పనిచేయనున్నట్లు యూఎస్ ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. అయితే డబ్ల్యూహెచ్‌వో నుంచి అగ్రరాజ్యం వైదొలిగే సమయానికి అమెరికా దానికి 260 మిలియన్ డాలర్ల (రూ.2,382 కోట్లు) బకాయిలను చెల్లించాల్సి ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదికలు వెల్లడించాయి. ఈ విషయంపై డబ్ల్యూహెచ్‌వో అధికారులు మాట్లాడుతూ.. సంస్థ నుంచి తప్పుకుంటున్నట్లు అమెరికా వెల్లడించగానే సరిపోదని.. సంస్థకు బకాయిపడిన

మిగతా 2లో..

దావోస్ వ్యాఖ్యల ఎఫెక్ట్..

కెనడాకు పంపిన ఆహ్వానం వెనక్కి

- అమెరికా సంచలన నిర్ణయం
- ట్రంప్ విశ్వాసాన్ని కోల్పోతున్నారు: జేపీ మోర్గాన్

న్యూయార్క్(జనంసాక్షి): కెనడా ప్రధాని మార్క్ కార్నీ దావోస్ వేదికగా ట్రంప్ 'గ్రీన్‌లాండ్' సుంకాలను తీవ్రంగా వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గాజా శాంతి మండలిలో చేరాలని కెనడాకు పంపిన ఆహ్వానాన్ని ట్రంప్ వెనక్కి తీసుకున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో తన నిర్ణయాన్ని వెలువరించారు. ఇప్పటి వరకు ఏర్పాటైన ప్రతిష్టాత్మక బోర్డులలో గాజా శాంతి మండలి కూడా ఒకటని తెలిపారు. దావోస్‌లో ఇటీవల నిర్వహించిన సమావేశంలో కార్నీ మాట్లాడుతూ..

మిగతా 2లో..

కేరళలో మార్పు అనివార్యం

- గుజరాత్‌లో భాజపా విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైంది
- తిరువనంతపురం ర్యాలీలో ప్రధాని మోదీ

తిరువనంతపురం(జనంసాక్షి): కేరళలో మార్పు అనివార్యమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తిరువనం తపురంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. గుజరాత్‌లో భాజపా విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందని.. ఇదే సీన్ కేరళలో కూడా రిపీట్ అవుతుందన్నారు. ఇటీవల నగరంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్

మిగతా 2లో..

జనగణనకు కేంద్రం రంగం సిద్ధం

- 33 ప్రశ్నలతో వివరాల సేకరణ
- గెజిట్ విడుదల చేసిన కేంద్ర సర్కార్

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశ వ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ

మిగతా 2లో..

మేడారం జాతరకు కేంద్రం సహాయం

రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
24.01.2026

మత సామరస్యానికి ప్రతీక 'జాన్ పహాడ్ దర్గా'

ఉర్సు ఉత్సవాలలో గంధం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్

పాలకవీడు(జనంసాక్షి): జానపహాడ్ దర్గా హిందూ, ముస్లింల ఆరాధ్య దైవం అని,మత సామరస్యానికి ప్రతీక అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ సైదులు బాబా దర్గా ఉరుసు ఉత్సవాల ప్రధాన ఘట్టం అయిన గంధం ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్,మిర్యాలగూడ ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,ముజావర్ జానీ బాబా ఇంటి వద్దనుండి సందల్ ఖానా వరకు పవిత్ర గంధాన్ని ఎత్తుకుని ఉరేగింపులో పాల్గొన్నారు.అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాన్ పహాడ్ సైదులు బాబాను దర్శించుకోవడం నా అదృష్టం అని,మత సామరస్యానికి ప్రతీక ఈ జాన్ పహాడ్ దర్గా అని,ముస్లింలతో పాటు హిందువులు కూడా అదే స్థాయిలో దర్శించుకుంటారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ నరసింహ,ఆర్డిఓ శ్రీనివాసులు, డిఎస్పి శ్రీధర్ రెడ్డి,నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లకొండ విజయలక్ష్మి నర్సింహారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ నాయక్,మోతిలాల్ నాయక్, సుబ్బారావు, నూకల సందీప్ రెడ్డి,ముజవర్ జానీ బాబా,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రూపాయి ఘోరంగా పతనం

కొంత లాభం కలగవచ్చు. కానీ, మొత్తంగా మన ఎకానమిపై ఒత్తిడి పెరుగుతుంది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ రికార్డు స్థాయిలో పతనమైంది. బంగారం, వెండి దిగుమతులు పెరగడం, దేశీయ మార్కెట్ల నుంచి ఈఎఎలు విక్రయాలను కొనసాగించడం వంటి పరిణామాల మధ్య రూపాయి విలువ భారీగా పడిపోయింది. బుధవారం ఒక దశలో 77 పైసలు మేర పడిపోయింది. మంగళవారం 90.97 వద్ద ముగిసిన రూపాయి మారకపు విలువు ఈ ఉదయం 91.05 వద్ద ప్రారంభమైంది.

టీవీ సీరియల్‌లా సిట్ విచారణ

కరీంనగర్(జనంసాక్షి):ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్‌లా కొనసాగుతోందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్నట్లు కేటీఆర్ వ్యవహారం ఉందన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని విమర్శించారు. కేటీఆర్ సిరిసిల్ల కేంద్రంగా అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేయించారు. ఆయన చేసిన దారుణాలతో కొన్ని కుటుంబాలు మునిగాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్ట్‌లు జరగవు. కేసీఆర్ కుటుంబసభ్యులను అరెస్ట్ చేసే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని తేలిపోయింద న్నారు. దేశభద్రత కోసం జరిగే ట్యాపింగ్‌కు..తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధమే లేదు. మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జీల ఫోన్లు ట్యాప్ చేశారు. సిట్‌లో మంచి అధికారులు ఉన్నారు.. కానీ ప్రభుత్వం వారికి స్వేచ్ఛను ఇవ్వడం లేదన్నారు. ఈ కేసులో ఒక్క రాజకీయ నేతనైనా అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు చేపట్టేవాళ్లం. తప్పు చేసిన నేతలు, అధికారులను అరెస్ట్ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చాలా మంది పారాశ్రామిక వేత్తలను బెదిరించి కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. సినిమా హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేసి లాభపడ్డారని ఆరోపించారు. స్వయంగా తన ఫోన్ ట్యాప్ అయిందని సీఎం,పలువురు మంత్రులే చెప్పారన్నారు.. జడ్జిల ఫోన్లు, ప్రతిపక్ష నేతల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని బండి సంజయ్ చెప్పారు. కేసీఆర్ కుటుంబమే ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిందన్నారు బండి సంజయ్. ఎలక్టోర్ బాండ్ల పేరుతో బీఆర్ఎస్ కోట్లు వసూలు చేసిందన్నారు. ఎంత మంది ఆస్తులను జప్తు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ పోలీస్ అధికారి ప్రభాకర్ రావును కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇంత హడావుడి చేస్తున్న సిట్ ఏం సాధించిందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక్క రాజకీయ నేతను అరెస్ట్ చేయలేదన్నారు. కాంగ్రెస్ కొండను తవ్వి ఎలుకను పట్టుకోలేకపోతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సిట్ విచారణ పేరుతో ప్రభుత్వం టైం పాస్ చేస్తుందన్నారు బండి సంజయ్ . స్వయంగా కేసీఆర్ కూతురే ఫోన్ ట్యాప్ అయిందని చెప్పిందన్నారు. కేసీఆర్ భయానికి యాచకులు కూడా వాట్సప్ కాల్స్ మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఫోన్ ట్యాపింగ్ పై కంప్లైంట్ చేశానని బండి సంజయ్. తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన సిట్ లో ఆఫీసర్లు నిజాయితీ పరులని.. వారికి స్వేచ్ఛనివ్వాలన్నారు బండి సంజయ్. అవినీతి ఆరోపణలను డైవర్ట్ చేయడానికి హడావిడి చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ సర్కార్ కు లేదన్నారు బండి సంజయ్. ఏఐసీసీ ఆఫీస్ కు ..ఫాంహౌస్ కు డీల్ కుదరడం లేదని అందుకే కేసును సాగదీస్తున్నారని చెప్పారు. అన్ని ఆధారాలుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పు చేసిన పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకుంటేనే ప్రజలకు నమ్మకం కల్గుతుందన్నారు బండి సంజయ్.

మేడారం జాతరకు కేంద్రం సహాయం

మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క – సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూ లల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది.

జలాల హక్కులు కాపాడుకునేందుకు

ఏ పోరాటానికైనా సిద్ధం

నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు.'వ్యవసాయం ఒక విజ్ఞానమని" ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు, అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు. దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్ధిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్ నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు, జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన శంకుస్థాపన చేశారు. అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. "వ్యవసాయం ఒక విజ్ఞానమని", ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని, ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ , యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరులను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ , ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వేర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రంగా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు.జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవేర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జనగణకు కేంద్రం రంగం సిద్ధం

ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్ గెజిట్ విడుదల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది. కుటుంబంలో ఎవరెవరు ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిదే కేంద్రం తేల్చి చెప్పింది. ఏ విధమైన మరుగుదొడ్డి ఉందో రికార్డుల్లో స్పష్టంగా చెప్పాలని గణన అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్నానాల కోసం ఏ తరహా బాత్‌రూం ఉందో వివరాల్లో పొందుపరచాలని తెలపాలని వెల్లడించింది. వంట కోసం వాడుతున్న గ్యాస్ కనెక్షన్ వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు.

ఇది లీకుల ప్రభుత్వం

అడ్డగోలు లీకులను నమ్మి తప్పుడు వార్తలు ఇవ్వొద్దని మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నా. మాకు కూడా కుటుంబాలు ఉన్నాయని మీడియాకు నా విజ్ఞప్తి. ఇప్పుడు మా ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని సిట్‌ను అడిగాను. మీకు ఏ నటులు ఫిర్యాదు చేశారని సిట్‌ను ప్రశ్నించా. నా ప్రశ్నలకు సిట్ అధికారులు నీళు నమిలారు. ఏవో కొన్ని పేర్లు చెప్పి.. వాళ్లు తెలుసా అని అడిగారు. మమ్మల్ని విచారించడంపై లీకులు వండి మీడియాకు ఇస్తారు. ఈరోజు నన్ను ఎవరితోనూ కలిపి విచారించలేదు. ఇవాళ్టి విచారణలో నేను తప్ప ఏ 'రావూ' లేరు. మరోసారి విచారణకు పిలుస్తామంటే.. వస్తానని చెప్పాను" అని కేటీఆర్ తెలిపారు.

ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ కుట్రలు: కేటీఆర్

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు పది సార్లు పిలిచినా హాజరవుతానని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తప్పు చేయనపుడు భయపడాల్సిన పనిలేదని చెప్పారు. నేడు సిట్ విచారణకు వెళ్లనున్న నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అటెన్షన్ డైవర్షన్ కోసమే సిట్ విచారణ పేరుతో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. "మంత్రులతో పాటు మా అందరి ఫోన్లను సీఎం రేవంత్‌రెడ్డి ట్యాప్ చేయిస్తున్నారు. రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతున్నారు. ఆరు గ్యారంటీలు, సింగరేణి బొగ్గు కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ కుట్రలు చేస్తున్నారు. నాలుగు కోట్ల ప్రజలను నయవంచన చేసిన ముఖ్యమంత్రిని వదిలిపెట్టం. కాంగ్రెస్‌ను గద్దె దించే వరకు పోరాడతాం. సిట్ విచారణలో ప్రతి ప్రశ్నకూ సమాధానం చెప్తాను. ఈ కేసులు మాకు కొత్తేమీ కాదు.. బెదిరింపులకు భయపడం. కొత్తనాటకాలతో కాలయాపన చేస్తున్నారు. నాపై లేనిపోని లింకులు అంటగట్టి చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తూనే ఉంటాం. నా పరువుకు భంగం కలిగించిన రేవంత్, ఆయన తొత్తులను వదిలిపెట్టను" అని కేటీఆర్ అన్నారు.

సింగరేణి టెండర్లపై విచారణ జరపండి

ఒక మెగావాట్ సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.3కోట్లు అవుతుంది. రాష్ట్రంలో మాత్రం ఒక మెగావాట్ సోలార్ ఉత్పత్తికి రూ.5.04 కోట్లు ఇచ్చారు. అదనంగా సింగరేణి భూములు కూడా ఇచ్చారు. సింగరేణిలో సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.214 కోట్లు అదనంగా చెల్లించారు. సింగరేణిలో మరో సోలార్ పవర్‌ప్లాంట్‌లోనూ స్కామ్ చేశారు. ఇంకో చోట 1 మె.వా సోలార్ ఉత్పత్తికి రూ.7కోట్లు కట్టబెట్టారు.

సొంత పార్టీ నేతల ఫోన్లనూ ట్యాప్ చేశారు

చెబుతున్నారు" అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు.

బీఆర్ఎస్‌పై దయాకర్ తీవ్ర విమర్శలు

జైలుకు వెళ్లాలని బీఆర్ఎస్ నేతలకు బాగా ఉబలాటంగా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఎద్దేవా చేశారు. "తెలంగాణలో ఎన్నికలంటే డబ్బులు, ప్రలోభాలు ఉండాలనే విధంగా బీఆర్ఎస్ తయారు చేసింది. మీరు చేసిన పాపాలు, తప్పిదాలపై మరో ఐదేళ్లు విచారణ చేసినా సమయం సరిపోదు. డ్రోన్ కేసులో రేవంత్‌రెడ్డిని జైలుకు పంపారు. ప్రొఫెసర్ కొదండరామ్ ఇంటి తలుపులు బద్దలు కొట్టి అరెస్ట్ చేశారు. మేమెప్పుడూ రాజకీయ క్షక్ష సాధింపునకు పాల్పడలేదు. సిట్ అధికారులు, పోలీసులను కేటీఆర్ బెదిరిస్తున్నారు. అనైతిక రాజకీయాలు చేస్తున్నారు" అని విమర్శించారు.

కేటీఆర్, హరీశ్‌పై బల్మూరి వెంకట్ ఫిర్యాదు

మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ సందర్భంగా పోలీసు అధికారులను వారిద్దరు బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

మెడికల్ సీటు కోసం పాదం నరుక్కున్న విద్యార్థి!

'దివ్యాంగుల కోటా' కోసం ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన విద్యార్థి వక్రమార్గం

లక్నో(జనంసాక్షి):డాక్టర్ కావాలని కలలు కనే విద్యార్థులు.. వాటిని సాకారం చేసుకునేందుకు కృషి, పట్టుదలతో ప్రయత్నిస్తారు. కానీ, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ విద్యార్థి మాత్రం వక్రమార్గాన్ని ఎంచుకున్నాడు. రెండు సార్లు నీట్ ప్రవేశ పరీక్ష రాసి విఫలమైన అతడు.. దివ్యాంగుల కోటాలో తేలికగా సీటు పొందవచ్చని భావించి తీవ్ర చర్యకు దిగాడు. ఇందుకోసం తన పాదాన్నే నరుక్కున్నాడు. చివరకు అతడి ప్రయత్నం బెడిసికొట్టడంతో పోలీసు కేసు ఎదుర్కొనే పరిస్థితి వచ్చింది.ఉత్తర్‌ప్రదేశ్‌లోని జౌన్‌పుర్‌కు చెందిన సూరజ్ భాస్కర్ (20) ఇటీవల తీవ్రంగా గాయపడ్డాడు. గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి పారిపోయారని, పాదం తెగిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడని అతడి సోదరుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులకు.. సూరజ్ ఇచ్చిన వాంగ్మూలంలో అనేక లోపాలు కనిపించాయి. అతడి ఫోన్‌ను పరిశీలించగా.. అందులో ఓ మహిళ నంబర్ తొలగించి ఉండటం మరిన్ని అనుమానాలకు తావిచ్చింది. అతడి డైరీలోనూ "2026లో నేను డాక్టర్ అవుతాను" అని రాసి ఉండడంతో ఆ దిశగా దర్యాప్తు కొనసాగించిన అధికారులకు షాకింగ్ విషయం తెలిసింది.వైద్య విద్య ప్రవేశ పరీక్షను రెండు సార్లు రాసిన సూరజ్.. అర్హత సాధించలేకపోయాడు. దీంతో తీవ్ర ఒత్తిడికి లోనై ఎలాగైనా సీటు పొందాలని భావించాడు. దివ్యాంగుల కోటాలో తేలికగా సీటు సాధించవచ్చని అనుకున్నాడు. ఇందుకోసం ఓ పాదాన్ని తొలగించుకున్నాడు. ప్రమాదంలో ఇదంతా జరిగిందని నమ్మించేందుకు.. గుర్తుతెలియని దుండగులు దాడి చేశారనే కట్టుకథ చెప్పినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో అతడిపై ఏయే సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలనే దానిపై న్యాయ సలహా తీసుకుంటున్నట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదాలను నివారించే దిశగా

'అరైవ్ అలైవ్'

- నిజామాబాద్‌లో ' సెక్యూరిటీ కౌన్సిల్' ప్రారంభం
- డిజిపి బి.శివధర్ రెడ్డి చేతుల మీదుగా లోగో ఆవిష్కరణ

నిజామాబాద్(జనంసాక్షి):'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా జనవరి 27వ తేదీ వరకు నిర్వహించనున్నారు ఈ నెల 13న ప్రారంభమైన ఈ కార్యక్రమాలు సెలవు రోజులు మినహాయించి దాదాపు పది రోజుల పాటు కొనసాగనున్నాయి ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈనెల 20వ తేదీన నిర్మల్ జిల్లాలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి శుక్రవారం నాడు నిజామాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు నిర్వహించిన కార్యక్రమాల సంఖ్య 3,836కు చేరింది.రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా ఈ రోడ్ సేఫ్టీ అవగాహన ప్రచారాన్ని అమలు చేస్తోంది. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతను సామూహిక ఉద్యమంగా మార్చడమే ప్రధాన ఉద్దేశంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి.ప్రతి పౌరుడిలో రోడ్డు భద్రత పట్ల బాధ్యతాభావం పెంపొందించడం, ప్రమాదాలకు దారితీసే నిర్లక్ష్యపు ప్రవర్తనను తగ్గించడం, డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని బలోపేతం చేయడం ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్టం చేస్తూ సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు.విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, మీడియా, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖలు, న్యాయవ్యవస్థ ప్రతినిధుల భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం కొనసాగుతోంది. తెలంగాణను దేశానికి ఆదర్శ రోడ్డు భద్రతా రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు.హెల్మెట్ వినియోగం , సీటుబెల్ట్ ధరించడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం నివారణ, మద్యం సేవించి డ్రైవింగ్‌పై కఠిన చర్యలు, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటో ఓవర్‌లోడింగ్, మీటర్?యూనిఫాం నిబంధనల అమలు, హైబీమ్ లైట్ల దుర్వినియోగం చేయకపోవడం, ఎడమవైపు నుంచి ఓవర్‌టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్ల నిర్మూలన వంటి ప్రాధాన్యత అంశాలను ఆయా కార్యక్రమాల్లో వివరిస్తున్నారు.జిల్లా స్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ ఈ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. డివిజన్ స్థాయిలో ఎస్డీపీఓలు, మండల స్థాయిలో సీఐలు, ఎస్సైలు, గ్రామాల్లో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ ట్రాఫిక్ సేఫ్టీ కమిటీల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్నారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎన్‌సీసీ ప్రతినిధులు, యువత, ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ యజమానులు తదితరులను ఈ ఉద్యమంలో భాగస్వాములుగా చేస్తున్నారు.డిఫెన్సివ్ డ్రైవింగ్, విద్యార్థులు యువత అవగాహన, గ్రామీణ రోడ్డు భద్రత, మహిళలుకుటుంబ భద్రత, మద్యం సేవించి వాహనం నడపేవారిపై జీరో టాలరెన్స్, కార్పొరేట్ రవాణా రంగ సహకారం వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గ్రామ సభలు, విద్యాసంస్థలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్, క్యాబ్ సేవలు, మాల్స్, మార్కెట్లు, రైతు బజార్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మత సంస్థలు, స్వయం సహాయక సంఘాలతో కలిసి విస్తృత ప్రచారం చేపడుతున్నారు. ప్ర

మంత్రులను, ఎమ్మెల్యేలను తరిమి కొడుతున్నారు

- చెప్పడానికి..చేయడానికి ఏమీలేక విమర్శలు
- ప్రభుత్వంపై మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాసగౌడ్

హైదరాబాద్, జనవరి23 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పడానికి, చేయడానికి ఏమీ లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు తరిమికొడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్‌లుగా గెలిచారని పేర్కొన్నారు. నేను చనిపోయే పరిస్థితి వచ్చిందంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. మున్సిపల్ ఎన్నిలక ముందు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తలేమని డీజీపీ చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. డిపార్ట్‌మెంట్ చేసే పనులకు ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. అరాచక శక్తులు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయి బీఆర్ఎస్‌ను బద్నాం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. హామీలు అమలు చేయలేక.. పోలీసులతోనే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని తెలిపారు. పోలీసులతోనే నామినేషన్లు వేయిస్తున్నారని పేర్కొన్నారు. జడ్చర్లలో కాంగ్రెస్ నాయకుడు ఎస్సై గల్లా పట్టుకున్నాడని తెలిపారు. పోలీసులను కొడుతుంటే ప్రజాస్వామ్యం ఎక్కడుందని ప్రశ్నించారు. నిజాయితీగా పనిచేసే పోలీసులను లూప్‌లైన్‌లో పెడుతున్నారని అన్నారు. జీవితాలు త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇప్పుడు తెలంగాణ ద్రోహులు ఆ వ్యవస్థలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు ఓయూ, అశోక్ నగర్ వెళ్లి మాట్లాడే పరిస్థితి లేదని అన్నారు. హైదరాబాద్‌లో మహిళలకు రక్షణ లేదన్నారు.

కేటీఆర్‌కు సిట్ నోటీసులు రాజకీయ కుట్రలో భాగమే

- బీఆర్ఎస్ నాయకులు మేడిపల్లి వివేక్ రెడ్డి

హైదరాబాద్ (జనంసాక్షి) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ నాయకులు మేడిపల్లి వివేక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్‌కు సిట్ నోటీసులు కేవలం రాజకీయ కుట్ర, డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని, మొన్న హరీష్ రావుకు నోటీసులు నేడు కేటీఆర్‌కు నోటీసులనీ రోజుకో కొత్త డ్రామాకు తెరలేపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వమనీ, ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి తమ అక్రమాలను, కుంభకోణాలను బయటపెడ్తున్న ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారనీ, ఇలాంటి ఎన్ని కేసులు ఎన్ని నోటీసులు పంపినా కేసీఆర్ గారి సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవనీ, రెట్టింపు ఉత్సాహంతో మీ స్కాములను బయటపెడుతూనే వుంటామనీ, ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా నిన్ను ప్రశ్నిస్తూనే వుంటామనీ వివేక్ రెడ్డి తెలిపారు. పాలన చాతకాక ఇలాంటి కుట్రా రాజకీయాలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని చూసి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, ఎన్నో త్యాగాలతో ఏర్పడిన తెలంగాణను అభివృద్ధి చేయకుండా తన వ్యక్తిగత కక్షలకు సమయాన్ని వృధా చేస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తునట్టు వివేక్ రెడ్డి తెలిపారు.

కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు

- బీఆర్ఎస్ పోరాట స్ఫూర్తి చెక్కుచెదరదు
- దక్షిణాఫ్రికా బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ అధ్యక్షుడు నాగరాజు గుర్రాల

హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో రాజీలేని పోరాటానికి ప్రతీకగా నిలిచిన పార్టీ బీఆర్ఎస్ అని, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి స్పష్టం చేయడం అభినందనీయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఒత్తిడులకు లొంగకుండా, ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయడం బీఆర్ఎస్ కు మాత్రమే సాధ్యమని ఆయన మాటలు మరోసారి రుజువు చేశాయి అని నాగరాజు గుర్రాల బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ అధ్యక్షుడు, దక్షిణాఫ్రికా అన్నారు. కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. అదే నాయకత్వంలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించామని దేశమంతా గుర్తిస్తోంది. అధికారం ఒక హక్కు కాదు, అది ప్రజలు అప్పగించిన బాధ్యత అని కేసీఆర్ చెప్పిన మాటలను కేటీఆర్ తన రాజకీయ జీవితంలో అక్షరాలా అమలు చేశారు. గత 15 ఏళ్లుగా రాష్ట్రం కోసం, ప్రజల కోసం నిబద్ధతతో పనిచేసిన నాయకుడు కేటీఆర్. ఎలాంటి బాధ్యత అప్పగించినా శక్తివంచన లేకుండా నిర్వర్తించారు. అధికారం అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడలేదు. ప్రతిపక్షాల కుటుంబాలను, పిల్లలను రాజకీయాల్లోకి లాగి వేధించే దిగజారుడు రాజకీయాలకు బీఆర్ఎస్ ఎప్పుడూ దూరంగా ఉందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో కేటీఆర్‌వ్యక్తిత్వ హననం చేయడం, లేనిపోని వార్తలు సృష్టించి ఆయన కుటుంబసభ్యులను మానసిక క్షోభకు గురి చేయడం తీవ్రంగా ఖండనీయం. తన అంతరాత్మ సాక్షిగా అక్రమాలు చేయలేదని కేటీఆర్ గారు స్పష్టం చేయడం ఆయన నిజాయితీకి నిదర్శనమన్నారు. ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుంది. నిజం గెలుస్తుంది. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

సినిమా పేరుతో 40 లక్షలు వసూలు చేసినట్లు ఫిర్యాదు

ముంబై, జనవరి23 (జనంసాక్షి) : ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు పలాష్ ముచ్చల్ తాజాగా వివాదంలో చిక్కుకున్నాడు. సినిమా రంగంలో పెట్టుబడుల పేరుతో మోసం చేశాడంటూ అతడిపై మహారాష్ట్రలో తాజాగా ఫిర్యాదు నమోదైంది. సాంగ్లీ జిల్లాకు చెందిన సినీ ఫైనాన్షియర్, నటుడు వైభవ్ మానే పలాష్ తన వద్ద నుంచి సుమారు రూ. 40 లక్షలు వసూలు చేసి మోసం చేశారని పోలీసులను ఆశ్రయించారు. టీమిండియా మహిళా క్రికెటర్ స్మృతి మంధాన తండ్రి ద్వారా వీరికి పరిచయం ఏర్పడగా, 'నజరియా' అనే సినిమా నిర్మాణం కోసం పెట్టుబడి పెడితే భారీ లాభాలు ఇస్తానని, అలాగే సినిమాలో పాత్ర కూడా ఇస్తానని పలాష్ హామీ ఇచ్చినట్లు బాధితుడు పేర్కొన్నారు. పలాష్ మాటలను నమ్మి ఆన్‌లైన్ ద్వారా రూ. 40 లక్షలు చెల్లించినప్పటికీ, సినిమా నిర్మాణం పూర్తి చేయకుండా, డబ్బు తిరిగి ఇవ్వకుండా ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేశారని వైభవ్ తన ఫిర్యాదులో ఆరోపించారు. ప్రస్తుతం సాంగ్లీ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు ఈ వ్యవహారంపై ప్రాథమిక విచారణ జరుపుతున్నారు.

మేడారంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

- సురక్షిత తాగునీటి సౌకర్యం ఏర్పాటు
- దాదాపు 5500 తాత్కాలిక నల్లాలు ఏర్పాటు
- 5700 టాయిలెట్లు నిర్మాణం
- 5000 శానిటేషన్ సిబ్బంది

మేడారం,జనవరి23(జనం సాక్షి): దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క జాతరకు హాజరయ్యే కోట్లాది మంది భక్తులకు సురక్షిత తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు మేడారం జాతర ప్రాంతం మొత్తంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోంది. ప్రధానంగా ఈ జాతరకు హాజరయ్యే భక్తులకు తాగునీటి సౌకర్యం, అన్ని టాయిలెట్ బ్లాక్స్ వద్ద నిరంతర నీటి సదుపాయం, అన్ని ప్రభుత్వ శాఖల వద్ద తాగునీటి సౌకర్యం, పెద్ద సంఖ్యలో టాయిలెట్ బ్లాకుల నిర్మాణం చేపట్టారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం మిషన్ భగీరథ ఆధ్వర్యంలో దాదాపు 5500 తాత్కాలిక నల్లాలు ఏర్పాటు చేశారు. వీటిలో,517 బ్యాటరీ ఆఫ్ టాప్స్,47 సిస్టెర్న్స్,312 సిస్టర్న్ టాప్స్ ,10 చలివేంద్రాలున్నాయి. 2024 జాతరలో 5222 నల్లాలు మాత్రమే ఏర్పాటు చేయగా ఈసారి జాతరకు 5500 నల్లాలు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ జాతరకు గాను రూ.13.70 కోట్ల వ్యయంతో గ్రామీణ నీటి సరఫరా విభాగం మిషన్ భగీరథ శాఖ ద్వారా 57 పనులను చేపట్టడం జరిగింది. గతంలో ఉన్న సదుపాయాలకు అదనంగా, ఒక అధికుల సామర్థ్యం కలిగిన బోర్ వెల్, రెండు బోరెవెల్-పంప్స్,ఐదు కొత్త సిస్టర్స్, ఒక కొత్త ఓఎచ?స?ర్,26 టాయిలెట్ బ్లాక్స్, ఒక క్యూలైన్ నిర్మాణం,మరో 9 ఇతర పనులను చేపట్టి పూర్తి చేశారు. మేడారం ప్రధాన ఆలయం పరిసరాలు,జాతీయ రహదారి,పార్కింగ్ ప్రాంతాలు,వివిధ గ్రామాల నుండి వచ్చే దారులు,చెరువుల సమీపంలో ఈ తాగునీటి సౌకర్యంతోపాటు టాయిలెట్ లను ఏర్పాటు చేసారు.

5700 టాయిలెట్ల ఏర్పాటు...

మేడారానికి వచ్చే లక్షలాది భక్తుల సౌకర్యార్థం మేడారం తోపాటు చుట్టూ పక్కల ప్రాంతాల్లో దాదాపు 5700 టాయిలెట్లను తాత్కాలికంగా నిర్మించారు. మొత్తం 285 టాయిలెట్ బ్లాకులుగా ఏర్పాటు చేసి వీటిని పరిశుభ్ర4రంగా నిర్వహించేందుకు 255 సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు.

మేడారంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు 5000 శానిటేషన్ సిబ్బంది....

ఈనెల 28 నుండి 31 తేదీ వరకు జరిగే మేడారం జాతరకు దాదాపు కోటిన్నర మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఇంతటి భక్త జన సమూహానికి ఏవిధమైన ఇబ్బందులు కలుగ కుండా ఉండేందుకు ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అధిక సంఖ్యలో 5000 మంది పారిశుధ్య సిబ్బందిని ప్రత్యేకంగా నియమించింది. రోజుకు మూడు షిఫ్టులుగా పనిచేసి ఈ పారిశుధ్య సిబ్బంది, జాతర మొత్తం ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు వ్యర్థాలు,చెత్తను ఏరివేస్తారు. పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు, జాతర మొత్తాన్ని 25 సెక్టారులుగా విభజించి 526 పర్యవేక్షక అధికారులను నియమించారు. సేకరించిన వ్యర్థాలు, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడానికి, 100 టాక్టర్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా,దుమ్ము,ధూళి లేవకుండా రహదారులపై నీటిని స్ప్రే చేయడానికి 150 వాటర్ ట్యాంకర్లను కూడా ఉపయోగిస్తున్నారు. వీటితోపాటు పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణలో, వరంగల్ నగర పాలక సంస్థ, ఇతర మున్సిపాలిటీలనుండి 40 స్వచ్ఛ ఆటోలను,16 డోజర్లు,13 మొబైల్ టాయిలెట్స్,18 స్వీపెంగ్ యంత్రాలు,12 జె.సి.బి లను కూడా ప్రత్యేకంగా ఉపయోగిస్తున్నారు.

తెలంగాణ తనాన్ని కాపాడుకుందాం

- టియుడబ్లుజె అధ్యక్షుడు అల్లం నారాయణ
- టీహెచ్ స్ఫూర్తితో నాటి ఉద్యమ పోరాటానికి సిద్ధపడుదాం...
- తెలంగాణ జర్నలిస్టులకు, అల్లం నారాయణ పిలుపు..

కుత్బుల్లాపూర్, జనవరి 23 (జనంసాక్షి) : తెలంగాణ తనాన్ని కాపాడుకుంటామని, పదేళ్ల కిందట పోరాడి సాధించుకున్న తెలంగాణను మళ్లీ వెనక్కి పోనివ్వబోమని, మన అస్థిత్వాన్ని, సంస్కృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ (ఖఐజీ) అధ్యక్షుడు, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, అల్లం నారాయణ పిలుపునిచ్చారు. సంఘం నియోజకవర్గ నూతన కమిటీ ఆవిర్భావ సందర్భంగా..శుక్రవారం కుత్బుల్లాపూర్ లో నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. హైదరాబాద్ మనదని, తెలంగాణ మనదని స్పష్టం చేస్తూ.. ఇక్కడ మళ్లీ ఆంధ్రా నాయకుల చక్రాలు తిప్పడం సాగదని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ ను యూ టీ చేసే కుట్రలను తిప్పికొడదామన్నారు. నాటి తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (ఙజీఖీ) ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రదర్శించాల్సిన సమయం వచ్చిందని అల్లం నారాయణ అన్నారు. " ఆంధ్రా పార్టీలకు తెలంగాణలో యేం పని? చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వంటి నాయకులకు తెలంగాణలో ఏం పని ? తెలంగాణ కు తనదైన సినీ ప్రపంచం, సంస్కృతి ఉన్నాయి, మాపై మీ ఆధిపత్యాన్ని రుద్దడమేమిటి? మేమేమైనా లేనోళ్లమా? లేకిడోళ్ళమా ?"అని మండి పడ్డారు.

'తెలంగాణ జర్నలిస్టులము తెలంగాణను ఎనుకకు పోనియం. చంద్రబాబు తో మాకేంపని ? ఆంధ్రా సినిమా హీరోలతో తెలంగాణ కు ఏం పని? పదేండ్లు గడిసిపోయాయి..ఇంకా ఇక్కడ మీకెంపని? అని ప్రశ్నించారు. తెలంగాణ సమాజం చైతన్యవంతమైనదని, ఇక్కడి వనరులపై, సంప్రదాయాలపై ఇతరుల ఆధిపత్యాన్ని సహించే ప్రసక్తే లేదని మరోసారి స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి కుట్రలను తిప్పికొట్టాలని కోరారు.

తెలంగాణ వనరుల దోపిడీపై అప్రమత్తం: చంటి క్రాంతి కిరణ్

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, తెలంగాణ స్వభావాన్ని కోల్పోతే మన ఉనికికే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పార్టీలన్నీ విడిపోయి ఉన్నా, తెలంగాణ కోసం అందరినీ ఏకం చేసిన ఘనత తెలంగాణ జర్నలిస్టు ఉద్యమానికి ఉందని గుర్తు చేశారు.

"తెలంగాణ వనరులను దోచుకున్న వారిని హీరోలుగా పొగడడం, ఎన్టీఆర్ వంటి వారిని ఇక్కడ కీర్తించడం భవిష్యత్తులో పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. దీనిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి." అని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు.

తెలంగాణ జర్నలిస్టుల ప్రయోజనాలకోసం సంఘం పాటుపడుతుంది : టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి సాధించుకున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే కృషి కొనసాగుతూనే ఉంటుందని, దేశంలో మరెక్కడా లేని విధంగా సంక్షేమ నిధిని ఏర్పాటు చేసుకొని, ఆక్రెడిషన్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించుకుని తెలంగాణ జర్నలిస్టుల హక్కులకోసం పోరాడుతున్న ఏకైక సంఘం అల్లం నారాయణ అధ్యక్షుడుగా వున్న టీయూడబ్ల్యూజేనేనని స్పష్టం చేశారు.

తెలంగాణ స్వరాష్ట్రం కోసం దశాబ్దాలపాటు సాగిన ఉద్యమాల్లో తెలంగాణ జర్నలిస్టులది కీలక భూమిక అని టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేశ్ హజారి అన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే నినాదం తో, ఉద్యమ శక్తులను సమన్వయ పరిచి వారిని ఒక్కతాటి మీదికి తెచ్చి, రాష్ట్రాన్ని సాధించి తిరిగి పదేండ్ల స్వయం పాలనలో ప్రగతి పథంలో పునర్నిర్మాణం చేసుకోవడంలో తెలంగాణ జర్నలిస్టులది స్ఫూర్తిపంతమైన పాత్ర అని హజారి అన్నారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రంలో, మన అస్థిత్వాన్ని ఆగం చేసే నాటి ఉమ్మడి రాష్ట్ర పరిస్థితులు దాపురించాయని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ స్వయంపాలనను దెబ్బతినకుండా చూసుకోవలసిన సందర్భంలో చైతన్యాన్ని ప్రదర్శించాలని హజారి పిలుపునిచ్చారు.

జర్నలిస్టుల సొంత ఇంటి కల సాకారానికి కృషి: కొలను హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ జర్నలిస్టులకు సొంత ఇంటి కల సాకారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కిషోర్ రెడ్డి లు స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టకు ఇందిరమ్మ పథకం కింద నిధులు మంజూరు చేసి ఇళ్లను నిర్మిస్తామన్నారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేస్తామని వారు ప్రకటించారు. తెలంగాణ చైతన్యాన్ని రగిలించేలా, మన కలలను, సంప్రదాయాలను కాపాడుకోవడానికి ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నేతలు పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శి కార్యవర్గానికి రాష్ట్ర కమిటీ నేతలు అభినందనలు తెలిపారు. వారిని శాలువాలు మూమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి యోగానందం, టీయూడబ్ల్యూజే అధ్యక్ష కార్యదర్శులు విష్ణువర్ధన్ రెడ్డి, రమణకుమార్, సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, తిరుపతి నాయక్, రంగు వెంకటేష్ గౌడ్,శివాజీ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోలా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొలిపాక వెంకట్ తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కమిటీకి గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు,ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి,కోశాధికారి బాబు లు ప్రమాణ స్వీకారం చేశారు.

సీఎం ప్రజావాణిలో 464 దరఖాస్తులు

హైదరాబాద్ (జనంసాక్షి) : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 464 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 112, రెవెన్యూ శాఖకు సంబంధించి 35, ఇందిరమ్మ ఇండ్ల కోసం 244 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 73 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సూర్య ప్రకాష్, పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ ఉమేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: SECUNDERABAD
O.P.No 14 OF 2024

Between :
M.Jyothi, W/o Late M.Devaraj, aged about: 51 years, H.No: 2-5-6, Kattakindi Basti, Sikh Village, VTC, Secunderabad-500009
....Petitioner
AND
1. Hyderabad, Metropolitan Water Supply and Sewage Board, Rep by : General Manager (Engineer), O&M Div VII, HMWSSB, Maredapally, Secunderabad.
2. To All Concerned
3. A.Krishna , S/o Gopi, Occ: Pvt Employee, Aged about :29 years,
4. Sridhar, S/o Gopi, Occ: Pvt Employee, Aged about : 27 years,
5. Bhaskar, S/o Gopi, Occ: Pvt Employee, Aged about :19 years,
Preposed Respondents 3 to 5 are R/o: 1-7-507/33, Flat No: 105, 2nd Floor, Zamistanpur, Ramnagar, Musheerbad, Hyderabad 500020
...Respondents

To,
Respondent No : 3,4, and 5
The general public hereby informed that M.Jyotho W/o Late M.Devaraj have filed petition for Succession Certificate of legal heirs of deceased A.Lalitha. The case is posted on 05.02.2026 for calling objections Respondents No. 3, 4 and 5 and the general public. They may appear and file objections if any on 05.02.2026 at 10.30 A.M before the III Senior Civil Judge City Civil Court at Secun - derabad filing which the matter will be decided on the material available.
(By the order of Hon'ble court)
DHANA LAKSHMI DIVILI
(AP 2754/2022)Advocate
Plot No. 57, Balaji Enclave,
Sikh Village,
Secunderbad 500009.
dhanalakshmidivili@gmail.com
Ph No:781585615

ఫోన్ ట్యాపింగ్ సర్వసాధారణం

- అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తాయి
- బిఆర్ఎస్ నేతలను టార్గెట్ చేయడం దారుణం
- సిట్ విచారణాధికారం సజ్జనార్‌కు లేదు
- బిఆర్ఎస్ నేత, మాజీ ఐపిఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, జనవరి23 (జనంసాక్షి) : తెలంగాణ ప్రజల భద్రతతో పోలీసు అధికారులు ఆడుకుంటున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తమ పోస్టింగ్‌ల కోసం పోలీసులు వికృత క్రీడలో భాగస్వాములయ్యారని తెలిపారు. హరీశ్‌రావు, కేటీఆర్‌కు సంబంధం లేని శాఖల గురించి పోలీసులు విచారణకు పిలిచారని మండిపడ్డారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులతో కలసి మీడియాతో మాట్లాడుతూ.. ట్యాపింగ్‌కు సిట్ వేయడమే చట్ట వ్యతిరేకమని అన్నారు. కానీ 380 సాక్షులను విచారించారని మండిపడ్డారు. కానిస్టేబుళ్లు, హోంగార్డులను బలవంతంగా విచారించినట్లు తెలిసిందని అన్నారు. వారి నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ వేశారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌కు పోలీసులకు ఎలాంటి సంబంధం ఉండదన్నారు. ఆ విషయం డీజీపీ, సీపీ సజ్జనార్‌కు కూడా తెలుసన్నారు. ఫోన్ ట్యాపింగ్ పక్రియ గోప్యంగా జరుగుతుందని తెలిపారు. హోంమంత్రి, సీనియర్ ఐపీఎస్‌లకు కూడా ఎస్ఐబీ ఎక్కడ ఉంటుందో తెలియదని అన్నారు. ఫలానా విధంగా సమాచారం సేకరించినట్లు ప్రధాని, ముఖ్యమంత్రికి కూడా చెప్పరని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు సజ్జనార్ విచారణ ఎదుర్కొంటున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆ రోజు నోటుకు ఓటు కేసులో సజ్జనార్ ఫోన్ ట్యాపింగ్ చేశాడని కేసులు పెట్టారని అన్నారు. ఇప్పుడు అదే సజ్జనార్ ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ చేస్తా అంటున్నాడని అన్నారు. రాజకీయ నాయకులను వేధించడానికి ఏర్పాటు చేసిన సిట్‌కు సజ్జనార్ చీఫ్‌గా ఉన్నాడని తెలిపారు. సజ్జనార్ సిట్‌ను లీడ్ చేసి, ట్యాపింగ్ వ్యవహారాన్ని విచారించే నైతిక అర్హత లేదన్నారు. రూ.50లక్షలతో దొరికినప్పుడు సీఐడీ డీసీపీగా కూడా సజ్జనార్ ఉన్నారని.. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి ఉన్నాడన్నారు. ఆనాడు సజ్జనార్, ఇంకా కొంతమంది అధికారులు తమ ఫోన్లు ట్యాప్ చేశారని ఏపీలో కేసులు ఉన్నాయని తెలిపారు. ఏ అర్హతతో ట్యాపింగ్ విచారణ చేస్తున్నారో చెప్పాలని సజ్జనార్‌ను డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీశ్‌రావుపై పెట్టిన కేసు చెల్లదని సుప్రీంకోర్టు చెప్పిందని తెలిపారు. అయినప్పటికీ ఆయన్ను సిట్ విచారణకు పిలిచిందని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ తప్పు కాదని రేవంత్ రెడ్డినే గతంలో చెప్పాడు అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దేశ రక్షణ కోసం పోలీసులు చేస్తారు. ఫోన్ ట్యాప్ చేయడం నేరం కాదని.. దేశ రక్షణ కోసం ట్యాపింగ్ చేయవచ్చని నాడు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ చెప్పిన వీడియోని చూపించారు. మరి ఈ రోజు ఇదే ముఖ్యమంత్రి బీఆర్ఎస్ నేతలపై ట్యాపింగ్ మీద కేసులు పెడుతున్నాడని విమర్శించారు.

సమాన అవకాశాలు నేటికీ గగనమే..

సృష్టిలో ఆడపిల్లకు ప్రత్యేకమైన స్థానం ఉన్నది. కుటుంబ సంబంధాలు, ప్రేమాభిమానాలు, సహనం, త్యాగం, మానవీయ విలువలకు ఆడపిల్లలు ఆధారస్థంభాలు. వారికి కల్పించే అవకాశాలతోనే సమాజ పురోగతి ఆధారపడుతుంది. ఈ క్రమంలో ప్రతి ఏటా జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటారు. భారత ప్రభుత్వం 2008 నుంచి మహిళా & శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. భారత రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాలు ద్వారా ఇందిరా గాంధీ మొదటి మహిళా ప్రధానమంత్రిగా జనవరి 24న ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బాలిక దినోత్సవం జరుపుకుంటారు. బాలికలు హక్కులు, విద్య, ఆరోగ్యం, బాల్య వివాహం, సామాజిక వివక్ష వంటి సవాళ్లను చర్చించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. నేటి ఆధునిక ప్రపంచంలో బాలికలు అనేక రంగాల్లో దూసుకుపోతున్నప్పటికీ.. సామాజికంగా సవాళ్లను కూడా ఎదుర్కొంటున్నారు. విద్య, ఆరోగ్యం, భద్రత, జీవిత నాణ్యతలో ఇంకా వివక్షత కొనసాగుతుంది. ముఖ్యంగా వీటి ప్రభావం దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల బాలికలపై అధికంగా ఉంది.

లింగ వివక్షను అంతమొంది సాధికారత వైపు నడిపించాలంటే విద్య కీలకం. ఈ క్రమంలో దేశంలో గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో పాఠశాలకు వెళ్లని బాలికలను విద్యా వైపు నడిపించడంలో ఎడ్యుకేట్ గర్ల్స్ అనే స్వచ్ఛంద కృషి అభినందనీయం.

సమాన అవకాశాలకు దూరమే..

భారతదేశంలో బాలికలు బాలురుతో సమానంగా సమాజంలో వారు విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి అవకాశాలకు నోచుకోలేకపోతున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (NFHS)-5 ప్రకారం , 15-49 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో 57 శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. దాదాపు 5 మంది స్త్రీలలో ఒకరు తక్కువ బరువుతో ఉన్నారు. ఈ సమస్యలు తల్లి, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. స్త్రీలకు ఋతుస్రావం, గర్భధారణ, చనుబాలిచ్చే సమయంలో అధిక పోషక అవసరం. గిరిజన ప్రాంతాల్లో బడికెళ్లాల్సిన బాలికలు పెళ్లి పీటలెక్కుతున్నారు. చదువు, ఆటపాటలతో హాయిగా గడపాల్సిన ఈడులో గర్భం దాల్చుతుండడంతో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ఇటీవల కాలంలో ప్రేమ వివాహాలు బాలికలపై తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. యుక్త వయసులో క్షణికావేశంతో ఇంటిని వదిలి వివాహం చేసుకోవడంతో కుటుంబం మద్దతు కోల్పోయి మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాలికలను పుట్టకుండానే నిరోధించే చర్యలు చాపకింద నీరులా కొనసాగుతున్నాయి. ఇప్పటికీ బాలికలని లింగ నిష్పత్తి పలు రాష్ట్రాల్లో సమానస్థితికి చేరలేదు. పితృస్వామ్య భావజాలమే దీనికి కారణం. అశ్లీల చిత్రాలు, మానవ అక్రమ రవాణాలో మహిళలు, బాలికలే బాధితులు. దీంతో లైంగిక దుశ్చర్యలకు బలవుతున్నారు. ఈ సమస్యలన్ని ప్రధానంగా వెనుకబడి అట్టడుగు వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ బాలికలు ఎదుర్కొంటున్నారు. పేదరికం, ఆర్థిక సమస్యలే కారణం. ఆ వర్గాల తల్లిదండ్రులు ఇప్పటికీ బాలికలను భారంగానే చూస్తున్నారు. ఇప్పుడిప్పుడే విద్యలో రాణిస్తున్నప్పటికీ బాలికలు ఉన్నత, సాంకేతిక విద్యలో ఆశించిన స్థాయిలో లేరు. భారతదేశంలో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణితం (STEM)గ్రాడ్యుయేట్లలో దాదాపు 43శాతం మంది మహిళలు ఉన్నప్పటికీ ఈ రంగంలోని ఉద్యోగాలలో 14శాతం మాత్రమే ఉన్నారు. ఈ క్రమంలో సిబిఎస్సి ఉడాన్ పథకం ఆర్థిక సహాయం అందిస్తున్నారు. తద్వారా ఇంజనీరింగ్ విద్యలో బాలికల ప్రవేశానికి మద్దతు పలుకుతుంది. 2035 నాటికి ఉన్నత విద్యలో 50 శాతం లింగ సమానత్వాన్ని సాధించాలని నూతన జాతీయ విద్యా విధానం 2020 లక్షిస్తుంది.

విద్యతోనే బాలిక ఎదుగుదల : భారతదేశంలో బాలిక, మహిళ విద్య, అభివృద్ధికి మొట్టమొదట కృషి చేసిన ఆది దంపతులు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే. సావిత్రిబాయి బాలికలకు విద్య బోధించడానికి వెళ్లే సమయంలో ఆధిపత్య కులాలు ఆమెపై రాళ్లు, చెత్త, పశువుల పేడ నీళ్ళు చల్లి తీవ్ర అవమానాలు చేసేవారు. ఆమె కృషి వల్లనే ఈ దేశంలో ఆడపిల్లలు చదువుకొని ఉద్యోగాలు చేస్తున్నారు. రాజ్యాంగం సూచించిన ప్రత్యేక చర్యలతో వారి అభివృద్ధికి బాటలు పడ్డాయి. పదేళ్ల క్రితం పిల్లల లింగ నిష్పత్తి పెంచడం, బాలికల విద్య కొరకు బేటీ బచావో బేటీ పడావో కీలక పథకం తీసుకువచ్చారు. ఈ క్రమంలో లింగ నిష్పత్తి మెరుగుపడింది. మహిళలు సంస్థాగత ప్రసవాలు పెరిగాయి. శ్రామిక శక్తిలో వారి భాగస్వామ్యం పెరుగుతుంది. ఇంకా పురోగతి సాధించాల్సిన అవసరం ఉంది. బాల్య వివాహ నిషేధ చట్టం, 2006, పోక్సో చట్టం 2012, సుకన్య సమృద్ధి యోజన, పోషణ్ అభియాన్, మిషన్ వాత్సల్య మొదలైనవి చట్టాలు, పథకాలు ఆడపిల్లల భద్రతకు ఎదుగుదలకు ఉద్దేశించినవి. కానీ క్షేత్రస్థాయి అమలులో లోపాల వల్ల బాలికల పట్ల దుర్వివక్షణ కొనసాగుతుంది. అభివృద్ధికి నోచుకోని అట్టడుగు, అణగారిన వర్గాల బాలిక అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపట్టాలి. పాఠశాల దశలో బాలికల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలి. పోషకాహారాన్ని అందించాలి. ఆర్థిక మద్దతునివ్వాలి. లింగ వివక్షను అంతమొంది సాధికారత వైపు నడిపించాలంటే విద్య కీలకం. ఈ క్రమంలో దేశంలో గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో పాఠశాలకు వెళ్లని బాలికలను విద్యా వైపు నడిపించడంలో ఎడ్యుకేట్ గర్ల్స్ అనే స్వచ్ఛంద కృషి అభినందనీయం. దేశవ్యాప్తంగా 30వేల వరకూ అత్యంత మారుమూల గ్రామాలలో సుమారు 20 లక్షల మంది బాలికలకు విద్యనందించింది. ఆ సంస్థ కృషికిగాను గతేడాది రామన్ మెగసెసే అవార్డు వరించింది. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ సంస్థగా 'ది ఫౌండేషన్ టు ఎడ్యుకేట్ గర్ల్స్' చరిత్ర సృష్టించింది. ప్రతి బాలిక సావిత్రిబాయి పూలే త్యాగాలను, పోరాటాలను స్మరించుకొని అభివృద్ధి వైపు ప్రయాణించాలి.

సంపతి రమేష్ మహారాజ్
సామాజిక విశ్లేషకులు
7989579428

సామ్రాజ్యవాదం నగ్న దోపిడీ నైజం

ప్రపంచం రాజకీయ చరిత్ర సామ్రాజ్యవాదుల మారుమూల కుట్రల పన్నాగాలతో నిండి ఉంది. ఇటీవలి దశలో ట్రంప్ ప్రకటనలు,చర్యలు ఈ దౌర్జన్యం పూరిత రౌడీ ఇజాన్నీ బహిరంగంగా, నిర్లజ్జగా మారి 'దోపిడీ దొంగల ముఠా' స్వరూపాన్ని బహిర్గతం చేస్తుంది. ఇది కేవలం ఒక అభిప్రాయం మాత్రమే కాదు, ఇటీవలి కాలంలో పరిణామం చర్యలు, ప్రకటనలు దీనికి నిదర్శనాలు.

సోవియట్ యూనియన్ పతనానంతరం చాలా మంది పశ్చిమ దేశాల బృందాలు 'చరిత్ర ముగింపు దశను ప్రకటించి, ప్రజాస్వామ్యం, ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క విజయగాథలు పాడారు. వారి వాదన ప్రకారం, ఇక సోషలిజం అనేది పోటీ లేకుండా పోయింది. ఈ వ్యవస్థ ప్రపంచానికి శాంతి, స్వేచ్ఛ, సంపదను పంచగలదు అని ప్రచారం జరిగింది. కానీ ఇంతవరకు జరిగిన, జరుగుతున్న వాస్తవ చరిత్ర ఇందుకు భిన్నమైన కథనాన్ని చెప్తున్నాయి. సోవియట్ యూనియన్ పతనం తరువాత పోటీ అంతరించడంతో, పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క స్వార్థపూరితమైన, దోపిడీ స్వభావం నిర్భంధాలు లేకుండా బయటపడింది. ప్రపంచవ్యాప్తంగా ఇది గమనించిన మార్పు.

వెనిజులా విషయానికొస్తే నగ్న దోపిడీకి ఒక నమూనా మాత్రమే. ఇటీవలి సంఘటనల్లో వెనిజులా ఉదంతం అనేది ఒక అత్యంత స్పష్టమైన ఉదాహరణ మాత్రమే. దేశీయంగా జరిగిన ప్రజాస్వామిక ఎన్నికల్లో గెలిచిన అధ్యక్షుడు నికోలస్ మదురోను, అతని భార్యను వారి నుండి బలవంతంగా తీసుకుపోయి, అమెరికాలో నిర్బంధించారు. ఇది ఎటువంటి అంతర్జాతీయ చట్టాలకు లేదా నైతిక నియమాలకు లోబడి జరగలేదు. దీని వెనుక ఉన్న కారణాన్ని అమెరికాకు చెందిన ట్రంప్ స్వయంగా బహిరంగంగా చెప్పాడు: "అక్కడి భూమినుండి బ్రహ్మాండమైన స్థాయిలో సంపదను మేం వెలికితీయ బోతున్నాం." వెనిజులా ప్రపంచంలోనే అతిపెద్ద నిరూపిత చమురు నిల్వలను కలిగి ఉంది (సుమారు 300 బిలియన్ బారెల్స్). ఈ వనరులపై నియంత్రణ సంపాదించడమే ఇక్కడ మా లక్ష్యం. ఇది ఒక దేశాన్ని దోచుకోవడానికి దాని నాయకుడిని బందీ చేసిన పచ్చి దొంగతనం.

నిజానికి ఇందులో కొత్తది ఏమీ లేదు, కానీ పద్ధతులు మారాయి. ఈ దౌర్జన్య స్వభావం కొత్తది కాదు. 20వ శతాబ్దంలో, అమెరికా మరియు ఇతర సామ్రాజ్యవాద శక్తులు అనేక ప్రజాస్వామిక బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను ఉరి తీసిశాయి, కూల్చివేశాయి. 1953లో ఇరాన్ లో డాక్టర్ మొసద్దెఘ్ ప్రభుత్వాన్ని సీఐఏ పెట్టిన కుట్రతో పడగొట్టి, సాంప్రదాయిక షాను సింహాసనానికి తీసుకువచ్చారు. 1973లో చిలీలో అధ్యక్షుడు సాల్వడార్ అలెండేని సైనిక దండయాత్ర ద్వారా పదవి నుండి తొలగించి, దేశాన్ని క్రూర శాసనం కిందకు తెచ్చారు. ఇటీవలి కాలంలో ఇరాక్ లో సద్దాం హుస్సేన్ మీద తప్పుడు ఆయుధాల ఆరోపణలు చేసి యుద్ధం చేసి, అతనిని ఉరితీశారు. లిబియాలో కర్నల్ గద్దాఫీని క్రూరంగా చంపారు. ఇలా ప్రతి ఉదంతంలోనూ ఆ దేశ

వనరులపై (చమురు, ఖనిజాలు, భౌగోళిక భూమి ఆక్రమణ) నియంత్రణ కోసం పోరాటమే కనిపిస్తుంది. అయితే, గతంలో ఈ చర్యలను 'మానవ హక్కులు', 'ప్రజాస్వామ్యాన్ని రక్షించడం' వంటి సౌమ్యమైన సిద్ధాంత ముసుగులతో సమర్థిస్తూ వచ్చారు. కానీ ఇప్పుడు, ముఖ్యంగా ట్రంప్ యుగంలో, ఆ ముసుగు పూర్తిగా తొలగిపోయింది. సామ్రాజ్యవాదం తన దోపిడీ స్వభావాన్ని నగ్నంగా, మొండిగా, మొరటుగా ప్రదర్శిస్తున్నది. అందుకు ట్రంప్ రోజూ చేసే ప్రకటనలే దీనికి నిదర్శనం.

సామూహిక దుర్మార్గానికి అంతర్జాతీయ మద్దతు:

ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అమెరికా ఈ దుర్మార్గ చర్యలకు పశ్చిమ యూరోపియన్ దేశాలు (బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్) ఒప్పుకునే మద్దతు ఇస్తున్నాయి. గాజాలో జరుగుతున్న మానవతా విపత్తు, వెనిజులాలో జరిగిన అక్రమ నేరాలను కూడా ఈ దేశాలు సమర్థిస్తున్నాయి. అయితే తాము 'ఉదారవాదులం' అని, 'మానవ హక్కుల రక్షకులం' అని ప్రచారం చేసుకుంటూనే ఉంటాయి. ఈ రెట్టింపు ప్రమాణాలు సామ్రాజ్యవాదపు ఆధిపత్యానికి కీలకం.

సోవియట్ యూనియన్ లేకపోవడం: ఒక పెద్ద శూన్యత:

గత చరిత్రలో అలాంటి దుర్మార్గాలను ఎదుర్కొన్న దేశాలకు సోవియట్ యూనియన్ ఒక బల శక్తిగా అండగా నిలిచేది. ఉదాహరణకు 1962లో క్యూబా క్షిపణి సంక్షోభ సమయంలో సోవియట్ యూనియన్ హెచ్చరిక వలన అమెరికా దాడి నుండి క్యూబా రక్షింపబడింది. అదే విధంగా 1956లో ఈజిప్టు మీద బ్రిటన్, ఫ్రాన్స్ దాడికి సోవియట్ యూనియన్ బెదిరింపు కారణంగా ఆ దాడి నిలిచిపోయింది. ప్రస్తుతం అలాంటి ప్రతి-శక్తి లేకపోవడం, సామ్రాజ్యవాద దేశాలు తమ దోపిడీ పరంపరకు పూర్తిగా నిర్భంధాలు లేకుండా నిరాఘాటంగా సాగించడానికి అవకాశం దొరికింది.

తిరుగుబాటు, భవిష్యత్తు

అయినా, ఈ 'దోపిడీ దొంగల ముఠా' దశ ఎంతకాలం కొనసాగుతుందో ప్రశ్నార్థకమే. ప్రపంచ ప్రజలు, ముఖ్యంగా వలస పాలనను ఎదుర్కొన్న దేశాల ప్రజలు, మళ్లీ బానిసత్వానికి లోనవ్వరు. వెనిజులాలోనే చూడండి: మదురో తర్వాత అధికారంలోకి వచ్చిన ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగెజ్ కూడా అమెరికా చర్యను ఖండించి, మదురోను విడుదల చేయాలని డిమాండ్ చేసింది. దాంతో ట్రంప్ ఆమెను బెదిరించవలసి వచ్చింది. అంటే, దేశీయ సంకల్పాన్ని నిర్మూలించడం గతంలోలా అంత సులభం కాదు. అరబ్ వసంత కాలంలో అమెరికా-సమర్థన పొందిన నియంతలు ఎలా పడిపోయారో చూశాం. అదే విధంగా, సామ్రాజ్యవాదం యొక్క నగ్న దోపిడీని తట్టుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా నవోదయం, సహకారం రావడం అనివార్యం. చిన్న దేశాలు తమ వనరులపై హక్కు కోసం, వారి స్వయం నిర్ణయాధికారం కోసం పోరాటం సాగిస్తూనే ఉంటాయి. ప్రపంచ రాజకీయాల్లో బహుళ ధ్రువత్వం గురించిన చర్చలు పెరుగుతున్నాయి. అమెరికా ఆధిపత్యాన్ని ప్రశ్నించే నూతన శక్తులు (చైనా వంటివి) తలెత్తుతున్నాయి.

చివరిగా.. సోషలిస్టు శిబిరం పతనం తర్వాత, సామ్రాజ్యవాదం తన అసలు స్వభావాన్ని మరింత స్పష్టంగా, నిర్భంధం లేకుండా చూపించడం ప్రారంభించింది. ఇది ప్రధానంగా వనరుల దోపిడీపై ఆధారపడి ఉంది. ముసుగులు, నైతిక పోకడల ప్రచారం తగ్గుతూ, నగ్నమైన శక్తి ప్రయోగం, ఆర్థిక నియంత్రణ (టారిఫ్ ల)తో మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయి. ట్రంప్ ప్రకటనలు ఈ మార్పుకు సూచికలు మాత్రమే. అయితే, చరిత్ర బోధిస్తున్నది ఏమిటంటే, అతిగా విస్తరించిన సామ్రాజ్యాలు తమ భారం కింద కూలిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రస్తుత 'దోపిడీ దొంగల ముఠా' దశకూడా దీర్ఘకాలికంగా ఉండదని, ప్రపంచ ప్రజల నైతికత, తిరుగుబాటు శక్తి దానికి అడ్డుకట్ట వేస్తాయని విశ్వసించవచ్చు. ప్రతి దోపిడీకి ప్రతిఘటన ఉంటుంది. ప్రతి ఆధిపత్యానికి

విముక్తి పోరాటం జరుగుతుంది. అది కాలచక్రం నియమం. వేచి చూద్దాం ప్రపంచ శాంతి కోసం.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

ఒక గాజా గీతం

బండ నుండి మాట పుట్టదు
కొండ నుండి మాట పుట్టదు
మాట పుట్టేది నది నుండి
మాట పుట్టేది ఉదధి నుండి
సాటి దేశానికి సహాయమా
అణుబాంబు మాయలసాక్షి
తోటి దేశానికి సాయమా
అహంకార ఛాయలసాక్షి
నిరసనలో వ్యతిరేకతలో ఆగని
అగ్నివృష్టి
అమాయక జనహననంతో ఆగినసృష్టి
అంతకంతకూ ఎర్రబడ్డ వాతావరణం
అనాగరిక దుశ్చేష్టలో అఖండ
విధ్వంసం
అనాలోచిత పరాకాష్టలోఅనంత
విషాదం
ఎగిరే పిట్టలకు ఉరితాళ్లు
ఎదిగే పైర్లకు సంకెళ్లు
శ్వాసించే హక్కు అందరిది
శాసించే హక్కు ఎవరిది
ఎవరి పైసాచికమో ఎవరి యుద్ధోన్మా
దమో
మానవత ఘనీభవించింది
ఎవరి ఆగడాలో ఎవరి అహమో
రక్తం ఏరులై పారింది
సమరశంఖం పూరించినవాడా
రణతంత్రం నడిపినవాడా
శిథిలాల శకలాల సమాధుల
వినుతించిన విధివ్రాతల
లిఖించినవాడా
కరకుబాణంతో విలవిల్లాడుతూ
నేలరాలినపక్షితో
కరుణ పుట్టి బోయవాడు వాల్మి కైనాడు
కళింగ కదనరంగ కళేబరాల
కరాలనృత్యంతో
అశోకుడు శోకతప్తుడయ్యాడు
నీలో
మాకో బుద్ధుడు కావాలి
ఐక్యరాజ్యసమితికి నిబద్ధుడు కావాలి

కోటం చంద్రశేఖర్
9492043348

సామాజిక ఉద్యమ దార్శనికుడు

'నీ కోసం జీవిస్తే నీలోనే ఉంటావు, జనం కోసం జీవిస్తే జనంలో ఉంటావు" అంటాడు బాబా సాహెబ్ అంబేద్కర్. ఈ మాటకు ఒక రూపమొస్తే అది అచ్చం సామాజిక ఉద్యమకారుడు కృపాకర్ మాదిగలాగే ఉంటుంది. గడిచిన నాలుగున్నర దశాబ్దాల కాలంగా నిరంతర పోరాట కార్యాచరణతో కృషి చేస్తున్న చైతన్యశీలి ఆయన.



చిన్ననాడు బాలకార్మికుడిగా, డ్రాపవుట్ విద్యార్థిగా చదువుకు దూరమయ్యాడు. కష్టాలకు ఎదురీదుతూ జీవించాడు. అలాంటి పరిమిత చదువుతోనే జీవిక కోసం చిన్న చిన్న పనులు చేస్తూ జీవితాన్ని నెట్టుకొచ్చాడు. నాగార్జున యూనివర్సిటీలో చిన్న ఉద్యోగంలో కుదురుకుని ఆకలి బాధను తాత్కాలికంగానైనా తట్టుకున్నాడు. తనకు ఎన్ని కష్టాలున్నా సరే సమాజ విముక్తి గురించి మాత్రం ఆలోచించకుండా లేడు. ఆకలి, అవమానాలను లెక్క చేయకుండా సమాజ గమనాన్ని అధ్యయనం చేశాడు. అట్లా తనకు అందిన జ్ఞానంతో తన పోరాట క్యాన్వాసును మరింత విశాలం చేసుకున్నాడు.

తొలి రోజుల్లో చాలా మంది దళిత ఆక్టివిస్ట్‌లలాగే లెఫ్ట్ పార్టీల్లో పని చేశాడు. ఎంఎల్ పార్టీ రాజకీయాలలో భాగస్వామిగా మారాడు. కానీ, అనతి కాలంలోనే అందులో నుండి బయటికి వచ్చాడు. చాలా మంది దళితులు లెఫ్ట్ పార్టీ కార్యకర్తలుగానే తమ జీవితాల్ని ముగిస్తారు. కృపాకర్ మాదిగ మాత్రం ఈ దేశంలో వర్గ పోరాటాల వల్ల మాత్రమే విముక్తి సాధ్యం కాదని గుర్తించాడు. అదే సమయంలో అంటే 1985లో జరిగిన కారం చేడు, 1991లో జరిగిన చుండూరు ఘటనలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయి. ఈ దేశంలో అణగారిన వర్గాల హక్కులకు నిత్యం భంగం కలుగుతుందనే నిజాన్ని గ్రహించాడు.

అట్లా కారంచేడు ఉద్యమంలో తనను తాను పూర్తికాలం కార్యకర్తగా మలుచుకున్నాడు. దగాపడిన మాదిగ జాతి హక్కుల కోసం అంకితమయ్యేలా తీర్చిదిద్దుకున్నాడు. దేశంలోనే చరిత్రకెక్కిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం 1994లో మొదలయ్యింది. అప్పుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా కృషి చేశాడు. ఈ మూడు దశాబ్దాల కాలంలో ఆ ఉద్యమానికి దళితేతర మద్దతు కూడగట్టడంలో తనవంతు పాత్రను పోషించాడు. ముఖ్యంగా తాను వర్గీకరణ సామాజిక న్యాయపోరాటం మీద ఎవ్వరూ రాయనన్ని వ్యాసాలు రాశాడు. ఆ ఉద్యమాన్ని ఎందుకు సమర్థించాలో, చారిత్రికంగా విశ్లేషించాడు. అది మేధావులను ఆలోచింపజేసింది. వర్గీకరణ న్యాయ పోరాటాన్ని చర్చకు పెట్టింది. అట్లా ఉద్యమకారుడిగా రచయితగా, మేధావిగా విలువైన ఆలోచనలను అందించాడు. దళితుల్లో మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని ఆధారాలతో సహా లోకం ముందుంచాడు. అంతేకాదు ఎస్సీ రిజర్వేషన్? బిల్లు అసెంబ్లీలో పెట్టడానికి కావాల్సిన డ్రాఫ్టింగ్ వర్క్‌ను, తన టీంతో కలిసి అహోరాత్రులు శ్రమించి సిద్ధం చేశాడు. సామాజిక ఉద్యమాలు విజయవంతం కావాలంటే కేవలం రోడ్డెక్కి ఉద్యమించడం ఒక్కటే చాలదు. దానిని విద్యావంతుల నడుమ చర్చకు పెట్టాలి. అందుకు కావాల్సిన ఆధారాలు కావాలి. వాటిని అందించే బాధ్యతను తనకు తానుగా స్వీకరించాడు.

ఇక దళిత కవిగా కలేకూరి, ఎండ్లూరి వంటి వారితో గాఢమైన స్నేహానుబంధాన్ని కలిగి ఉన్నాడు కృపాకర్ మాదిగ. దాంతో దళిత సాహిత్యాన్ని సీరియస్‌గా అధ్యయనం చేశాడు. దళిత సాహిత్యం అనే పేరుతో జారుగుతున్న మాలల హైజాక్‌ను సైతం నిలదీశాడు. దళిత సాహిత్య రచ్చబండ కార్యక్రమంలో కృపాకర్ లేవనెత్తిన ప్రశ్నలు దుమారం లేపాయి. వాటికి సమాధానం చెప్పలేని చాలామంది దళిత పెద్దమనుషుల నోళ్లు మూతలు పడ్డాయి. సుదీర్ఘమైన ఉద్యమ అనుభవం, స్పష్టమైన సైద్ధాంతిక భూమిక, దగాపడుతున్న జాతి పట్ల ఆవేదన తనకు బలమైన కార్యచరణను నిర్దేశించాయి. ఈ మూడు దశాబ్దాల కాలంలో తాను చేస్తున్న కృషి అసామాన్యమైంది. అందుకే ఆయన పట్ల దళితులకే కాదు, దళితేతర సమాజానికి సైతం ఒక చెరగని గౌరవం.

ఇక దళిత కవిగా నిరంతరం చేస్తున్న సాహిత్య సృజన సైతం ఎంతో విలువైంది. సామాజిక ఉద్యమాల నేపథ్యంలో తాను రాసిన కవిత్వాన్ని 'పంచుకుందాం రా!' పేరుతో వెలువరించాడు. తనలోని ఉద్యమ ఆవేశానికి భావుకతను జోడించి, పదునైన పోరాట కవిత్వాన్ని రాశాడు. గుర్రం జాషువాకు జన్మనిచ్చిన గుంటూరు నేల నుండి, ఆయన వారసుడిగా రచనను, పోరాటాన్ని పునికి పుచ్చుకున్నాడు. పదునైన ఉద్యమ ఆలోచనలు చేసే మేధావిగా కాలాన్ని అంచనావేస్తాడు. రేపు రాబోయే ప్రమాదాన్ని గుర్తించి జాతినంతా మేల్కొలుపుతాడు. విమర్శలు చేయడానికే పరిమితం కాకుండా సమస్య మూలాలను పట్టుకుంటాడు. దానికి విరుగుడుగా కార్యాచరణను సిద్ధం చేసుకుంటాడు. నడుస్తూ, నడిపిస్తూ నిత్యం ఎడతెగని ఆలోచనల ధారగా ప్రవహిస్తుంటాడు. అణగారిన మాదిగ జాతి సాధికారత కోసం ఒక సాంఘిక విప్లవాన్ని కలగంటుంటాడు. నిజానిజాల నిగ్గు తేలుస్తూ తన చుట్టూ ఉన్న సమాజానికి దిశానిర్దేశం చేస్తూ ఉంటాడు.

మాదిగ జాతి విముక్తి కోసం అక్షర సైన్యాన్ని సిద్ధం చేయాలంటాడు. మరుగున పడిన జాతి ఆణిముత్యాలను వెలుగులోకి తీసుకురావాలంటాడు. అందుకోసం సుదీర్ఘ ప్రణాళికతో పునరంకితం కావాలంటాడు. దగాపడిన మాదిగల జీవితాల్లో వెలుగులు నిండాలని, అందుకు మాదిగ యువత మేధావులు, అకాడమిషియన్స్ పని చేయాలంటాడు. అందులో భాగంగానే ఇటీవల జరిగిన బుక్ ఫెయిర్‌లో మాదిగ సాహిత్య జెండాను 'జాంబవీయం స్టాల్'గా ప్రతిష్టించాడు. చదువు విలువ తెలిసిన తనంతో ఆగిన తన చదువును కొనసాగించి, డ్రాప్‌ఔట్ స్థాయి నుండి ఇవాళ ఇంటర్నేషనల్ రిలేషన్స్ చెప్పే అధ్యాపకత్వ స్థాయికి ఎదిగాడు. సామాజిక కార్యకర్తగా, మాదిగ కవిగా, మేధావిగా, జర్నలిస్ట్‌గా, రీసెర్చర్‌గా, అధ్యాపకుడిగా బహుముఖ కృషి చేస్తున్న నాయకుడు ఆయన. జాతి కోసం ఇంత జీవితాన్ని త్యాగం చేశాడు. తాత్వికుడిగా చదువు విలువను కనుగొన్న దృక్పథంతో, పీహెచ్‌డీ చేసి మరింత స్ఫూర్తిగా నిలవడానికి సిద్ధమవుతున్నాడు. మాదిగ జాతికే కాదు, యావత్ సమాజానికి ఇలాంటి ప్రశ్నించే గొంతుకలు కావాలి. ఈ ఫైర్ బ్రాండ్ ఆక్టివిస్ట్‌కి జేజేలు!

(జనవరి 24 సామాజిక ఉద్యమకారుడు కృపాకర్ మాదిగ 61 జన్మదినం సందర్భంగా)

డా.పసునూరి రవీందర్
కేంద్ర సాహిత్య అకాడమి
యువ పురస్కార గ్రహీత

కథా సాహిత్యంలో.. ఇందిరాదేవి ప్రత్యేకమైన ముద్ర

తెలంగాణ సాహిత్య చరిత్రలో నందగిరి ఇందిరాదేవి పేరును చిరస్థాయిగా నిలిచి పోయింది. కథా రచయిత్రిగా, సామాజిక సేవకురాలిగా, ఉద్యమ కారిణిగా, తెలంగాణ మహిళల అభ్యున్నతికి కృషి చేసిన సాహిత్య స్రవంతిగా ఆమె పేరు నిలిచి పోయింది. ఆమె రచనలు సామాజిక సమస్యలను చర్చించడమే కాకుండా, మార్పు కోసం ఉద్యమాలకు ప్రేరణగా నిలిచాయి.

నందగిరి ఇందిరాదేవి 1919 సెప్టెంబర్ 22న వరంగల్ జిల్లా హన్మకొండలో జన్మించారు. ఆమె చిన్ననాటి నుంచే సాహిత్యం పట్ల ఆసక్తిని ప్రదర్శించి, రచనా శక్తికి బీజం వేశారు. తన విద్యాభ్యాసాన్ని పూర్తిచేసిన అనంతరం, ఆమె సమాజ సేవలో తనను తాను నిమగ్నం చేశారు. విద్య, సాహిత్యం, సామాజిక సేవలను సమన్వయంతో నడిపి, ఆమె తన జీవితాన్ని ఒక ఆదర్శంగా మార్చారు.

నందగిరి ఇందిరాదేవి కథా సాహిత్యానికి ప్రత్యేకమైన ముద్రను వేశారు. ఆమె కథలు పాఠకుడి హృదయాన్ని కదిలించడమే కాకుండా, సమాజాన్ని ప్రతిబింబించాయి. ఆమె కథల్లో ప్రధానంగా సామాజిక సమస్యలు, మహిళా సమస్యలు, కుటుంబ జీవితంలోని సంక్షోభాలు, స్త్రీపురుషుల మనస్తత్వాలు ఉంటాయి. నందగిరి రచనల్లో పాత్రలు జీవంతో నిండినవిగా కనిపిస్తాయి. ప్రతి పాత్రకి సామాజికత, భావోద్వేగాలు, జీవితంలో ఉన్న సమస్యల ముద్ర ఉంటాయి. ఆమె భాష సరళమైనదే కాకుండా, ఆలోచనలను ఉత్తేజపరిచే శైలిని కలిగిఉంటుంది. ఆమె రచనల్లో హాస్యం కూడా సున్నితంగా పలుకుతుంది. ఆమె రచనలు ఆంధ్రజ్యోతి, చిత్రగుప్త, ఆంధ్ర కేసరి, శోభ, ప్రజామిత్ర వంటి పత్రికల్లో విరివిగా ప్రచురితమయ్యాయి. వాయిద్యం సరదా వంటి కథలు మానవ స్వభావాలపై సున్నితమైన విశ్లేషణలు చేస్తాయి. సాహిత్యం మాత్రమే కాదు, నందగిరి ఇందిరాదేవి సమాజ సేవలో కూడా చురుగ్గా పాల్గొన్నారు. మహిళా ఉద్యమాలలో మహిళల్లో అక్షరాస్యత పెంచడం, మహిళల జీవితాలను మార్పు తేలుస్తూ ఉద్యమాలు నడిపడం వంటి కృషిలో ముందుండి పాల్గొన్నారు. స్నేహితురాళ్లతో కలిసి ఆమె "ఆంధ్ర యువతీ మండలి"ని స్థాపించారు. దక్కన్ రేడియోలో ప్రసంగించిన తొలి రచయిత్రిగా ఆమె పేరు నిలిచింది. అరవై ఏళ్లపాటు ఆమె ప్రసంగాలు కొనసాగాయి. "మసకమాటున మంచి ముత్యాలు" పేరిట వాటిని సంకలనం చేశారు. నందగిరి ఇందిరాదేవి ఒక సాంఘిక సంస్కరణోద్యమ సారథిగా ప్రముఖ పాత్ర పోషించారు. బాల్య వివాహాల పట్ల ఆమె నిరసన వ్యక్తం చేశారు. వ్యక్తిగత జీవితంలో కూడా ఈ నిబంధనను పాటిస్తూ, యుక్తవయస్సులోనే ఆమె వివాహం చేసుకున్నారు. 1937లో నిజామాబాద్‌లో జరిగిన ఆంధ

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- ఔట్‌సోర్సింగ్ గుర్తించాలి
- సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 23 (జనం సాక్షి) : గిరిజన ఆశ్రమ వసతి గృహ కార్మికులకు 9 నెలలు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని డైలీవేజ్ ఓట్ సోర్సింగ్ వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు డిమాండ్ చేసింది.వికారాబాద్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ వసతి గృహాలలో పని చేస్తున్న డెలివేజ్ ఓట్ సోర్సింగ్ ఉద్యోగులకు కార్మికులకు 9 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటీయూ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ కోశాధికారి బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గిరిజన ఆశ్రమ సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ వసతి గృహాలలో పని చేస్తున్న కార్మికులకు 9 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.ఇచ్చే అతి తక్కువ వేతనాలు సైతం నెలల తరబడి పెండింగ్ లో ఉంచడం సరైంది కాదన్నారు.వేతనాలు రాక కార్మికులు అప్పుల బాధతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకు నెల నెల సక్రమంగా వేతనాలు ఇవ్వకపోవడం వల్ల తమకు వచ్చే వేతనం సైతం ఎంతో తెలియని గందరగోళ పరిస్థితి ఏర్పడిందని అన్నారు.వేతనాలు రాకపోవడానికి సాంకేతిక కారణాల లేదా అధికార యంత్రాంగ తప్పిదమా తేల్చి, తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.కార్మికులకు వేతనాలు నెలనెల ఇవ్వకున్నా సెలవులు లేకుండా అవిశ్రాంతంగా పనిచేస్తున్నారని తెలిపారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కార్మికులను నియమించకపోవడం వల్ల,కార్మికులు బహుళ పనులు సైతం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల ఖాతాలో పీఎఫ్ సైతం సక్రమంగా జమ కావడం లేదని అన్నారు. కావున తక్షణమే పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని,కార్మికుల ఖాతాలో పీఎఫ్ నెల నెల జమ చేయడంతో పాటు,విత్ డ్రాలో వచ్చే ఇబ్బందులు పరిష్కరించాలని, నెల నెల సక్రమంగా వేతనాలు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని,సంవత్సరాల తరబడి వసతి గృహ విద్యార్థులకు సేవ చేస్తున్న వీరిని ఓట్ సోర్సింగ్ ఉద్యోగులని కార్మికులుగా పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని గుర్తించి వేతనాలు అందజేయాలని పీఎఫ్, ఈఎస్ అందజేసి, ఉద్యోగ భద్రత ప్రమాద బీమా సౌకర్యం పని భారాన్ని తగ్గించాలని కోరారు. సిఐటియు దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12 కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలని ఈ కార్యక్రమంలో సిఐటియు గిరిజన ఆశ్రమ వసతి గృహల డైలీవేజ్ ఓట్ సోర్సింగ్ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు రాములు కార్యదర్శి శశికళ కమిటీ సభ్యులు మంగమ్మ లక్ష్మి బాబ్యనాయక్ గణేష్ లక్ష్మి భీమమ్మ జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైంది

బోడుప్పల్, జనవరి 23 (జనంసాక్షి) : ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైందని జీహెచ్ఎంసి బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎ.శైలజ పేర్కొన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బోడుప్పల్ సర్కిల్ ఆఫీసులో మున్సిపల్ సిబ్బందితో కలిసి డిప్యూటీ కమిషనర్ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీసి శైలజ మాట్లాడుతూ ఓటు హక్కుపైన, ప్రజాస్వామ్య వ్యవస్థ పైన ప్రజలకు అవగాహన కల్పించుటకు ప్రత్యేకముగా జాతీయ ఓటర్ల దినోత్సవం జరుకుంటున్నామని,ఇందులో భాగంగా ఈ సంవత్సరం నా భారత్ నా ఓటు అనే నినాదంతో 16వ జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించడం జరిగిందని తెలిపారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదని, సరైన నాయకుడిని ఎన్నుకునేందుకు ప్రతి ఓటరుకు ఒక అవకాశం కలుగుతుందని తెలిపారు.ఓటరు నమోదుపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగియుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

దోమ, జనవరి 23 (జనం సాక్షి) : ఎంపీపీస్ దిర్సంపల్లి పాఠశాలలో దాతల సహకారంతో 25000/- రూపాయలతో ప్యూరిఫై వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. వాటర్ ప్లాంట్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ గ్యామా, ఎంఈఓ వెంకట్, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి వెంకట్రాములు, ఎంపీఓ రాజేష్, ప్రధానోపాధ్యాయులు కేశవులు పాల్గొని ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మనిషి ఆరోగ్యానికి స్వచ్ఛమైన నీరు ఎంతో అవసరమైన గుర్తు చేశారు. ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన దాతలను అభినందించారు. పాఠశాలలో వసంత పంచమి వేడుకలను కుడా ఘనంగా జరిపారు.దాతలు గా చాకలి యాదయ్య, చాకలి వెంకట్ రాములు, చాకలి వెంకటయ్య సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రూప్ సింగ్, ఉపసర్పంచ్ తిరుపతి, పాఠశాల చైర్మన్ పద్మమ్మ, హై స్కూల్ చైర్మన్ స్వరూప గౌడ్, మాజీ చైర్మన్ గిరిజమ్మ,కొండారెడ్డి, మాజీ ఎంపిటిసి నవాజ్ రెడ్డి,సత్యయ్య గౌడ్, హనుమంతు, బందయ్య, రాములు గౌడ్, నరేందర్, భీమయ్య, శ్రీను గ్రామస్తులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల నడిగడ్డ, జనవరి 23 (జనం సాక్షి) : ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ గా తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ నెల 25న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు, ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన, ఎక్కువ మంది ఆదరణను పొందిన పాలకులను మన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి గతంలో ప్రజలకు చాలా తక్కువగా అవగాహన ఉండేదని,ప్రస్తుతం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నందున ప్రతి పౌరుడు ఓటు విశిష్టతను తెలుసుకొనేందుకు అవకాశం కలిగిందన్నారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు,ర్యాలీలు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

నవాబుపేట్, జనవరి 23 (జనం సాక్షి) : నవాబ్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో శుక్రవారంనవాబ్ పేట్ మండలానికి సంబంధించిన రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీ పై పరికరాలను పంపిణీ చేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. దేశానికి అన్నం పెట్టేవాడు రైతు అని, మండలవ్యవసాయ శాఖ అధికారి జ్యోతి ఆధ్వర్యంలో రాయితీ యాత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరై యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.దేశానికి అన్నం పెట్టేవాడు రైతు అని వ్యవసాయ రంగంలో ప్రస్తుతం టెక్నాలజీకి సంబంధించిన యంత్రాలను ఉపయోగించి రైతులు వ్యవసాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రామ్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, స్థానిక సర్పంచ్ నరసింహారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు చిట్టెపు మల్లారెడ్డి, మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కందడ నరసింహారెడ్డి, చిట్టెపు రాజశేఖర్ రెడ్డి, రాములు, ఖదీర్,వెంకటేష్ మండల సీనియర్ నాయకుడు కందడ నాగిరెడ్డి, వివిధ గ్రామాల రైతులు సర్పంచులు, కార్యకర్తలుప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

దోమ, జనవరి 23 (జనం సాక్షి) : పరిగి మునిసిపాలిటీ పరిధిలోని విద్యారణ్యపూరి (తుంకుల్ గడ్డ)లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల శిక్షణ తరగతుల కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా అధికారులు,ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని, ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో అందేలా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.ఎన్నికలు ముగిశాయి, ఇకపై రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధే ఏకైక ఎజెండాగా ముందుకు సాగాలి. వార్డు సభ్యులను, ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలి.నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అవసరమైన నిధుల మంజూరులో నా పూర్తి సహకారం ఉంటుంది.ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ, సి.సి. రోడ్లు,నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి.పరిగి నియోజకవర్గంలోని పంచాయతీలు రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలి అని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే ప్రధాన భూమిక

శేరిలింగంపల్లి, జనవరి 23 (జనంసాక్షి) : ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు మూలాధారమని, ప్రజాస్వామ్యం కొనసాగాలంటే ఓటే కీలక భూమికగా వ్యవహరించడం జరుగుతుందని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే పేర్కొన్నారు. అంతర్జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జెడ్సి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, అధికారులతో కలిసి హేమంత్ బోర్ఖడే 'ఓటర్ల ప్రతిజ్ఞ'ను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది ఓటు హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని వివిధ స్థాయిలలో జరిగే ఎన్నికలలో ప్రజాస్వామ్య విలువలు ప్రతిబింబించేలా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. పాలనాపరమైన సమస్యలు తలెత్తినప్పుడు జరిగే ఎన్నికలలో ప్రజల మనసెరిగిన నిజమైన ప్రజానాయకుడిని ఎన్నుకోవడానికి ఓటు హక్కు ఎంతో దోహదపడుతుందని, ఎంతటి విలువైన అవకాశం, రాజ్యాంగ వ్యవస్థకు దిశా నిర్దేశం చేసే ఓటును, ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని జెడ్సి సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోన్ కార్యాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జోగులాంబ గద్వాల జిల్లాలో విస్తృత అవగాహన

గద్వాల నడిగడ్డ, జనవరి 23 (జనం సాక్షి) : తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం జోగులాంబ గద్వాల జిల్లాలో విస్తృతంగా కొనసాగుతోంది. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపొందించబడింది. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు, జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో ప్రమాదాలకు ఎక్కువగా అవకాశం ఉన్న హాట్?స్పాట్స్?ను గుర్తించి, అక్కడ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం,అధిక వేగం, హెల్మెట్, సీట్?బెల్ట్ ధరించకపోవడం వంటి కారణాల వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజలకు వివరించారు.రోడ్డు ప్రమాదాల వల్ల బాధిత కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలు, ప్రమాదాల్లో గాయపడిన వారికి వైద్యులు అందించిన చికిత్స అనుభవాలను ప్రజలతో పంచుకుంటూ, జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను ఎలా నివారించవచ్చో స్పష్టంగా తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి,నాలుగు చక్రాల వాహనదారులు సీట్?బెల్ట్ ఉపయోగించాలి,మద్యం సేవించి వాహనాలు నడపరాదు.వాహనాలను పరిమిత వేగంతోనే నడపాలని సూచించారు.ప్రత్యేకంగా యువత ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే అనేక ప్రాణాలు కాపాడవచ్చని పోలీసులు తెలిపారు. ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనల అమలు కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ఇది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. మైనర్ డ్రైవింగ్?ను పూర్తిగా అరికట్టాలని, ప్రజల

సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మున్సిపల్ ఎన్నికల కోసం పూర్తి ఏర్పాట్లు

- ఎన్నికలు సాఫీగా జరిగేట్లు చర్యలు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతి జైన్

వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 23 (జనం సాక్షి) : మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. జిల్లాలోని కోడంగల్ , తాండూర్, పరిగి , వికారాబాద్ మున్సిపాలిటీ లలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని శుక్రవారం ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా మేడ్చల్ మల్కాజి గిరి ,వికారాబాద్ జిల్లాల కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు తెలిపారు. ఓటర్ జాబితా,పోలింగ్ కేంద్రాల జాబితా మ్యాపింగ్ చేసి ప్రచురించడం జరిగిందని తెలిపారు. వీటి వివరాలను ఇప్పటికే టీ.పోల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఒక రౌండ్ పరిశీలించినట్లు తెలిపారు.ఆర్.ఓ ఏ.ఆర్.ఓ ల ను గుర్తించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ నిర్వహణకు సరిపడా సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ లు సిద్ధంగా ఉన్నట్లు,పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ చేయనున్నట్లు తెలిపారు.కౌంటింగ్ నిర్వహణకు భవనాలను పరిశీలించినట్లు తెలిపారు.జోనల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్,ఎస్.ఎస్.టి బృందాల కు మెజిస్ట్రీ రీయల్ అధికారాలు కల్పించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని

సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుదీర్ , తాండూర్, పరిగి ,కోడంగల్ , వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

తిరుగులేని కార్మిక నాయకులు తిరుమలయ్య

వనపర్తి బ్యూరో, జనవరి 23 (జనంసాక్షి) : తిరుగులేని కార్మిక నాయకులు, తిరుమలయ్య కమ్యూనిజ భావజాలం సెక్యులరిజం అతని నైజం,రైతు క్షేమమే పరమావధి,,రాలేరు ఎవరు నీకు సాటి,దివంగతనేతకు పలు రాజకీయ,ప్రజాసంఘ నేతల నివాళులు అర్పించారు.మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ , నందిమల్ల.తిరుమలయ్య,శుక్రవారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ,మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి ,రాజకీయ పార్టీల నాయకులు,పలు ప్రజా సంఘాల నాయకులు,బి.ఆర్.ఎస్,కాంగ్రెస్,బి.జె.పి,కమ్యూనిస్ట్ నాయకులు,జర్నలిస్టు ,స్నేహితులు, శ్రేయోభిలాషులు ,నివాళులు అర్పించి ,అశోక్ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
24 జనవరి 2026

ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి

వనపర్తి బ్యూరో, జనవరి 23 (జనంసాక్షి) : రోడ్డు ప్రమాదాలు ఒక్క కుటుంబానికే కాదు, సమాజానికే తీరని నష్టం కలిగిస్తాయని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న " అరైవ్ – అలైవ్ " కార్యక్రమంలో భాగంగా 8వ రోజు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తకోట మండలం అప్పారాల కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీలో ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో పని చేసే కార్మికులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు,చెరుకు రవాణా చేసే వాహనాల డ్రైవర్లు,రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు.అనంతరం వాహనంపై ఎక్కడికెళ్లినా హెల్మెట్ తప్పకుండా వినియోగించే టీవీ9 రిపోర్టర్ కురుమూర్తిని ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ

పరిశ్రమల ప్రాంతాల్లో భారీ వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో చిన్న నిర్లక్ష్యం కూడా ప్రమాదాలకు దారితీస్తుందని అన్నారు. వాహనాలను వేగంగా నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం,హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంలో నిర్లక్ష్యం వంటి కారణాల వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.కార్మికులు విధులు ముగించుకుని సురక్షితంగా ఇంటికి చేరడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ,రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. అరైవ్ –అలైవ్ కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు, మరణాలను తగ్గించడమే లక్ష్యంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగం ఎంత ముఖ్యమో, ఆ ఉద్యోగి ప్రాణం అంతకన్నా విలువైనదని, వేగం కాదని, జీవితం గెలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ, రాంబాబు, కొత్తకోట ఎస్సై,ఆనంద్,షుగర్ ఫ్యాక్టరీ మేనేజర్, రామారాజు, షుగర్ ఫ్యాక్టరీ లీగల్ అడ్వైజర్, భాస్కర్,పోలీస్ సిబ్బంది, షుగర్ ఫ్యాక్టరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె

- ఆశ వర్కర్ల తరపున మెమోరాండం

మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 23 (జనం సాక్షి) : ఫిబ్రవరి 12 వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని ఆశ వర్కర్లు అందరూ పాల్గొంటున్నారని కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీరామ్ కి జయప్రదం చేయాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కే. నర్సమ్మ, కార్యదర్శి సావిత్రి మెమోరాండం అందజేశారు. దేశవ్యాప్తంగా కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడులను అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సమస్యల క్రితం పెంచిన 1500 రూపాయలు ఇంకా చెల్లించకపోవడం ఉద్యోగ భద్రత వంటి డిమాండ్ల మీద ఈ సమ్మె జరుగుతుందన్నారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు 20 రోజుల క్యాజువల్ సెలవులు మరియు వేతనంతో కూడిన మెడికల్ షాప్ లో ఉన్నాను నిర్వహించి అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12 వ తేదీన జరిగే సమ్మెలో జిల్లాలోని ఆశా కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ నాయకులు సుజాత పాల్గొన్నారు.

మహిళా సమైఖ్య భవనానికి భూమి పూజ

చేర్యాల, జనవరి 23 (జనంసాక్షి) : మహిళల సంక్షేమం కోసం గ్రామంలో మహిళా సమైక్య భవనం ఏర్పాటుకు నాగపురి గ్రామ సర్పంచ్ బండమీది సంతోషి కరుణాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో భూమి పూజ నిర్వహించారు. మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడం కోసం నిర్మించే భవనం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి ఏలూరి రాజు, దేవస్థాన చైర్మన్ గూడెపు మహేష్, సీసీ యాకుబ్, సీఏలు జ్యోతి, యాకమ్మ, వీఓ అధ్యక్షురాలు సుగుణ,మాధవి, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించండి

- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 23 (జనం సాక్షి) : రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం నుండి ఆటోనగర్ నుండి రాందాస్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రతపై యువతకు అవగాహన కలిగించే విధంగా అతివేగం ప్రమాదకరం హెల్మెట్ దారుణ మన ప్రాణాల్ని రక్షిస్తుంది. రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం సురక్షితంగా గమ్యాన్ని చేరదాం అనే అనే నినాదాలతో పురవీధులు మారుమోగాయి. రాందాస్ చౌరస్తా ఏరియాలో రోడ్డు భద్రత నియమాలపై. ప్రతిజ్ఞ నిర్వహించి అనంతరం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ యువత వేగాన్ని నియంత్రించుకోవాలని మనిషి జీవితం చాలా విలువైందని అందులో ప్రాణం విలువ వెలు. కట్టలేనిది అన్నారు జిల్లాలో రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ ద్విచక్రధ వాహనదారులే ఉన్నారని వారు నిబంధనలు పాటించకుండా ప్రయాణం చేయడం వల్ల విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం రవాణా శాఖ ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు సలహాలు ద్వారా ప్రమాదాలు కాస్త తగ్గుముఖం పట్టాయని చెప్పారు. అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణ దగ్గర. ద్విచక్ర వాహనదారులకు

ఎమ్మెల్యే హెల్మెట్లు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడు కి హెల్మెట్ తప్పనిసరి అని చెప్పారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగులు తోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ద్విచక్ర వాహన ఉన్న ఉద్యోగులకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నిబంధనలు తీసుకురావడం జరిగింది అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై. ప్రజలు అవగాహన పెంపొందించుకుని. వారి నిండు జీవితాన్ని ప్రమాదాల బారిన పడకుండా రక్షించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్. నగేష్ ,అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్న కుమార్, రవాణా శాఖ అధికారి వెంకటస్వామి. సంబంధిత పోలీస్, యంత్రాంగం పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు

మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 23 (జనం సాక్షి) : ఎన్నికల విధులు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ఆర్ ఓ, ఏ ఆర్ ఓ లకు సూచించారు. కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఎన్నికల విధులు నిర్వహించే ఆర్ ఓ, ఏ ఆర్ ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత ఆర్వో ఏఆర్వోలతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్వో , ర్వోలకు పలు కీలక సూచనలు మార్గదర్శకాలు చేశారు. ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలు చాలా కీలకమైనవని అన్ని అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు నాలుగు మున్సిపాలిటీలు కలిసి 150 పోలింగ్ కేంద్రాలు, 75 వార్డులు ఉన్నాయన్నారు. ఒక వార్డ్‌కి మూడు పోలింగ్ కేంద్రాలు అప్పగించినట్లు ఆర్వో నోటిఫికేషన్ విడుదల అయిన వెంటనే నోటిఫికేషన్ తేదీ నుండి మూడు రోజులపాటు నామినేషన్లు తీసుకోవాలని నాలుగో రోజు స్క్రూటీని చేయాలని వ్యాలిడిటీ నామినేషన్లు డిస్పే చేయాలని నామినేషన్లు

ఉపసంహరణ ఉంటుందన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ అయి ఉండాలన్నారు. ప్రాపొజర్ మాత్రం ఆ వార్డుకు సంబంధించిన ఓటర్ అయి ఉండాలని చెప్పారు. పోటీదారుడు ఏ వార్డులోనైనా పోటీ చేయవచ్చని సూచించారు. ఎన్నికల ముందు ఎన్నికల సామాగ్రి సేకరించడం ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్ సిద్ధం చేసుకోవడం టెండర్, చాలెంజ్ ఓట్స్, పి ఓ డైరీ అన్ని పత్రాలు నింపడం , పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్ కౌంటింగ్ ప్రక్రియ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ నియామకం, నియామక పత్రాలు అందించడం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, సంబంధిత మున్సిపల్ కమిషనర్స్, ఆర్వో విఆర్వోలు పాల్గొన్నారు.

ప్రకృతిని ప్రతి ఒక్కరూ ఆరాధించాలి

నాగర్‌కర్నూల్, జనవరి 23 (జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వ యోగ అధ్యాయన పరిషత్ మరియు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో వయోమిత్ర నేచురోపతి, యోగాపై అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మానవ జీవితంలో ప్రతి ఒక్కరూ ప్రకృతిని ఆరాధించాలని, ప్రకృతి వైద్యాన్ని జీవనశైలిలో అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సాధారణ చిరు వ్యాధులకు అల్లోపతి వైద్యం తరచుగా ఉపయోగించరాదని, అత్యవసర పరిస్థితుల్లో తప్పనిసరిగా అలోపతి వైద్య సేవలు పొందాలని సూచించారు. ప్రకృతి, యోగ పద్ధతి ద్వారా రోగాలు నివారణకు మార్గాలు ఆలోచించాలని, పౌష్టిక ఆహారం ప్రతిరోజు భుజించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో న్యూట్రీషియన్, మినరల్స్ వంటి వాటితో చికిత్స చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేచురోపతి వైద్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ప్రస్తుతం మనం తీసుకుంటున్న జంక్ ఫుడ్ వల్ల రోగాలు పెరుగుతున్నాయని బయటి పదార్థాలు తినకుండా ప్రకృతి నుండి లభించే చిరుధాన్యాలను వాడాలని అన్నారు. నిత్యజీవితంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైన ప్రకృతి వైద్యులను సంప్రదించాలని అన్నారు. ఈ శిబిరంలో 228 మంది రోగులకు ప్రకృతి, ఆక్యుప్రెషర్ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సురేష్, డాక్టర్ శభాజు మాలిక్,

డాక్టర్ శ్రీలత, ఆయుర్వేద ఫార్మసిస్ట్ మురళీకృష్ణ గౌడ్, యోగా శిక్షకులు శ్రీకాంత్ రెడ్డి, మహిళా శిక్షకులు అరుణమ్మ,జహంగీర్ బాబా పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణమే లక్ష్యంగా నూతన సర్పంచులు పని చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 23 (జనం సాక్షి) : జిల్లాలో ఆదర్శ గ్రామాలుగా గ్రామపంచాయతీలను తీర్చిదిద్దే బాధ్యత సర్పంచ్లు దేనని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఆవరణలో సర్పంచులు మొదటి విడత శిక్షణ ముగింపు కార్యక్రమంలో డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, సంబంధిత సర్పంచులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర చాల ముఖ్య మని, గ్రామాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని పంచాయతీ పాలన విధులు, అభివృద్ధికి సంబందించిన శిక్షణ కార్యక్రమములో అనేక అంశాలపై అవగాహన పెంపొందించామని తద్వారా గ్రామాల అభివృద్ధిలో ముఖ్య పాత్ర

పోషిస్తాయని అన్నారు. సర్పంచ్ లు బాగా పని చేస్తేనే వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు.పంచాయతీ రాజ్ చట్టంలో సర్పంచ్ లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశాల ను శిక్షణ లో ఉన్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పాఠశాల ల నిర్మాణం పనులు, సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామం లో అమలు పరచాలని అన్నారు.గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్ లు చురుకుగా పని చేయాలిసిన అవసరం ఉందన్నారు. ప్రతీ గ్రామం శుభ్రం గా ఉంచాలన్నారు.పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు, ఆదర్శ గ్రామపంచాయతీ ల నిర్మాణం తద్యమని తెలిపారు. శిక్షణ పొందిన నూతన సర్పంచులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమం లో డి ఎల్. పి ఓలు సాయిబాబా, మెదక్ సురేష్ బాబు, శివంపేట ఎంపీఓ తిరుపతిరెడ్డి, నర్సాపూర్ ఎంపీఓ మహమ్మద్ మోజం హుస్సేన్ లు, నూతన సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో, జనవరి 23 (జనం సాక్షి) : ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు ఎన్నికల్లో తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఉదయం ఐ. డి. ఒ సి. సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఐ.డి. ఒ సి సిబ్బందితో ఓటరు దినోత్సవం పై ప్రతిజ్ఞ చేయించారు.భారత దేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత,ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని,మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా, ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, ఐ.డి. ఒ సి సిబ్బంది ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

చేర్యాల, జనవరి 23 (జనంసాక్షి) : సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని చేర్యాల మండల విద్యాధికారి బైర నరేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమానికి చేర్యాల మండల విద్యాధికారి బి.నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై సరస్వతి విగ్రహానికి పూలమాల వేశారు.వసంత పంచమి,సరస్వతి దేవి జన్మదినం సందర్భంగా చిన్నారులకు, తల్లిదండ్రులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, సర్కారు పాఠశాలలో సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. సామాజికవేత్త కత్తుల భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో వసంత పంచమి సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం శుభ దాయకమని అలాగే అందరూ ప్రభుత్వ స్కూల్లో,అంగన్వాడి సెంటర్లలో పిల్లలను చేర్పించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, అంగన్వాడి టీచర్లు కత్తుల అండాలు, గర్నెపల్లి ఉపేంద్ర విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంగం డైరీ ఆవిష్కరణ చేసిన జేడీఏ

- నూతన ఆవిష్కరణలతో వ్యవసాయం ముందుకు సాగాలి
- వ్యవసాయ శాఖ జిల్లా డైరెక్టర్ శివ ప్రసాద్

సంగారెడ్డి టౌన్, జనవరి 23 (జనం సాక్షి) : నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం మరియు నూతన ఆవిష్కరణలతో వ్యవసాయం ముందుకు సాగాలని సంగారెడ్డి వ్యవసాయ శాఖ జిల్లా డైరెక్టర్ శివ ప్రసాద్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం డైరీని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ జిల్లా డైరెక్టర్ శివ ప్రసాద్ గారు మాట్లాడుతూ జిల్లాలో రైతులు వ్యవసాయంలో వస్తున్న మార్పులను గమనించి కొత్త మేలుకువలతో అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. అందుకు వ్యవసాయ అధికారులు రైతు సంఘాల సూచనలు సలహాలు తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. సంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారులు జిల్లా అధ్యక్షులు డాక్టర్ వైద్య నాథ్ మాట్లాడుతూ రైతు సంఘం వ్యవసాయ రైతుల కోసం డైరీని తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే రాజయ్య ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు,వ్యవసాయ శాఖ ఏ డీ ఏ శ్రీనివాస్ ప్రసాద్,రైతు సంగం నాయకులు భూషణం, శివ,అధికారులు రైతులు పాల్గొన్నారు.

తాటికుంటలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే

మల్దకల్, జనవరి 23 (జనంసాక్షి) : మండల పరిధిలోని తాటికుంటఎస్సీ కాలనీలో శుక్రవారంమొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరు కాగా,ఎమ్మెల్యేకి లబ్ధిదారుడు మార్తమ్మ రవి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డం కృష్ణారెడ్డి,పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ ఎంపీటీసీ వై చంద్రశేఖర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ సరోజ నరసింహులు,ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి,పంచాయతీ సెక్రెటరీ సువన్న,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాసరలో కనులపండువగా
వసంత పంచమి వేడుకలు

- కూతురుకు అక్షరాభ్యాసం చేయించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ బ్యూరో, జనవరి 23 (జనంసాక్షి) : చదువుల తల్లి కొలువై ఉన్న బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వసంత పంచమి పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి ముందు, కలెక్టర్ తన కుమార్తెకు ఆలయ మండపంలో శాస్త్రోక్తంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్ దంపతులకు వేద ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం కలెక్టర్ ఆలయ క్యూలైన్లను పరిశీలించారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులతో నేరుగా మాట్లాడి, దర్శన ఏర్పాట్లపై ఆరా తీశారు. ముఖ్యంగా చిన్న పిల్లలతో వచ్చే భక్తులకు పాలు, తాగునీరు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసంత పంచమి పర్వదినం సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుని వెళ్లేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి అంజనా దేవి, తహసిల్దార్ పవన్ చంద్ర, వివిధ శాఖల అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ వార్డెన్ల సాధికారతకు శిక్షణ

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

వరంగల్ ప్రతినిధి, జనవరి 23(జనంసాక్షి) : వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు చెందిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల వార్డెన్ల సాధికారత లక్ష్యంగా జనవరి 19 నుండి 23, వరకు హనుమకొండ జిల్లా నక్కలగుట్టలోని హోటల్ హరిత కాకతీయ లో ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఈ శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ పొందిన వార్డెన్లతో పరస్పరంగా మాట్లాడి వారి అనుభవాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "స్పెషల్ ఆఫీసర్, కేర్‌టేకర్‌గా పని చేయడం కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, అది ఒక గొప్ప సేవఅని, బాలికల భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక బాధ్యతను నిర్వర్తిస్తున్నారని వార్డెన్లను అభినందించారు. నేటి తరం పిల్లలు భావోద్వేగంగా సున్నితంగా ఉంటారని, వారితో వ్యవహరించేటప్పుడు అధిక సహనం, సానుభూతి అవసరమని కలెక్టర్ సూచించారు. బాలికలు సరైన ఆహారం తీసుకోకపోతే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ, వారి ఆరోగ్యం, పోషణ, భద్రత మరియు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పెషల్ ఆఫీసర్లు, కేర్?టేకర్లకు సూచించారు. బాలికలను సొంత పిల్లల మాదిరిగా చూసుకుంటూ వారి భౌతిక, మానసిక, భావోద్వేగ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. "ప్రతి ప్రాణం విలువైనది. బాలికలను కంటికి రెప్పలా కాపాడటం మీ ప్రధాన బాధ్యత" అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా వార్డెన్లకు అందించిన అవగాహన, నైపుణ్యాలు వారి సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు, జిసిడిఓలు కె. ఫ్లోరెన్స్, సునీత, వరంగల్ జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ సుజన తేజ, మాస్టర్ ట్రైనర్ కృపారాణి, జ్యోతి, సరస్వతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, జనవరి 23 (జనంసాక్షి): జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్టం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో డిగ్రీ కళాశాలలో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మితమవుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు, అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కోటపల్లి మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు సకల వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. 10వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు.

ఖానాపూర్ బంద్ సక్సెస్

- ఇంటిగ్రేటెడ్ స్కూలును ఖానాపూర్‌లోనే నిర్మించాలని ఖానాపూర్ ఆందోళన
- జేఏసీ నేతృత్వంలో నిరసన బైక్ ర్యాలీ

ఖానాపూర్ రూరల్ 23 జనవరి (జనం సాక్షి): ఇంటిగ్రేటెడ్ స్కూల్ను ఖానాపూర్ నుండి ఉట్నూర్కు తరలించడాన్ని నిరసిస్తూ ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధన సమితి జేఏసీ ఇచ్చిన బందు పిలుపు సక్సెస్ అయ్యిందన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ను తరలించడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఖానాపూర్లో జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపుతో పలు వాణిజ్య, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా తమ తమ వ్యాపారాలను మూసివేసి బంద్కు సహకరించారు. జేఏసీ అధ్వర్యంలో ఖానాపూర్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధన సమితి జేఏసీ కన్వీనర్ నంది రామయ్య మాట్లాడుతూ.... ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తరలించడం అంటే ఖానాపూర్ ప్రాంతానికి తీరని అన్యాయం చేయడమేనన్నారు. అనంతరం తెలంగాణ తల్లి చౌరస్తాలో నిర్మల్ – ఖానాపూర్ రహదారిపై రాస్తారోఖో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ నంది రామయ్య మాట్లాడుతూ... నిర్మల్ జిల్లా ఖానాపూర్ పేరిట మంజూరీ అయిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ను స్థానిక ఎమ్మెల్యే ఉద్దేశపూర్వకంగానే ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్కు తరలించారని ఆరోపించారు. ఈ చర్యలతో ఖానాపూర్ ప్రాంతంలోని ఖానాపూర్, పెంబి, కడెం, దస్తూరాబాద్ మండలాలలోని నిరుపేద విద్యార్థులకు తీరని నష్టం జరిగిందన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఖానాపూర్లో నిర్మాణం చేయాలని పోరాటం చేస్తున్న క్రమంలోనే ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించకుండా ఎమ్మెల్యే ఉట్నూర్లో స్కూల్ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రితో భూమిపూజ చేయించారన్నారు. ఈ చర్యలను నిరసిస్తూ ఖానాపూర్ ప్రాంతంలో దశల వారిగా ఆందోళన చేయాలని జేఏసీ నిర్ణయం చేసిందన్నారు. శుక్రవారం జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపుతో ఖానాపూర్, కడెం, దస్తురాబాద్, పెంబి నాలుగు మండలాల్లో బంద్ విజయవంతం చేసిన ఈ ప్రాంత ప్రజలకు ధన్యవాదాలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం నాలుగు మండలాల్లో ప్రజలు ఆందోళన చేస్తుంటే ఈ ఆందోళనకు కాంగ్రెస్ నాయకులు కనీస మద్దతు ఇవ్వకపోవడం సమంజసం కాదన్నారు. వారికి తగిన బుద్ధి చెప్పాలంటే రాబోయే రోజుల్లో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మినహా మిగతా ఏ పార్టీకైనా ఓటు వేయాలని జేఏసీ నాయకులు పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, కొండాడి గంగారావు, బీసి రాజన్న, జేఏసీ ప్రధాన కార్యదర్శి కాషవేణి ప్రణయ్, డీఆర్‌బీఎస్ మాజీ డైరెక్టర్, వీఆర్ఎస్ జిల్లా నాయకులు కొక్కుల ప్రదీప్, వీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాళ్ళపెల్లి రాజగంగన్న, తోట సుమిత్, శనిగారపు శ్రావణ్, ఫాయిమ్, బొమ్మెన రాకేష్, మేన సతీష్, నారాయణ తదితరులున్నారు.

యాంత్రిక వ్యవసాయ ఉపకరణాలను పంపిణీ

నిర్మల్ బ్యూరో, జనవరి 23 (జనంసాక్షి) : నిర్మల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మంజూరైన యాంత్రిక ఉపకరణాలను బీజేవీపీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి రైతులకు అందజేశారు. ఇందులో భాగంగా రొటావేటర్, పవర్ స్ప్రే, గ్రాస్ కట్టర్ పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు గుండంపల్లి సర్పంచ్ తక్కల రమణ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి తో పాటు రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం రూ.26.78 లక్షలు

భీమదేవరపల్లి, జనవరి 23 (జనం సాక్షి) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని ప్రసిద్ధ శ్రీ వీరభద్ర స్వామి భద్రకాళి సమేత దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం దేవాదాయ శాఖ పరిశీలకులు జి. సంజీవరెడ్డి ఆధ్వర్యంలో హుండీ విప్పి లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా హుండీ ద్వారా నోట్ల రూపంలో రూ.24,74,476, నాణేల రూపంలో రూ.2,03,705 లభించగా మొత్తం హుండీ ఆదాయం రూ.26,78,181 వచ్చింది. లభించిన మొత్తం యూనియన్ బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, ఆలయ ఈవో పి.కిషన్ రావు, శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి (హనుమకొండ), శ్రీ సరస్వతి సేవా సమితి (కొత్తకొండ) సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, యూనియన్ బ్యాంక్ సిబ్బంది,అర్చకులు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించండి

- ఉత్తమ జర్నలిస్టుల అవార్డుల ప్రధానంలో ఖానాపూర్ జర్నలిస్టులను పరిగణలోకి తీసుకోండి
- జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ కు ఖానాపూర్ ప్రెస్ క్లబ్ విన్నపం

ఖానాపూర్ రూరల్ 23 జనవరి (జనం సాక్షి): ఖానాపూర్ ప్రాంతంలో జర్నలిస్టులుగా పనిచేస్తున్న అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఖానాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాండ్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ని కోరడం జరిగింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఆయనను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అలాగే గణతంత్ర దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు ప్రధానం చేసే ఉత్తమ జర్నలిస్టు అవార్డులలో ఖానాపూర్ ప్రాంత విలేకరులను పరిగణలోకి తీసుకోవాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాండ్ల రాజశేఖర్ కోరారు. పై రెండు విషయాలపై సానుకూలంగా స్పందించిన జిల్లా అదన కలెక్టర్ తదుపరి చర్యలు తీసుకుంటామని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు కోసం క్షేత్రస్థాయి అధికారులతో మాట్లాడి జర్నలిస్టులో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కోళ్ల రాజేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ తన్వీర్, సమన్వయకర్త పాలిక్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు ఆసూరి సంతోష్, పుప్పాల శేఖర్, సాంకేత్ వర్ధన్, కైసర్, సిరిగారపు శంకర్, సాజిద్ తదితరులున్నారు.

సింగరేణి కార్మికుల బదిలీలు నిలిపివేత

- ఫలించిన ఐఎన్టీయుసీ నేతల కృషి

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): సింగరేణి కార్మికుల బదిలీలు ఎట్టకేలకు నిలిపివేశారు. దీంతో ఐఎన్టీయుసీ నేతల కృషి ఫలించినట్లు అయింది. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సింగరేణి అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్ లో సుమారు 100 మంది కార్మికులను సింగరేణి యాజమాన్యం బదిలీ చెయ్యడం జరిగింది. ఈ విషయమై కార్మకులు, వారి కుటుంబ సభ్యులు మానసికంగా ఆందోళన చెంది, ఐఎన్టీయుసీ యూనియన్ ని ఆశ్రయించారు. ఈ విషయంపై ఐఎన్టీయుసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ ఆదేశానుసారం 2025 అక్టోబర్ 22న భూపాలపల్లి ఏరియా ఐఎన్టీయుసీ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి అధ్వర్యంలో ఐఎన్టీయుసీ జనరల్ సెక్రటరీ పసునూటి రాజేందర్, భూపాలపల్లి ఏరియా ఐఎన్టీయుసీ స్ట్రక్చర్ కమిటీ నాయకులు బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్‌లు భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డిని కలిసి కెటికె–5 ఇంక్లైన్ నుండీ కేటీకే– ఓసి–3 ప్రాజెక్ట్ సింగరేణి కార్మికుల ఇబ్బందులను వివరించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లారు. చొరవ తీసుకొన్న ఎమ్మెల్యే స్థానిక జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డికి బదిలీలు ఆపాలని కోరారు. ఈ మేరకు స్పందించిన జీఎం 50 మంది కార్మికుల బదిలీలను రద్దు చేశారు. కేటీకే–ఓసి –3 ప్రాజెక్ట్‌లో రిపోర్ట్ చేసిన మిగతా కార్మికులను కూడా ఎమ్మెల్యే సహకారంతో రద్దు చేయిస్తాం అని ఐఎన్టీయుసీ నేతలు తెలిపారు. భూపాలపల్లి ఏరియా ఐఎన్టీయుసీ నేతల కృషిని బదిలీలు నిలిపివేయడం పట్ల కార్మికులు సంతోషం వ్యక్త పరుస్తూ ఎమ్మెల్యే, ఐఎన్టీయుసీ సెక్రటరీ జనరల్ తో పాటు ఐఎన్టీయుసీ నేతలు బేతెల్లి మధుకర్ రెడ్డి, పసునూటి రాజేందర్, బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, రవికిరణ్, గట్టు రాజు, గంధం సంతోష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా ఐఎన్టీయుసీ మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గడిపే చక్రపాణి, ఆఫీస్ ఇంచార్జ్, మైన్స్ కమిటీ నాయకులు కంకణాల శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టీయుసి నాయకులు బండ బాపు, ప్రశాంత్, లక్కాకుల శ్రీనివాస్, అశోక్, సూర్య ప్రకాష్, శ్రవణ్, శివ, రాజకుమార్, రాజు, సందీప్, సునీల్, రంజిత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టెక్స్‌టైల్ పార్క్ పనుల నిర్వహణలో ప్రభుత్వం విఫలం

- వరద కాలువ పనులు నిలిపివేయడం దురదృష్టకరం
- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, జనవరి 23 (జనం సాక్షి): పరకాల నియోజకవర్గం గీసుకొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ వరద కాలువలు బలోపేతం చేయడం అనే అత్యంత కీలకమైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేయడం దురదృష్టకరమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ పనులకు పరిశ్రమల శాఖ ద్వారా జీఓ నెం.167 ప్రకారం రూ.160.92 కోట్ల పరిపాలనా ఆమోదం ఇచ్చి, టెండర్లు ఆహ్వానించి పనులు కూడా ప్రారంభించారని గుర్తు చేశారు. వర్షాకాలంలో వరద ముంపును నివారించేందుకు అత్యంత అవసరమైన ఈ ప్రాజెక్టు గత రెండు వర్షాకాలాల్లో టెక్స్టైల్ పార్క్ పూర్తిగా మునిగిపోవడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు. భవిష్యత్తులో భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని, ఇప్పటికే పరిశ్రమల సిబ్బంది వరదల భయంతో ఆందోళన చెందుతున్నారని, కొత్తగా పరిశ్రమలు రావాలంటే భయపడుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో టీజీఐఐసీద్వారా పనులను నిలిపివేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అసమర్థతకు అద్దం పడుతోందని మండిపడ్డారు. ఇప్పటివరకు హెడ్ ఆఫ్ అకౌంట్ వివరాలు అందించకపోవడం వల్లనే పనులు ఆగిపోయాయని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. "గత ఏడాది గొప్పలకు వెళ్లి, టెండర్ పేరుతో ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసి, ఇప్పుడు ఫండ్స్ లేవని పనులు ఆపేసే ప్రభుత్వాన్ని ప్రజలు చూస్తున్నారు" అని అన్నారు. టెక్స్టైల్ పార్క్?లో జరిగిన ఈ ఘటన కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు ప్రత్యక్ష ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. పరిశ్రమల భద్రత, వేలాది కార్మికుల ఉపాధి, ప్రాంత అభివృద్ధిని తాకట్టు పెట్టే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కళ్లుతెరచి, వెంటనే నిధులు విడుదల చేసి, వరద కాలువల బలోపేత పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, లేదంటే పరిశ్రమల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన బాధ్యత ప్రభుత్వానిదే అవుతుందని చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు. అనంతరం కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉన్న యంగ్ వన్ కంపెనీని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిసందర్శించారు. ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యంతో కలిసి పరిశ్రమలో కొనసాగుతున్న ఉత్పత్తి ప్రక్రియలు, కార్మికులకు కల్పిస్తున్న సదుపాయాలు, ఉపాధి అవకాశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పార్కు ఏర్పాటుకోసం భూములు ఇచ్చిన కుటుంబాలకు,స్థానికులకు ఉపాధి అవకాశాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంగెం,గీసుగొండ మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ విద్యుత్ కనెక్షన్ వల్ల వ్యక్తి మృతి

- నిందితుడికి మూడు సంవత్సరాల ఆరు నెలల కారాగార శిక్ష

మల్వర్, జనవరి 23 (జనం సాక్షి) : తన పొలం చుట్టూ బైండింగ్ వైర్ ద్వారా అక్రమంగా విద్యుత్ కనెక్షన్ ఇచ్చి, ఒక వ్యక్తి మృతికి కారణమైన నిందితుడికి భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి హెచ్.రమేష్ బాబు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మల్వర్ రావు మండలం, తాడిచెర్ల గ్రామానికి చెందిన అంగజాల దేవయ్య అనే వ్యక్తి తన పొలం రక్షణ కోసం పొలం చుట్టూ బైండింగ్ వైర్ ఏర్పాటు చేసి అక్రమంగా విద్యుత్ కనెక్షన్ ఇచ్చాడు. ఈ క్రమంలో తేదీ 29.10.2017న అదే గ్రామానికి చెందిన బుర్ల సదయ్య అనే వ్యక్తి కాలుకు విద్యుత్ వైర్ తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడు సదయ్య భార్య బుర్ల పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి కొయ్యూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ బి.స్వామి కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి కాటారం సీఐ చి.శంకర్ రెడ్డి నిందితుడిని అరెస్టు చేసి, సమగ్రమైన దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ సమర్థవంతమైన వాదనలు వినిపించారు.

ప్రజాప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు..

- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట జనవరి 23 (జనం సాక్షి) : ప్రజా ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. శుక్రవారం అన్నారు మున్సిపాలిటీ పరిధిలో సిటిజెన్ క్లబ్ లో 7 మండలానికి సంబంధించిన 305 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 5 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మీ ,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా అర్హులు ఎటువంటి దళారులకు నమ్మవద్దని తెలిపారు. పెళ్లి చేసిన ఇంటికి ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వైస్ చైర్మన్ హరిబాబు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

కర్ల రాజేష్ లాకప్ డెత్ మీద రాష్ట్ర మంత్రి మౌనం వీడాలి

- ఎస్సై సురేష్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి
- సభలో అఖిలపక్ష నేతల డిమాండ్

తుంగతుర్తి, జనవరి 23 (జనం సాక్షి) : కోదాడ పట్టణంలోని దళిత వర్గానికి చెందిన కర్ల రాజేష్ పోలీసుల చిత్రహింసల వల్ల లాకప్ డెత్ కు గురై మరణించి రెండు నెలలు గడుస్తున్నా రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కనీసం నోరు విప్పకపోవడం విచారకరమని ,ఇకనైనా మౌనం విడనాడి తక్షణమే స్పందించాలని అఖిలపక్షం నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు , ఈ సంఘటనకు బాధ్యులైన పోలీసులపై మరియు ఇతర శాఖల అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాట్లాడుతూ కర్ల రాజేష్ ను పోలీసులు చట్టవిరుద్ధంగా అదుపులోకి తీసుకుని తీవ్రంగా చిత్రహింసలు పెట్టడం వల్లనే చనిపోయాడనే విషయం ప్రజలందరికి తెలుసు అని అన్నారు, లాకప్ డెత్ కు కారకులైన పోలీసుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కర్ల రాజేష్ లాకప్ డెత్‌కు ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా పద్మావతి రెడ్డి కాపాడుతున్నారని అన్నారు. పోలీసులు నమోదు చేసిన కేసులో సురేష్ రెడ్డి, సిఐ ప్రతాపలింగంలను చేర్చారని , మరి సీఐ ప్రతాప లింగంను సస్పెండ్ చేసినప్పుడు సురేష్ రెడ్డిని ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానంగా పని చేయడం లేదని అన్నారు.రాజేష్ లాకప్ డెత్ లాంటి దారుణమైన సంఘటన మరెక్కడా జరగలేదని అన్నారు.అందువల్ల ఇలాంటి దారుణమైన సంఘటన ఇంకా ఎక్కడ కూడా జరగకుండా చూడాలనే ఉద్దేశంతో గత 58 రోజులుగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని అన్నారు.సామాన్య పౌరులు నేరాలు చేస్తే శిక్షలు పడుతున్నప్పుడు,పోలీసులు నేరాలు చేస్తే శిక్షలు ఉండవా అని ప్రశ్నించారు.పోలిసులు ప్రతిరోజూ ఈ కేసులో సాక్ష్యాలను కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో పోస్టుమార్టం రిపోర్ట్ నుండి మొదలుకొని కోదాడ నుండి వీడియో గ్రాఫర్ ను పెట్టుకునే వరకు అన్ని ప్రయత్నాలు చేశారని ఉన్నారు .ఇదంతా జరుగుతున్నా కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సూర్యాపేట ఎస్పీ నరసింహా చోద్యం చూస్తున్నారని అన్నారు. రాజేష్ మీద ఏ పిర్యాదు లేకుండా చట్టవిరుద్ధమైన కస్టడీ జరిగిందని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి సూర్యాపేట ఎస్పీ నరసింహా ణూ= (డ్రైలీ సిట్యువేషన్ రిపోర్ట్) ప్రకారం సమాచారం ఉన్నపటికీ ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించారని అన్నారు.కావున డీఎస్పీ ఎస్పీలను రాజేష్ లాకప్ డెత్ కేసులో ూ3, ూ4 గా చేర్చి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 5 న ఛలో కలెక్టరేట్ పిలుపునిస్తున్నామని, అన్ని పార్టీలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న టిఆర?స్ మండల అధ్యక్షులు తాటికొండ సీత్తయ్య బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి స్థానిక సర్పంచ్ మల్లేపాక సాయిబాబా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లా సుదర్శన్ సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, సిపిఐ ఎం ఎల్, గంట నాగయ్య, రాజారాం సిపిఐ నాయకులు మాజీ సర్పంచ్ యాక్ నాయక్ , వీహెచ్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీం, ఎం ఇ ఎఫ్ రాష్ట్ర నాయకులు మిట్టగడుపుల పురుషోత్తం ఎమ్మార్పీఎస్ నాయకులు బోట్ల మహేష్, ఆకారం ముత్తిలింగంమాదిగ గుండాల కొమరయ్య,కొండగడుపుల శ్రీను మాదిగ నాయకులు ఉమా శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

తుంగతుర్తి, జనవరి 23 (జనం సాక్షి) : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని మేరీ మదర్ ఆఫ్ హోప్ స్కూల్లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, క్రీడల వల్ల విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీస్తాయని అన్నారు, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం క్రీడల వల్లనే అలవడుతుందని అన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుంటాననీ భరోసా ఇచ్చారు. అనంతరం ఇటీవల జరిగిన మండల స్థాయి మరియు జిల్లాస్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు సీల్డ్ మరియు మెమోరడం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘాల నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు మొదటి విడత శిక్షణ పూర్తి

- సర్టిఫికెట్లు అందజేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు

భూదాన్ పోచంపల్లి, జనవరి 23 (జనం సాక్షి) : యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచులకు భూదాన్ పోచంపల్లి మండలం జలాల్?పూర్?లోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ శిక్షణ సంస్థలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి విడత శుక్రవారం విజయవంతంగా ముగిసింది. జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు శిక్షణ పూర్తిచేసుకున్న సర్పంచులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి పనుల్లో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని సర్పంచులకు సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమం ఈ నెల 19 నుంచి నాలుగు విడతలుగా ప్రారంభం కాగా, మొదటి విడత శిక్షణ ముగిసింది. గ్రామ పంచాయతీ పాలన, ఆర్థిక నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలపై తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థ, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఇతర నిపుణులచే శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు కొత్త బస్టాండ్ అక్రమ కేసు కొట్టివేత

- అక్రమ కేసులకు భయపడేది లేదు
- సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్

ఖమ్మం, జనవరి 23 (జనంసాక్షి) : ఆనాడు జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఖమ్మం నూతన బస్టాండ్ అక్రమ కేసును శుక్రవారం అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు కొట్టివేసింది. కొత్త బస్టాండ్ నిర్మాణంలో అవినీతి చోటుచేసుకుందని, నిర్మాణ పనుల్లో నాణ్యత పూర్తిగా లోపించిందని ఆరోపిస్తూ నాడు సిపిఎం నాయకులు వై విక్రమ్, జె. వెంకన్న బాబు, నర్రా రమేష్ ఆందోళనలు చేసిన విషయం విధితమే. 2021 మే నెలలో కురిసిన కొద్దిపాటి వర్షానికి కొత్త బస్టాండు పైకప్పు కురిసి సీలింగ్ పూర్తిగా పడిపోయింది. విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు వై విక్రమ్, జీడిమెట్ల వెంకన్నబాబు, నర్రా రమేష్ కొత్త బస్టాండుకు చేరుకొని సీలింగ్ పడిపోయిన ప్రదేశాన్ని పరిశీలించారు. బస్టాండ్ నిర్మాణంలో అనేక లోపాలు ఉన్నట్లు, నాసిరకం పనులు వల్ల పలుచోట్ల పైకప్పు నుంచి, గోడల నుంచి నీళ్లు కారుతున్నట్లు వారు గుర్తించారు. బస్టాండ్ నిర్మాణంలో చోటుచేసుకున్న అవినీతిపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఆనాటి ప్రభుత్వం సిపిఎం నాయకులు వై విక్రమ్, జె వెంకన్న బాబు, రమేష్ లపై అక్రమ నాన్ బెయిలబుల్ కేసు పెట్టింది.అయినప్పటికీ సిపిఎం నాయకులు భయపడకుండా తమపై నమోదైన అక్రమ కేసు పై న్యాయస్థానంలో పోరాటం సాగించారు. లోకాయుక్త లోనూ ఫిర్యాదు చేశారు. ఐదు సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత నేడు ఖమ్మం జిల్లా న్యాయస్థానం అక్రమ కేసును కొట్టివేసింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఎల్లప్పుడు ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. అక్రమ కేసులకు, నిర్బంధాలకు భయపడేది లేదని ఉద్ఘాటించారు. తమ పోరాటం న్యాయమైంది కాబట్టి అక్రమ కేసును న్యాయస్థానం కొట్టివేయడం జరిగిందన్నారు. కొత్త బస్టాండ్ నిర్మాణ సమయంలో అవినీతి చోటుచేసుకుందని దీనిపై ప్రభుత్వం లోతుగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.

జానంపేట క్లస్టర్లో సీఎం కప్ క్రీడలు ప్రారంభం

పినపాక, జనవరి 23 (జనం సాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జాగంపేటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను జానంపేట గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం పినపాక మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పల్లెల నుండి పట్టణ స్థాయి వరకు క్రీడల్లో రాణించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ క్రీడలను యువత సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించి మొదటి దశ నుండి అంటే కష్టస్థాయి నుంచి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయిలో రాణించి జిల్లాస్థాయి క్రీడల రాణించాలని అన్నారు. క్రీడలతో స్నేహభావం పెరగటంతో పాటు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి, ఈ బయ్యారం పిడిబి. వీరన్న, జానంపేట వార్డు మెంబర్లు, పొనుగోటి చందర్ రావు, కంబ్బాకు రమేష్, వాసం కుమార్, విజయ క్రాంతి రిపోర్టర్ పినపాక అత్తి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దందర నరేష్, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు, జనవరి 23 (జనంసాక్షి) : రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో, తాండూరు నియోజకవర్గ రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా 40 నుంచి 50 శాతం సబ్సిడీపై సుమారు రూ.30 లక్షల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, జిల్లా డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ తో కలిసి అందజేశారు.అదేవిధంగా బషీరాబాద్ మండలంలోని గుర్రాల అనంతమ్మ ఫంక్షన్ హాల్?లో నూతనంగా ఏర్పాటైన ఎటిఎంఎ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) కమిటీ చైర్మన్ పి. శంకర్ రెడ్డి మరియు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, జిల్లా డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్‌తో కలిసి పాల్గొన్నారు. పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ. తాండూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తాండూరు పట్టణం మరియు తాండూరు మండలానికి చెందిన 108 మంది లబ్ధిదారులకు రూ.1,08,12,528/- విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. తాండూరు నియోజకవర్గంలోని రిజిస్టర్ ఉన్న పలు చర్చ్ లకు తెలంగాణ ప్రభుత్వం చర్చ్ మెయింటనెన్స్ కోసం ఒక్కో చర్చ్ కు 30 వేలు, 24 చర్చ్ లకు గాను 7లక్షల 20వేల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు. మహిళల కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. క్రిస్టియన్ సోదరుల కోసం నియోజకవర్గంలోని 24 చర్చ్ లకు గాను 7లక్షల 20వేల విలువ గల చెక్కులను అందజేశామన్నారు.వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ చైర్మన్ తోపాటు కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

యువత చెడు వ్యసనాలు వదిలి క్రీడల వైపునకు మళ్ళాలి

ఖమ్మం, జనవరి 23 (జనంసాక్షి) : ప్రస్తుత సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలై చెడు నడతలను అలవర్చుకుంటున్నారని, అలాంటి యువత చెడు వ్యసనాలను వదిలి క్రీడల వైపు ఆలోచించాలని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం కోరారు. స్థానిక కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ పరిధిలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ల లో క్రీడాకారులను వై విక్రమ్ పరిచయం చేసుకొని టోర్నమెంట్ ప్రారంభించారు. సమాజంలో బాధ్యత కలిగినటువంటి నటీనటులు వారి సినిమాల ద్వారా, సీరియల్స్ ద్వారా విశ్రంఖలత్వాన్ని విస్తృతంగా ప్రజల్లోకి ఎక్కిస్థూ యువతను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. వాటికి తోడుగా ప్రభుత్వాలు కూడా విష సంస్కృతులను పెంచి పోషించే విధంగా వ్యవహరిస్తున్నాయని, డ్రగ్స్ గాని, మత్తు పానీయాలు గాని అరికట్టకుండా వాటి ద్వారా హింసను ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. నిరుద్యోగ యువత ఆలోచనలను పక్కదారి పట్టించడానికి, యువశక్తిని నిర్వీర్యం చేయడం ద్వారా వారిని రాజకీయాలు ఆలోచించకుండా, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించకుండా ప్రభుత్వాలు తమ పబ్బం కడుక్కుంటున్నాయని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి యువతను, విద్యార్థులను క్రీడారంగం వైపు వారినే ఆకర్షించేందుకు, వారిని ప్రోత్సహించి, శిక్షణ ఇప్పించి క్రీడా ప్రాంగ ణాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. క్రీడలకు బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు సిపిఎం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతరావు మాట్లాడుతూ టేకులపల్లి లో ఉన్న క్రీడా ప్రాంగణాన్ని క్రీడాకారులకు అందుబాటులోకి తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. క్రీడాకారులు ఈ క్రీడా పోటీలను స్ఫూర్తిగా తీసుకొని కలిసిమెలిసి ఐక్యమత్యంతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాఖ మీరా సాహిబ్, పార్టీ అర్బన్ మండల కార్యదర్శి బత్తిని ఉపేంద్ర, గుర్ర కృష్ణయ్య, గద్దల జనార్దన్, పెంటయ్య, గద్దల వీరబాబు, జి మధు, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

శివన్నగూడ గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

మర్రిగూడ, జనవరి 23 (జనం సాక్షి) : నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామానికి చెందిన ఐతరాజు మారయ్య నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగింది. ఫ్రిడ్జ్?లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడటంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేనందున ప్రాణనష్టం తప్పింది. ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న బట్టలు, గృహోపకరణాలు సామాగ్రి కాలిపోయి ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.అనాథ అయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

జర్నలిస్టులు ప్రతినిత్యం సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల సేవలు అనిర్వచనీయం
- రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు నర్సింహరెడ్డి

కొండమల్లేపల్లి, జనవరి 23 (జనంసాక్షి) : హైదరాబాద్ నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో శుక్రవారం నల్లగొండ జల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజల శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. మొదటి రోజు ప్రారంభ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏ. నర్సింహరెడ్డి మాట్లాడుతూ తన వ్యక్తిగత జీవితం గురించి చెబుతూ తను నల్గొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠిశాలలో చదువుకున్నట్లు తెలిపారు. అలాగే జర్నలిజంతో ముడిపడిన అనేక అంశాలు అనుభవాలు ఈ సందర్భంగా ప్రస్తావించారు. తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ మీడియాలో భాగంగా ఏఐని ఉపయోగిస్తున్న జర్నలిస్టుల సంఖ్య రోజు రోజుకి పెరిగిపోతుందన్నారు. అదే విధంగా జర్నలిజం వృత్తిలో పరిపూర్ణత రావడానికి ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేడు సాధారణ వ్యక్తులు కూడా సోషల్ మీడియా ద్వారా తమ సందేశాలను చేరవేస్తున్నారు. మీడియాలో సాంకేతికత పెరిగినందున జర్నలిస్టులు సంమయమనం పాటిస్తూ నిజ నిర్ధారణ చేసుకున్నాకే వార్తలను ప్రచురించడం లేదా ప్రసారం చేయాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల శిక్షణలో భాగంగా మొదటి రోజు గ్రామీణ వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియా అనే అంశంపై రచనా జర్నలిజం కళాశాల ప్రిన్సిపల్ ఉమా మహేశ్వర రావు, ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, ఏఐ సోషల్ మీడియాలో అవలంభించాల్సిన పద్ధతులపై ముద్దం నర్సింహస్వామి వివరించారు సీనియర్ జర్నలిస్టు గోవిందరెడ్డి నేర వార్తలు అనే అంశంపై బోధించారు. సమాచార హక్కు చట్టం 2005 అంశంపై సీనియర్ జర్నలిస్టు దిలీప్ రెడ్డి జర్నలిస్టులకు సమాజంలోని వివిధ అంశాలపై జర్నలిస్టులు తీసుకోవాల్సిన మెలకువలు జాగ్రత్తలు ప్రజలకు కావలసిన పూర్తి సమాచారం, సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులపై పూర్తి అవగాహన కల్పించారు. శిక్షణా కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు నల్గొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, వివిధ మండలాల ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

రూ.6 లక్షల కోట్లు ఆవిరి

భారీ నష్టాలతో ముగిసిన సూచీలు..

ముంబయి: అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులు, నిరుత్సాహకర త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో దేశీయ స్టాక్ సూచీలు మరోసారి భారీ నష్టాలు చవిచూశాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలూ ప్రభావం చూపాయి. దీంతో ఉదయం లాభాల్లో కదలాడిన సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 800 పాయింట్ల మేర పతనం కాగా.. నిఫ్టీ 25,050 దిగువ స్థాయికి చేరుకుంది. దీంతో నిన్నటి లాభాల సంబరం ఒక్కరోజుకే పరిమితమైంది. మదుపర్ల సంపద రూ.6 లక్షల కోట్ల మేర ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.452 కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,335.94 (క్రితం ముగింపు 82,307.37) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 81,471.82 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 769.67 పాయింట్ల నష్టంతో 81,537.70 వద్ద ముగిసింది. నిఫ్టీ 241.25 పాయింట్ల నష్టంతో 25,048.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.93 వద్ద మరోసారి ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎటెర్నల్, ఇండిగో, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.79 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4926 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కారణాలు ఇవీ..

మార్కెట్ పతనానికి అతిపెద్ద కారణం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు వరుసగా తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండడం. వరుసగా 13వ రోజైన గురువారం 2,550 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించారు. జనవరిలో ఇప్పటివరకు వారు దాదాపు రూ.36,591 కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. ఇది ప్రభావం చూపింది. లంచం ఆరోపణల కేసులో అదానీ గ్రూప్ ప్రమోటర్లకు సమన్లు పంపేందుకు అమెరికాకు చెందిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ కోర్టు అనుమతి కోరినట్లు వార్తలు వచ్చాయి. దీంతో అదానీ గ్రూప్ షేర్లు (అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ వంటివి) 13 శాతం వరకు నష్టపోయాయి. ఇది మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో జీవనకాల కనిష్ఠ స్థాయి అయిన 91.99కి పడిపోయింది. కరెన్సీ బలహీనపడటం విదేశీ ఇన్వెస్టర్లను మరింతగా అమ్మకాల వైపు నడిపిస్తోంది. మరోవైపు అమెరికా-యూరప్ మధ్య వాణిజ్య సుంకాల విషయంలో ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతుండటం ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తిస్తోంది. దీనికితోడు సిప్లా, ఇండిగో వంటి దిగ్గజ కంపెనీల త్రైమాసిక ఫలితాలు నిరాశ పరిచాయి. సిప్లా లాభాలు 57% క్షీణించడంతో ఆ కంపెనీ షేర్లు 5 శాతం మేర క్షీణించాయి. ఇండిగో లాభాల్లో 78 శాతం క్షీణత నమోదు కావడంతో కంపెనీ షేరు విలువ 4 శాతం మేర పడిపోయింది.

లంచం కేసులో కదలిక..

అదానీ గ్రూప్ స్టాక్స్‌లో భారీగా అమ్మకాలు

ముంబయి: ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ స్టాక్స్ నేడు (శుక్రవారం) భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ గౌతమ్ అదానీ, సాగర్ అదానీలకు సమన్లు జారీ చేసేందుకు కోర్టు అనుమతి కోరిన నేపథ్యంలో కంపెనీ షేర్లు 13 శాతం మేర పతనం అయ్యాయి. గ్రూప్‌నకు చెందిన 10 కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.1.4 లక్షల కోట్లు క్షీణించింది. అదానీ గ్రూప్‌లోని ఫ్లాగ్‌షిప్ కంపెనీ అయిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు 9.38 శాతం పతనమై రూ.1,891.60కు చేరుకుంది. అదానీ పవర్ 8.84 శాతం పతనమై రూ.128.35, అదానీ పోర్ట్స్ 7.81 శాతం క్షీణించి రూ.1,303.35; అదానీ టోటల్ గ్యాస్ 7.55 శాతం నష్టంతో రూ.507 వద్ద ముగిశాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ షేరు 13.20 శాతం కుంగి రూ.785కి చేరుకుంది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ 10.57 శాతం క్షీణతతో రూ.827.20 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో లోయర్ సర్క్యూట్‌ను తాకింది. గ్రూప్‌నకు చెందిన అంబుజా సిమెంట్స్ 5.98 శాతం; సంఘీ ఇండస్ట్రీస్ 5.96 శాతం; ఎన్డీటీవీ 5.31 శాతం; ఏసీసీ 2.76 శాతం చొప్పున నష్టపోయాయి. గౌతమ్ అదానీ, ఆయన సోదరుడి కుమారుడైన సాగర్ అదానీలకు 'మోసం, లంచం' కేసులో ఇ-సమన్లు ఇవ్వాలని అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ భావిస్తోంది. ఇందుకోసం అమెరికా కోర్టును ఆశ్రయించింది. గతంలో ఎస్ఈసీ నుంచి సమన్లు ఇవ్వడానికి వచ్చిన విజ్ఞప్తులను రెండుసార్లు మనదేశం తిరస్కరించింది.

అదిరిపోయే ఫీచర్లతో మోటో సిగ్నేచర్ వచ్చేసింది

- ధర, ఫీచర్లు ఇవే!

న్యూఢిల్లీ: ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ మోటోరొలా నుంచి కొత్త స్మార్ట్‌ఫోన్ విడుదలైంది. సిగ్నేచర్ సిరీస్‌లో కొత్త మొబైల్‌ను మోటో లాంచ్ చేసింది. ఈ ఫోన్ ప్రకటించినప్పటి నుంచి ఎప్పుడెప్పుడు తీసుకొస్తారా? అన్న ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో మార్కెట్‌లోకి అడుగుపెట్టింది. మరి ఈ స్మార్ట్‌ఫోన్ ధర, ఫీచర్లు, ఇతర వివరాలు ఏంటో చూద్దాం. మోటోరొలా సిగ్నేచర్ ఆండ్రాయిడ్ 16తో కూడిన మోటోరొలా హెలోయూఐతో వస్తోంది. ఇందులో 6.8 అంగుళాల సూపర్ హెచ్‌డీ ఎల్‌టీపీఓ ఎక్స్‌ట్రీమ్ అమోలెడ్ డిస్‌ప్లే అమర్చారు. 165ఊళి రిఫ్రెష్ రేటు, 6200 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, డాల్బీ విజన్, హెచ్‌డీఆర్ 10+ సపోర్ట్‌తో వస్తోంది. ఇందులో ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 8 జన్5 ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. ఐపీ68, ఐపీ 69 రేటింగ్‌తో కూడిన డస్ట్, వాటర్ రెసిస్టెన్స్ ఉంది. మిలటరీ గ్రేడ్ సర్టిఫికేషన్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్ 2 ప్రొటెక్షన్‌తో వస్తోంది. అల్యూమినియం ఫ్రేమ్ ఉంది.

సోనీ - టీసీఎల్ 'చెట్టాపట్టాల్'

ఈ ఫోన్‌లో వెనక వైపు ట్రిపుల్ కెమెరా ఇచ్చారు. మూడూ 50 ఎంపీ కెమెరాలు ఉన్నాయి. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్‌తో కూడిన 50 ఎంపీ ప్రైమరీ కెమెరాతో పాటు 50 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్, 50 ఎంపీ పెరిస్కోప్ సెన్సర్ ఇచ్చారు. 3 ఎక్స్ ఆప్టికల్ జూమ్, 100 ఎక్స్ హైబ్రిడ్ జూమ్‌కు సపోర్ట్ చేస్తుంది. ముందువైపు 50 ఎంపీ కెమెరా ఉంది. ఈ ఫోన్‌తో 8కె వీడియోలు రికార్డు చేయొచ్చు. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 5,200 ఎంఏహెచ్ సిలికాన్ కార్బన్ బ్యాటరీ ఉంది. ఇది 90చి ఫాస్ట్‌ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. 50చి వైర్‌లెస్ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం కూడా ఉంది. 41 గంటల బ్యాటరీ లైఫ్ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. 5జీ, వైఫై 7, బ్లూటూత్ 6.0, యూఎస్‌బీ టైప్-సి పోర్ట్ వంటివి ఉన్నాయి. ఇక ఫోన్ ధర విషయానికొస్తే.. ఈ ఫోన్ మొత్తం మూడు వేరియంట్లలో లభిస్తుంది. 12జీబీ+ 256జీబీ వేరియంట్ ధరను రూ.59,999గా కంపెనీ నిర్ణయించింది. 16జీబీ+ 512జీబీ వేరియంట్ ధర రూ.64,999గానూ, 16జీబీ+ 1టీబీ వేరియంట్ రూ.69,999గా పేర్కొంది. హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంక్ కార్డులతో కొనుగోళ్లపై రూ.5వేలు డిస్కౌంట్ పొందొచ్చు. లేదా ఎక్స్ఛేంజీ బోనస్ రూ.5 వేలు లభిస్తుంది.

78% క్షీణించిన ఇండిగో లాభం

విమాన సర్వీసుల రద్దు, కొత్త కార్మిక చట్టాల అమలు ప్రభావం

న్యూఢిల్లీ: దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియే షన్ అక్టోబరు- డిసెంబరు త్రైమాసికానికి రూ.549.10 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2024-25 ఇదే కాల లాభం రూ.2,448.80 కోట్ల కంటే ఇది 78% తక్కువ. గత నెలలో భారీగా విమాన సర్వీసుల రద్దు వల్ల రూ.577.20 కోట్ల మేర ప్రభావం పడిందని, కొత్త కార్మిక చట్టాల అమలు కోసం రూ.969.30 కోట్లు కేటాయించడమూ నికరలాభం క్షీణతకు కారణమైందని కంపెనీ తెలిపింది. విమాన సర్వీసుల అంతరాయాలకు గాను పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) విధించిన రూ.22.2 కోట్ల జరిమానాను కూడా అనుకోని వ్యయాల కింద కంపెనీ చూపించింది. రూపాయి విలువ క్షీణత నేపథ్యంలో, డాలరు రూపేణా చెల్లింపులకు రూ.1,035 కోట్ల భారం పడినట్లు తెలిపింది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో ఇండిగో మొత్తం ఆదాయం రూ.24,540.60 కోట్లకు చేరింది. 2024-25 ఇదే త్రైమాసికం నాటి రూ.22,992.80 కోట్ల కంటే ఇది 7% అధికం. రూ.1,546.50 కోట్ల భారం: డిసెంబరు 3-5 తేదీల్లో భారీగా విమాన సర్వీసుల రద్దు, ఆలస్యంతో కార్యకలాపాల పరంగా తీవ్ర అవరోధాలను సంస్థ ఎదుర్కొన్నట్లు ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. అయినా ఆదాయంలో 7% వృద్ధి నమోదు చేశామన్నారు. కొత్త కార్మిక చట్టాల అమలు, విమాన సర్వీసుల రద్దు, డీజీసీఏ జరిమానా సహా అక్టోబరు- డిసెంబరు త్రైమాసికంలో అనుకోని వ్యయాలు రూ.1546.50 కోట్లుగా నమోదైనట్లు తెలిపారు. సమీక్షా త్రైమాసికంలో ఇండిగో మొత్తం 3.2 కోట్ల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చింది. 2025 మొత్తంమీద ఈ సంఖ్య సుమారు 12.40 కోట్లుగా ఉంది. డిసెంబరు చివరికి ఇండిగో వద్ద ఉన్న మొత్తం విమానాల సంఖ్య 440. నగదు, నగదు సమాన నిల్వలు రూ.51,606.90 కోట్లుగా ఉన్నాయి. 'విమాన సర్వీసుల రద్దు పరిణామాలపై లోతుగా సమీక్ష జరుపుతున్నాం. శీతాకాల షెడ్యూల్‌లో ప్రకటించిన విమాన సర్వీసుల్లో, డీజీసీఏ 10% కోత విధించడం వల్ల జనవరి- మార్చి త్రైమాసికంలో కొంత ప్రభావం పడుతుంద'ని ఎల్బర్స్ చెప్పారు. పాకిస్తాన్ గగనతల ఆంక్షల వల్ల 20-30 నిమిషాలు అధికంగా ప్రయాణించాల్సి వస్తోందని, దీంతో ఆ మేరకు ఇంధన వ్యయాలు పెరిగాయని తెలిపారు.



ఇండోనేసియాలో బయటపడ్డ అత్యంత పురాతన గుహ చిత్రకళ

మెల్‌బోర్న్: ఇండోనేసియాలోని సులవేసిలో ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన గుహ చిత్రకళను శాస్త్రవేత్తలు ఇటీవల కనుగొన్నారు. సున్నపురాయి గుహలో గుర్తించిన ఆ చిత్రాలలో ఒక చేతి గుర్తు కనీసం 67,800 సంవత్సరాల పురాతనమైందని వారు గుర్తించారు. "ప్రాచీన చిత్రకళ గురించి ఆలోచిస్తే ముందుగా మనకు జ్ఞప్తికి వచ్చేది స్పెయిన్, ఫ్రాన్స్‌లలోని ప్రసిద్ధ గుహచిత్రాలు. వీటిని సాక్ష్యంగా చూపుతూ పురాతన మానవ సంస్కృతికి ఆ ప్రాంతాలను ప్రతీకగా భావిస్తారు. ఇండోనేసియాలో కనుగొన్న ఈ కొత్త సాక్ష్యాలు ఈ విషయాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి. ఫ్రాన్స్‌లోని అత్యంత పురాతనమైనదిగా భావిస్తున్న గుహ చిత్రకళ కంటే ఇది 30 వేల సంవత్సరాల కంటే పురాతనమైనది. ఈ ప్రాంతంలో ఇప్పటివరకూ కనుగొన్న చిత్రకళల్లో ఇది దాదాపు 15,000 సంవత్సరాల పురాతనమైన శిల్పకళ. తొలి మానవ సృజనాత్మకత ఏదో ఒకే చోట ఉద్భవించలేదని, అది కేవలం మంచు యుగం ఐరోపాకు మాత్రమే పరిమితం కాదని ఈ ఆధారాలు నిరూపిస్తున్నాయి" అని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

బంగారం మరింత పైకి..

- ఒక్క రోజులో రూ.5 వేలు జంప్

న్యూఢిల్లీ: తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పెరిగింది. గ్రీన్‌లాండ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారిన వేళ తగ్గుముఖం పట్టిన పసిడి ధర మళ్లీ పైకెగిసింది. డెన్మార్క్ అధీనంలోని ద్వీపాన్ని బలప్రయోగం ద్వారా స్వాధీనం చేసుకోబోమని ట్రంప్ ప్రకటించడంతో.. నిన్న బంగారంలో లాభాల స్వీకరణ కనిపించింది. అయితే, అది ఒక్క రోజుకే పరిమితమైంది. ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలు మోహరించడంతో మరోసారి అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి మదుపర్లు బంగారం వైపు పెట్టుబడులను మళ్లిస్తున్నారు. బంగారానికి పెరిగిన డిమాండ్ కారణంగా మళ్లీ దీని ధర పెరిగింది. అంతర్జాతీయ విపణిలో బంగారం ధర ఔన్సు 5 వేల డాలర్లకు చేరువైంది. ప్రస్తుతం 4,945 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగా బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి పసిడి రూ.1,59,954 పలుకుతోంది. గురువారంతో పోలిస్తే ఒక్క రోజులోనే పసిడి రూ.5వేలు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1.41 లక్షలుగా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ఔన్సు 98 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.3.25 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొంటున్నాయి.

కర్ణాటకలో బైక్ ట్యాక్సీలపై నిషేధం ఎత్తివేత

బెంగుళూరు: కర్ణాటకలో బైక్ ట్యాక్సీ సేవలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ.. అక్కడి హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది ఈ క్రమంలో పలు నిబంధనలు అమలుచేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం సూచనలు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం.. బైక్ ట్యాక్సీలను ఇకపై వాణిజ్య వాహనాలుగా పరిగణిస్తారు. బైక్ ట్యాక్సీలుగా ఉపయోగించేందుకు వాహన యజమానులు ముందుగా లైసెన్స్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలి. అగ్రిగేటర్లు కూడా కొత్త దరఖాస్తులు సమర్పించేందుకు న్యాయస్థానం అనుమతించింది. గతేడాది జూన్‌లో సింగిల్ బెంచ్ ఆదేశాలతో బైక్ ట్యాక్సీ సేవలు నిలిచిపోయాయి. దీనిపై ఓలా, ఉబర్ వంటి అగ్రిగేటర్లు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశారు. శుక్రవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. గతంలో ఇచ్చిన తీర్పును పక్కనపెట్టింది. హైకోర్టు తీర్పుపై కర్ణాటక రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి స్పందించారు. దీనిపై చర్చలు జరిపిన అనంతరం నిర్ణయం తీసుకుంటామన్నారు.

అమెరికాలో దారుణం

ఐదేళ్ల చిన్నారిని నిర్బంధించిన ఇమిగ్రేషన్ అధికారులు..!

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం.. వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అక్కడ ఐదేళ్ల చిన్నారిని ఇమిగ్రేషన్ అధికారులు నిర్బంధించడం తీవ్ర కలకలం రేపుతోంది. మిన్నెసోటాలోని ప్రీస్కూల్ నుంచి ఇంటికి వెళ్తున్న ఆ చిన్నారిని, అతడి తండ్రిని ఫెడరల్ అధికారులు అదుపులోకి తీసుకొని, వారిని టెక్సాస్‌లోని ఓ నిర్బంధ కేంద్రానికి తరలించారని ప్రీస్కూల్ సిబ్బంది, బాధిత కుటుంబ న్యాయవాది పేర్కొన్నారు. స్కూల్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. నిర్బంధించిన బాలుడి పేరు లియామ్ కోనెజో రామోస్‌గా పేర్కొన్నారు. 2024లో ఈ చిన్నారి కుటుంబం అమెరికాకు వలస వచ్చిందని తెలిపారు. బహిష్కరణకు సంబంధించి వారికి ఎలాంటి ఉత్తర్వులు జారీ కాలేదన్నారు. ఇమిగ్రేషన్ అధికారులు బాలుడిని లక్ష్యంగా చేసుకున్నారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రతినిధి ట్రిసియా మెక్‌లిఫ్లిన్ స్పందించారు. చిన్నారి తండ్రి అడ్రియన్ అలెగ్జాండర్ కోనెజో అరియాస్ ఈక్వెడార్ జాతీయుడని పేర్కొన్నారు. దేశంలో చట్టవిరుద్ధంగా ఉంటున్న అతడిని.. అదుపులోకి తీసుకునేందుకు ఇమిగ్రేషన్ అధికారులు ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. పిల్లాడి భద్రత కోసం ఓ అధికారి అతడితోనే ఉన్నట్లు వివరించారు. పిల్లాడి నిర్బంధంపై వస్తున్న విమర్శలపై ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పందిస్తూ.. ఇమిగ్రేషన్ అధికారులు చిన్నారి తండ్రిని మాత్రమే లక్ష్యంగా చేసుకున్నారన్నారు. ఇక, ఈ ఘటనను యూఎస్ మాజీ ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ తీవ్రంగా ఖండించారు.

ట్రంప్ మాటలు నమ్మొద్దు

తనవల్లే ఉరిశిక్షలు ఆగాయన్న అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలపై స్పందించిన ఇరాన్

జనంసాక్షి: తన వల్లే ఇరాన్‌లో 800లకు పైగా నిరసకారుల మరణ శిక్షలు ఆగాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖ ప్రాసిక్యూటర్ మొహమ్మద్ మొవాహెది స్పందించారు. అవన్నీ అబద్ధాలన్నారు. నిరసనకారులకు సామూహిక మరణ శిక్ష విధించాలనే నిర్ణయమే తమ ప్రభుత్వం తీసుకోలేదన్నారు. ఎవరికీ ఉరిశిక్షలు విధించలేదని తెలిపారు. అరెస్టు చేసిన వారి సంఖ్య కూడా అంత మొత్తంలో లేదన్నారు. దీనిపై తప్పుడు వార్తలు, ప్రకటనలను ప్రచారం చేయొద్దని అంతర్జాతీయ మీడియా వర్గాలకు సూచించారు. ట్రంప్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇరాన్‌లోని వందల మంది నిరసనకారులకు విధించిన ఉరిశిక్షలను అమెరికా ఒత్తిడి వల్ల అక్కడి అధికారులు రద్దు చేశారని పేర్కొన్నారు. తాను కల్పించుకోకపోయి ఉంటే 800 మందికి పైగా ప్రాణాలు కోల్పోయేవారని.. వారి ఉరిశిక్షలను తానే ఆపానని తెలిపారు. తీవ్ర చర్యలు తీసుకుంటానని హెచ్చరించడంతో ఇరాన్ పాలకవర్గం వెనక్కి తగ్గిందన్నారు.

ఖైదీల మధ్య చిగురించిన ప్రేమ..

పెళ్లికి ఎమర్జెన్సీ పెరోల్

న్యూఢిల్లీ: హత్యానేరం కేసులో జైలుశిక్ష అనుభవిస్తున్న ఇద్దరు ఖైదీల మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్న జంట ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లింది. వారి అభ్య ర్థనకు కోర్టు అంగీకరించడంతో పెరోల్‌పై బయటకు వచ్చినవారు నేడు ఒకటి కాబోతున్నారు. ఇంతకీ విషయం ఏంటంటే? డేటింగ్ యాప్‌లో పరిచయమైన వ్యక్తిని హత్య చేసిన కేసులో దోషిగా తేలిన ప్రియాసేథ్ అనే యువతి 2018 నుంచి జైపుర్‌లోని సంగనేర్ ఓపెన్ జైల్లో శిక్ష అనుభవిస్తోంది. ఐదుగురిని హత్య చేసిన కేసులో దోషిగా తేలిన హనుమాన్ ప్రసాద్ అదే జైల్లో 2017 నుంచి శిక్ష అనుభవిస్తున్నాడు. ఆరు నెలల క్రితం వీరి మధ్య ప్రేమ చిగురించింది. పెళ్లితో ఒక్కటవ్వాలని నిర్ణయించుకున్నారు. తాము వివాహం చేసుకోవడానికి పెరోల్ ఇవ్వాల్సిందిగా రాజస్థాన్ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో న్యాయస్థానం 15 రోజుల అత్యవసర పెరోల్ ఇచ్చింది. ప్రస్తుతం పెరోల్‌పై బయటకు వచ్చిన ఈ జంట రాజస్థాన్‌లోని అల్వార్‌లో ఈరోజు వివాహం చేసుకోనుంది.

ఏ కేసుల్లో జైలుకెళ్లారంటే...

తన ప్రేమికుడు చేసిన అప్పును తీర్చడానికి పథకం వేసిన ప్రియ డేటింగ్ యాప్‌లో పరిచయమైన ఓ యువకుడిని ఇంటికి పిలిచి, కిడ్నాప్ చేసింది. అనంతరం ఆమె ప్రియుడు, మరో స్నేహితుడితో కలిసి బాధితుడి తండ్రికి ఫోన్ చేసి రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేసింది. అతడు రూ.3 లక్షలు మాత్రమే ఇచ్చాడు. యువకుడిని విడుదల చేస్తే ఈ విషయం ఎక్కడ బయటపడుతుందనే భయంతో అతడిని హత్య చేశారు. ఆ మృతదేహాన్ని సూట్‌కేస్‌లో పెట్టి కొండ ప్రాంతంలో పడేశారు. మృతదేహాన్ని కనుగొన్న పోలీసులు దర్యాప్తులో భాగంగా ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. హనుమాన్ ప్రసాద్ ఓ వివాహితతో అక్రమ సబంధం పెట్టుకున్నాడు. వారి బంధానికి అడ్డొస్తున్నారనే కోపంతో మహిళ భర్తను, పిల్లలను వారితో కలిసి ఉంటున్న మరో బంధువును వేట కొడవలితో నరికి చంపాడు. ఈ కేసులో సదరు మహిళను, హనుమాన్ ప్రసాద్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

సమ్మక్క - సారలమ్మ జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఈ నెల 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ
- మిని మేడారంగా సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణ
- జాతర స్థలాన్ని ఎమ్మెల్యే తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్

గోదావరిఖని, (జనంసాక్షి): సమ్మక్క సారలమ్మ జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి గోదావరిఖని సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జనవరి 28 నుంచి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు రానున్నారని, 8 నుంచి 10 లక్షల వరకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థ దాదాపు 7 నుంచి 8 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్లు చేసిందని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా మరో 2 కోట్ల రూపాయలను జాతర కోసం ఖర్చు చేశామని అన్నారు. భక్తుల వాహనాలకు సంబంధించిన పార్కింగ్ నుంచి మళ్లీ తిరిగి వెళ్లే వరకు అవసరమైన ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేశామని అన్నారు. జాతర నిర్వహణకు సంబంధించి సింగరేణి, ఎన్టిపిసి , మున్సిపాలిటీ అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతరను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతర సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించే అదనపు కార్మికులను ఏర్పాటు చేశామని అన్నారు. గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసే వారికి అవసరమైన షవర్స్, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జాతర జరుగు నాలుగు రోజులు వైద్య సిబ్బంది అవసరమైన మందులు తోపాటు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తారని, గజ ఈత గాళ్లను అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో ప్రతి ఇంటి నుంచి పెద్ద ఎత్తున సమ్మక్క సారలమ్మ జాతర జరుపుకుంటామని అన్నారు. ప్రజలకు మంచి ఆధ్యాత్మిక కేంద్రంగా సమ్మక్క సారలమ్మ జాతర అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రస్తుతం బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతర నిర్వహణకు సంబంధించి కమాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకున్నామని , సీసీ కెమెరాలతో కూడిన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గోలివాడ ప్రాంతంలో కూడా 3 కోట్ల రూపాయలు ఖర్చు చేసి జాతరకు ఏర్పాట్లు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. 5 నుంచి 6 లక్షల మంది పైగా భక్తులు గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర కు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుంటారని , 2వ మేడారం గా గోదావరిఖని పేరుగాంచిందని ఎమ్మెల్యే తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి గోదావరి నదిలో పుణ్యస్నానం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాలకుర్తి మండలం ఫర్టిలైజర్ సిటీ లోని జడ్పీ స్కూల్ ను కలెక్టర్ పరిశీలించి అక్కడ చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అంతకు ముందు పాలకుర్తి మండలం ఈసల తక్కలపల్లి లోని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జి 1 జిఎం లలిత్, దేవదాయ శాఖ కమిషనర్ , గోదావరిఖని జాతర కమిటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి విమల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో టీఆర్పీ సత్తా చాటుతాం

- బల్దియా ఎన్నికలే లక్ష్యంగా టీఆర్పీ కార్యాచరణ
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా

కరీంనగర్, జనవరి 23 (జనంసాక్షి) : తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ ?కరీంనగర్ కార్పొరేషన్ మరియు జిల్లాలో హుజురాబాద్, చొప్పదండి, జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సత్తా చాటుతామని తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా కార్యాచరణతో జిల్లాలో మా నాయకత్వం పనిచేస్తుందని అన్నారు. లోకల్ బాడీస్ ఎన్నికల్లో ప్రసిద్ధిగాంచిన కత్తెర గుర్తు జిల్లాలోని మున్సిపల్, కార్పొరేషన్ లో ఎక్కువ స్థానాలు గెలిచేందుకు ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. ఏ పార్టీ ఎన్ని కుట్రలు చేసిన జిల్లాలో ఒక కార్పొరేషన్, మూడు మున్సిపాలిటీలలో కత్తెర గుర్తు పోటీలో ఉంటుందని, మా సత్తా చాటుతామని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు టీఆర్పీ పార్టీ కత్తెర గుర్తు కోరకు పార్టీ జిల్లా కార్యాలయం కశ్మీర్ గడ్డ (సాయి షికార ప్లాజా షెటర్ నెం.14) లో, జిల్లా కమిటీకి దరఖాస్తూ పెట్టుకోవాలని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో పోటీ చేసే వారికీ పార్టీ బి-ఫామ్‌లు అన్నీ కూడా పార్టీ రాష్ట్ర కమిటీ ఆమోదంతో కరీం నగర్ జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ గారు ఆశవహులుకు కత్తెర గుర్తు బి-ఫామ్‌లు అందజేస్తారని తెలిపారు. ఆశవాహులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ జిల్లా పార్టీ నాయకత్వాన్ని సంప్రదించాలని, వారు అప్లికేషన్ల ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అన్నారు. కరీంనగర్ జిల్లాలో కేంద్ర రాష్ట్ర అధికార ప్రభుత్వ పార్టీలు బిజెపి, కాంగ్రెస్ , ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలను టీఆర్పీ పార్టీ చిత్తు చిత్తు గా ఓడిస్తుందని, జెనరల్ స్థానాలలో బీసీ అభ్యర్థులు పోటీ చేసి భారీ మెజారిటీతో గెల వబోతున్నారని, అందుకు గాను బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారి టీలు ఐక్యంగా పార్టీలో సైనికుల్లా కష్టపడుతున్నారాని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ, జిల్లా మైనారిటీ అధ్యక్షు లు వాజిద్, టౌన్ ప్రెసిడెంట్ ఆర్షత్, ప్రధాన కార్యదర్శి ఎగుర్ల రమేష్, టౌన్ మహిళ అధ్యక్షురాలు జింక లావణ్య, సోషల్ మీడియా కన్వీనర్ మహబూబ్ అలీ, పార్టీ నాయకులు చిగుర్ల మోహన్, బోగ భాస్కర్ పాల్గొన్నారు.

ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలి

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి) : ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అధికారులు, కార్యాలయ ఉద్యోగులతో కలెక్టర్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని, ప్రజా స్వామ్య స్ఫూర్తిని చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండిన వారందరూ

ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా

నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

- ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ
- యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి

నిజామాబాద్ బ్యూరో, జనవరి 23 (జనంసాక్షి) : మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటే ఉన్నత అవకాశాలు దక్కుతాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్) లోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం ఇంజనీరింగ్ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ఇనీషియేటివ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఔత్సాహిక ఇంజినీరింగ్ విద్యార్థులను ఎంపిక చేసి, వారికి నిష్ణాతులైన వారిచే నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చొరవతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ సలహాదారులతో పాటు కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ మాట్లాడుతూ, వేగంగా విస్తరిస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం డిగ్రీలు ఉంటే సరిపోదని, పరిశ్రమల అవసరాలకు ఉపయోగపడేలా సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకున్నప్పుడే యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా విద్యార్థులు కేవలం స్థానికంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగి ఉండి, సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటితే ఎంతో ఉన్నత స్థాయికి చేరవచ్చని, ఇందుకు ఉబర్, జోమాటో సంస్థలే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, కాకతీయ, క్షత్రియ, విజయ రూరల్ ఇంజినీరింగ్ కళాశాలల నిర్వాహకులు రజనీకాంత్, అల్జాపూర్ శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు వైద్య పరీక్షలు

- ఐఎంఏ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్
- ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్

కరీంనగర్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి): కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వృత్తిపరమైన బాధ్యతలు, మానసిక ఒత్తిడి ఎదుర్కొనే న్యాయవాదులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మొదటి అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్ శిబిరాన్ని సందర్శించి వైద్యులను అభినందించారు. ఈ శిబిరం లో కార్డియాలజీ, న్యూరోసర్జరీ, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్ విభాగాలకు చెందిన నిపుణులు సేవలం దించారు. 300 మందికి పైగా న్యాయవాదుల కు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు ఈసీజీ, కంటి, ఈఎన్‌టీ పరీక్షలు నిర్వహించారు. మహిళా న్యా యవాదులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పిం చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్.నాగ రాజు, కార్యదర్శి కె.అరుణ్ కుమార్ మాట్లాడుతూ... కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ, కార్యదర్శి డాక్టర్ ఎన్.మహేష్‌బాబు, ట్రెజరర్ డాక్టర్ వి.నీలిమ, వైద్యు లు డాక్టర్ టి.సురేష్, డాక్టర్ రాజేశ్, డాక్టర్ చాట్ల శ్రీధర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ రామకృష్ణ, పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు..

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు..
- దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ రూరల్, జనవరి 23 (జనంసాక్షి): రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వ్యవసాయ శాఖ, స్త్రీ, శిశు , దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని వేములవాడ మార్కెట్ యార్డ్ లో శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. రూ. రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా, సన్న వడ్లకు బోనస్, అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు పంటల కొనుగోలు చేస్తున్నదని వెల్లడించారు. వ్యవసాయ ఆధునీకరణ కోసం సబ్సిడీ పై వివిధ యంత్రాలు పంపిణీ చేస్తున్నదని తెలిపారు. ఆయా పరికరాలు, సబ్సిడీపై విస్తృత ప్రచారం చేయాలని, ఆయా యంత్రాల కోసం జిల్లాలోని అర్హులైన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దివ్యాంగుల కోసం స్కూటీ రెట్రోఫిటెడ్, ల్యాప్ టాప్ లు, ట్యాబ్, స్మార్ట్ ఫోన్ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. దివ్యాంగులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేస్తున్నదని వివరించారు. దివ్యాంగులకు హక్కుగా అన్ని పథకాలు అందించాలని సూచించారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు యంత్రాలు

వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీపై యంత్రాలు పంపిణీ చేస్తున్నదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఆధునీకరణకు పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకొని, సాగును ఇంకా లాభసాటిగా చేయవచ్చని పేర్కొన్నారు. చాలా ఏండ్ల పాటు ఒకటే పంట సాగు చేస్తే నేల నిస్సారం అవుతుందని తెలిపారు. ప్రకృతి విపత్తు ఏమి వచ్చినా ఎక్కువగా నష్టపోయేది రైతులేనని స్పష్టం చేశారు. అన్ని కాలాలకు అనుకూలంగా ఉండే.. దాదాపు 35 ఏండ్లపా టు ఆదాయం వచ్చే ఆయిల్ పామ్ పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటారని తెలిపారు. దివ్యాంగురాలు ఐరా సింఘాల్ యూపీఎస్సీ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధిం చారని, ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షిం చారు. జిల్లాలోని అర్హులైన వారందరూ ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పంపిణీ చేసిన, సబ్సిడీ పరికరాలు..

బ్యాటరీ ఫుట్ మాన్యువల్ ఆపరేటెడ్ స్ప్రేయర్స్, పవర్ నాప్ సాక్ స్ప్రేయర్స్, రోటివేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, డిస్క్ హరో, కల్టివేటర్స్, ఎంబి ప్లవ్, కేజీ వీల్స్, రోటోపడ్లర్స్, బండ్ ఫార్మర్, పవర్ వీడర్, బ్రష్ కట్టర్, పవర్ టెల్లర్, స్ట్రా బ్యాలర్ కలిపి 2368 పరికరాలకు మొత్తం రూ. కోటి 84 లక్షల సబ్సిడీ వచ్చిందని అధికారులు వెల్లడించారు. వీటిలో 75 మంది రైతులు వివిధ పరికరాల కోసం డీడీలు చెల్లించగా, 16 మంది రైతులకు పరికరాలు పంపిణీ చేశామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. దివ్యాంగులకు స్కూటీ రెట్రోఫిటెడ్ 20, ల్యాప్ టాప్ లు 3,ట్యాబ్ 1, స్మార్ట్ ఫోన్ 1 పంపిణీ చేశామని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్

చొప్పదండి ఎమ్మెల్యే , కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం

కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 23 (జనంసాక్షి) : స్వాతంత్ర సమరయోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థా పకులు, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజు నగరంలోని సుభాష్ నగర్‌లో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం హాజరై కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం లతో పాటు పలువురు నేతలతో కలిసి సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధులు, అఖిలభారత కాంగ్రెస్ కు రెండుసార్లు అధ్యక్షులుగా వ్యవహరించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం ద్వారా స్వాతంత్రం సిద్ధిస్తుంది అని నమ్మి ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థను స్థాపించి ఆంగ్లేయులు అనేకసార్లు జైల్లో నిర్బంధానికి గురిచేసి ఇబ్బందులు పెట్టినా నమ్మిన సిద్ధాంతం కోసం ఈ దేశ ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప వ్యక్తి నేడు వారి ఆశయాలను వారి సిద్ధాంతాలను నేటి యువత పునికి పుచ్చుకోవాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ వారి ఆశ సాధన కోసం కృషి చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పక్షాన ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, బానోతు శ్రావణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, గంట కళ్యాణి శ్రీనివాస్, కుర్ర పోచయ్య, అమీర్, చర్ల పద్మ, మహమ్మద్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

రామగుండం కార్పొరేషన్ ఇంచార్జీ కమిషనర్‌ను బదిలీ చేయండి

- రాష్ట్రంలో మున్సిపల్ కమిషనర్ల బదిలీకి ఒక రూల్
- రామగుండం కమిషనర్ కు ఒక రూలా
- లేక రూలింగ్ పార్టీ అండనా
- అధికార పార్టీకి సహకరిస్తున్నందుకు బదిలి ఉండదా
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కి రాసిన లేఖలో మద్దెల దినేష్

గోదావరిఖని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ ఇంచార్జీ కమిషనర్ ను బదిలీ చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి కి రాసిన లేఖ లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) గా 2023 జూలై 22 న జిల్లాలో బాధ్యతలు తీసుకున్నారని , తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 నవంబర్ 30న జరిగిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రామ గుండం అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా కొన సాగిందని ఆయన పేర్కొన్నారు. అట్టి ఎన్నికల సమయంలో సుమారు 200కు పైగా పోలింగ్ బూత్ లలో అధికారులు మరియు ఓటర్ల సౌకర్యార్థం కొన్ని కాంట్రాక్టు పద్ధతిన ఏర్పాటు చేసిన సౌకర్యాలకు సంబందించిన నిధులలో అవకతవకలు జరిగాయని , సంభదించిన నిధులు మాయం అయ్యాయని అనేక ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు పేర్కొన్నా రు. అదే విధంగా తెలంగాణలో తదుపరి భారత సాధారణ ఎన్నికలు 18వ లోక్‌సభకు 17 మంది సభ్యులను ఎన్నుకు నేందుకు 2023 మే 13న ఎన్నికలు జరిగాయని, పార్లమెం ట్ ఎన్నికలు జరిగినప్పుడు కూడ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా

కూడా ఇట్టి అధికారి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించడం జరిగిందని, ఇట్టి ఎన్నికలలో కూడ అధికారులకు, ఓటర్లకు సౌకర్యాలు కల్పించడంలో కాంట్రాక్టర్లకు పనులు అప్ప జెప్పితే నిధులు లెక్కలేవని, వాటిని ఇప్పటికి పనులు చేసిన వారికి నిధులు అందలేదని ఆరోపణలు అనేకం ఉన్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా 2023 నవంబర్ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని, తదనంతరం అదనపు కలెక్టర్ మరియు రామగుండం నగర పాలక సంస్థ ఇంచార్జీ కమిషనర్ గా వ్యవహరిస్తూ అధికారపార్టీ బలంతో అధికార పార్టీ నాయకురాలిగా చెలామణి అవుతూ తన వ్యవహరశైలిని మార్చుకోకుండా ముందుకు సాగుతుందని ఆయన ఆరోపించారు. రామగుండం నగర పాలక సంస్థకు కమిషనర్లు గా పనిచేస్తున్న అధికార్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అనేక రకాలుగా ఒత్తిడి చేయడం అలవాటుగా చేసుకొని వారు ట్రాన్స్ఫర్లు పెట్టుకొని వెళ్లే విధంగా ప్రణాళిక చేసిందని ఆయన ఆరోపించారు. ఇక ఇదే అదనుగా భావించి ఇట్టి అదనపు కలెక్టరే రామగుండం నగర పాలక సంస్థకు ఇంచార్జీ కమిషనర్‌గా 2024 సెప్టెంబర్ లో బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఇంచార్జీ కమిషనర్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి పూర్తి స్థాయిలో అధికార పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ కి విధేయురాలుగా ఉంటూ ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కేవలం కాంగ్రెస్ పార్టీకి, వారి నాయకులకు, స్థానిక ఎమ్మెల్యేకు మాత్రమే పనులు చేసుకుంటూ అనధికారిక కాంగ్రెస్ పార్టీ నాయకురాలిగా రామగుండం కార్పొరేషన్ లో కొనసాగుతుందని ఆయన ఆరోపించారు. రామగుండం నగర పాలక సంస్థలో పనులు చేస్తున్న సిబ్బందిని, కార్మికులను మానసికంగా కావాలనే నాన రకాలుగా ఇబ్బందులకు గురిచేయడం జరుగుతుందని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇట్టి అధికారిణి ఇంకా స్థానిక రామగుండం కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్‌గా కొనసాగితే మాత్రం అధికార పార్టీకి అన్ని రకాలుగా సహాయ సహకారాలు తాను అధికారాన్ని అంతా ఉపయోగించి వారి పార్టీ నేతలకు అన్ని రకాలుగా

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యం

- మహిళలు వ్యాపార రంగంతో ఆర్థికాభివృద్ధి చెందాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

పాలకుర్తి, జనవరి 23(జనంసాక్షి): కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ మండపం డీఆర్డీఏకు అప్పగించగా రూ.47 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాలును ఎమ్మెల్యే యశస్వి నిరెడ్డితో కలిసి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను మహిళాభివృద్ధికి ఇస్తుం దన్నారు.మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో అన్ని రకాల పథకాలను మహిళల పేరుతోనే అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మీ పథకం, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంక్లు, మహిళలకు వడ్డీలేని రుణాలు, అద్దెకు బస్సులు అందిస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలను త్వరలో చేపట్టబోతున్నట్లు తెలిపారు. రెండేళ్లలో మహిళా సంఘాలకు రూ.40 వేల కోట్లు వడ్డీలేని రుణాలను అందించిన ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు. పొదుపు సంఘాల మహిళలు ప్రమాదవశాత్తు మరణించిన మహిళలకు రూ. 10 లక్షల చొప్పున రూ.45 కోట్లు ఎక్స్రేషియా 5 వేల మందికి అందచేశామన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు రూ.40 వేల కోట్లు వడ్డీలేని రుణాలు అందచేశామని, ఇంకా రూ.60 వేల కోట్లు కూడా వడ్డీలేని రుణాలను మహిళా సంఘాలకు అందజేస్తామన్నారు. వడ్డీలేని రుణాల వల్ల మహిళలు అప్పుల భారమే లేకుండా తమ ఆర్థిక కార్యకలాపాలను విస్తరించగలుగుతున్నారని అన్నారు. రుణాలను కిరాణ, దుకాణాలు, పాడి పరిశ్రమ, పశుపోషణ వవసాయ అనుబంధ కార్యకలాపాలు, హస్తకళలు, కుటీర పరిశ్రమలు వంటి పనుల కోసం వినియోగిస్తున్నారని ఆమె తెలిపారు. దీంతో మహిళల ఆదాయం పెరిగి కుటుంబ ఆర్థిక స్థితి మెరుగు పడుతోందని అన్నారు. ముదిరాజు కులస్తులకు వ్యాపారం కోసం మొబైల్ వ్యాను మంజూరి చేస్తున్నట్లు తెలిపారు. పాలకుర్తిలో ఫంక్షన్ హాలును అప్పగిస్తున్నట్లు వెల్లడించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, చిన్న వ్యాపారాలు, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం అని తెలిపారు. దీంతో మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొంది, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విరెడ్డి మాట్లాడుతూ కొడకండ్ల, పెద్దవంగర, రాయపర్తి మండలాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు నిధులు మంజూరి చేయాలని మంత్రి సీతక్కను కోరడంతో వెంటనే మంజూరి చేశారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వానభాషా షేక్ మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను అభివృద్ధి చేయడానికి జిల్లాలోని పలు మండలాల్లో వనితా టీ స్టాల్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి-లక్ష్మీనారాయణ, అదనపు కలెక్టర్ పర్కార్ పింకేష్ కుమార్, డీఆర్డీవో పీడీ వసంత, ఆదనపు పీడీ నూరోద్దిన్, తహసీల్దార్ సరస్వతీ, ఎంపీడీవో వేదవతి. డీపీఆర్వో పల్లవి, పాలకుర్తి, కొడకండ్ల. మార్కెట్ చైర్పర్సన్ లు లావుడ్యా మంజుల, నల్ల అండాలు, పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయ, నాయకులు రాపాక సత్యనారాయణ. గిరగాని కుమారస్వామి, ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, జనవరి 23 (జనంసాక్షి): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి., విద్యుత్, పంచా యతీరాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాల ని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, రహదారులపై కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కూరగాయల వ్యాపారులు రహదారులపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఏర్పాట్లు చేయాలని, ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దు చేయాలని, వారి వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. అంతర్గత రహదారులలో కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల బెడదను నివారించడాని కి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.డి.సి.పి. మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల నివారణను 20 శాతం మేర తగ్గించేలా లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, జిల్లాలో 30 హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, నగర పరిధిలో వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. రహదారి ప్రమా దాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సోమన్నను దర్శించుకున్న మంత్రి సీతక్క

పాలకుర్తి, జనవరి 23 (జనంసాక్షి): రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) శుక్రవారం సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం స్వయంభు, శ్రీ సోమేశ్వరలక్ష్మీ నర్సింహ స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితో కలిసి పూజలు చేశారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఆలయ పూజారులు మంత్రి సీతక్కకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు సన్మానించారు. తీర్థ ప్రసాదాలను అందచేశారు. ఆలయ అభివృద్ధిని పరిసరాలను పరిశీలి ంచారు. ఆమె వెంట డీసీసీ అధ్యక్షురాలు లాకావత్ ధన్వంతి- లక్ష్మీనారాయణ, కలెక్టర్ రిజ్వాన్బాషా షేక్.అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమ హేంద్ర నాయక్, డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ సరస్వతీ, ఎంపీడీవో వర్కల వేధవతి, మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజులభాస్కర్, దేవస్థానం ఏవో లక్ష్మీప్రసన్న, బ్లాక్ కాంగ్రె స్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి పాల్గొన్నారు.

ఇండియాలో ఫుల్ స్టాక్ ప్లేను ప్రకటించిన లెనోవో

హైదరాబాద్, జనవరి 23 (జనంసాక్షి) : ప్లాట్ ఫామ్ ఇన్నోవేషన్, ఏఐ ట్రాన్స్ ఫర్మేషన్, సెక్యూరిటీ ఫస్ట్ ఇంజినీరింగ్ కు ఆర్కిస్ట్రేషన్ హబ్ లుగా వేగం గా మారుతున్న భారత్ గ్లోబల్ కేప బిలిటీ సెంటర్ల (జీసీసీల) కోసం లెనోవో తన ఫుల్ స్టాక్ ఆఫరింగ్స్ ను ప్రకటించిందని ఆ సంస్థ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. వారు మాట్లాడుతూ జీసీసీలు డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ నుంచి డిజిటల్ ఆర్కిస్ట్రేషన్ వైపు మారుతున్న క్రమంలో, వాటి టెక్ మాండేట్లు మరిం త లేయర్డ్ గా, సురక్షితంగా, ఆప్టిమైజ్ డ్ గా మారు తున్నాయని తెలిపారు. ఎడ్జ్ నుంచి క్లౌడ్ వరకు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ నుంచి ఇంటెలిజెన్స్ వరకు విస్తరిం చేలా ఈ అవసరాలు రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు. ఇటీవలి లెనోవో సర్వే ప్రకారం ఏఐ స్కేలింగ్ ఆధునిక ఇన్ ఫ్రాస్ట్రక్చర్, వర్క్ ఫోర్స్ ప్రొడక్టివిటీ కాంప్లయన్స్, సెక్యూరిటీ, సస్టెయినబి లిటీ వంటి అంశాల్లో వ్యూహాత్మక టెక్నాలజీ మారు తోందని తెలిపారు.

రూ.100 రూపాయలకే వైద్యం అభినందనీయం

లయన్స్ జనరల్ ఆసుపత్రిని ప్రారంభించిన బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి

బోధన్, జనవరి 23 (జనంసాక్షి) : లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని వంద రూపాయలకే వైద్యం అందించడం ప్రశంసనీయమని బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు పి సుదర్శన్ రెడ్డి కొనియాడారు. లయన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 ఏళ్లుగా ప్రజలకు సేవ చేయడాన్ని ఆయన అభినందించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లయన్స్ జనరల్ ఆసుపత్రి ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ప్రభుత్వ సలహాదారు పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రోగులకు సరైన వైద్య పరీక్షలు నిర్వహించి హెవీ డోస్ మందులు కాకుండా వ్యాధి తీవ్రతను బట్టి సరసమైన ధరలలో మందులు అందించాలని సూచించారు. లయన్స్ ఆసుపత్రికి తన సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇవ్వడంతో పాటు ఇలాంటి పనులకు శ్రీకారం చుట్టిన క్లబ్ ప్రతినిధులను, సభ్యులను అభినందించారు. లయన్స్ క్లబ్ ల సేవలు మరిన్ని అందించి జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, లయన్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ చైర్మన్ బాబురావు, లయన్స్ 320డి చైర్మన్ అమర్ నాథ్ బాబు, లయన్ సూర్య రాజ్, లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వేమూరి లక్ష్మి, లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నర్సింహా రెడ్డి, లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు పోలవరపు బసవేశ్వర్ రావు, క్లబ్ ప్రతినిధులు కొడాలి కిషోర్, శశిభూషణ్, విద్యావికాస్ శ్రీనివాసరావు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఉర్దూగర్ షాది ఖానాకు వర్క్ నిధులతో చేపట్టిన పనులను బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మాజీ కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారు.

ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో వ్యూహాత్మక ప్రాజెక్టులు

ఇన్‌ఫోర్టెకార్ప్-ప్రాక్సియన్ టెక్-ఫైడైమెన్షన్స్ మధ్య వ్యూహాత్మక ఒప్పందం

హైదరాబాద్ / లండన్ జనవరి 23 (జనంసాక్షి) : ఏరోస్పేస్, డిఫెన్స్, ఐటీ, హై-టెక్నాలజీ రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసేందుకు ఇన్‌ఫోర్టెకార్ప్ సొల్యూషన్స్ లిమిటెడ్ (యుకే), ప్రాక్సియన్ టెక్, ఫైడైమెన్షన్స్ సంస్థలు త్రైపాక్షిక వ్యూహాత్మక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ద్వారా భారత్, యునైటెడ్ కింగ్‌డమ్, యూరప్ తదితర అంతర్జాతీయ మార్కెట్లలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్, ఐటీ, ఐటీఈఎస్ రంగాల్లో ఉద్భవిస్తున్న అవకాశాలను సంయుక్తంగా వినియోగించుకోవాలని సంస్థలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఒప్పందం ప్రకారం ఇన్‌ఫోర్టెకార్ప్ సంస్థ తన గ్లోబల్ మార్కెట్ యాక్సెస్, వ్యూహాత్మక భాగస్వామ్యాలు, ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ సామర్థ్యాలను వినియోగించనుంది. ప్రాక్సియన్ టెక్ అధునాతన ఇంజినీరింగ్, డిజైన్, ఇన్నోవేషన్ ఆధారిత టెక్నాలజీ అభివృద్ధిలో తన నైపుణ్యాన్ని అందించనుంది. ఫైడైమెన్షన్స్ ఐటీ, ఐటీఈఎస్, సిస్టమ్స్ ఇంటిగ్రేషన్, క్లిష్టమైన టెక్నాలజీ ప్రాజెక్టుల అమలులో సహకారం అందించనుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో వ్యూహాత్మక ప్రాజెక్టులు, టెండర్లను సంయుక్తంగా సాధించడం, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, స్వదేశీకరణ, లోకలైజేషన్‌కు ప్రోత్సాహం ఇవ్వడం, గ్లోబల్ ఓఈఎంలు, ప్రభుత్వ ఖాతాదారులకు మిషన్-క్రిటికల్ సొల్యూషన్లు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు సంస్థలు తెలిపాయి. ఈ సందర్భంగా ఇన్‌ఫోర్టెకార్ప్ సొల్యూషన్స్ లిమిటెడ్ కో-ఫౌండర్ (ఏరోస్పేస్, డిఫెన్స్ - యుకే, ఓవర్సీస్) రాజు కీర్చిపల్లి మాట్లాడుతూ, ఈ ఒప్పందం ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో విశ్వసనీయమైన ఎకోసిస్టమ్ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. మూడు సంస్థల సమిష్టి బలాలతో ప్రపంచ స్థాయి, నాణ్యమైన పరిష్కారాలను అందించగలుగుతామని పేర్కొన్నారు. ప్రాక్సియన్ టెక్, ఫైడైమెన్షన్స్ ప్రతినిధులు కూడా ఈ భాగస్వామ్యం డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉండటంతో పాటు, దీర్ఘకాలిక వృద్ధి, స్థిరత్వానికి దోహదపడుతుందని తెలిపారు.

బాధ్యతలు చేపట్టిన కమిషనర్ సంపత్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న క్రమంలో మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వేములవాడలో విధులు నిర్వహించిన గొనె అన్వేషు మంచిర్యాలకు బదిలీ కాగా మంచిర్యాల విధులు నిర్వహిస్తు న్న కమిషనర్ సంపత్ కుమార్ శుక్రవారం వేములవాడలొ బాధ్యతలు చేపట్టారు.

జేఏసీ బంద్ విజయవంతం

ఖానాపూర్ జనవరి 23 (జనంసాక్షి): ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఉట్నూర్ ప్రాంతానికి ఎమ్మెల్యే ప్రజాభిప్రాయం లేకుండా తరలించారని ఆరోపిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో ఇచ్చిన బంద్ నియోజకవర్గ కేంద్రంలో విజయవంతమైంది. శుక్రవారం బంద్ సందర్భంగా జేఏసీ నాయకులు పట్టణంలోని ప్రధాన దారిలో పర్యటిస్తూ ఇంటిగ్రేటెడ్ పాఠశాల తరలించారని నినాదాలు చేస్తూ వాహన ర్యాలీ నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో బందోబస్తు గస్తీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

మేడిగడ్డ బారేజ్‌కు ఎన్డిటి పరీక్షలు

మహదేవపూర్ జనవరి (జనంసాక్షి): మేడిగడ్డ (లక్ష్మి)బారేజ్ డ్యామేజీపై నేషనల్ డ్యాం సేఫ్టీ ఆదేశాల మేరకు సిడబ్ల్యూపిఆర్ఎస్ బృందంతో కలిసి మ్యారేజి దెబ్బతిన్న పిల్లలకు ఎండిడి పరీక్షలు కొనసాగుతున్నాయి. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఆదేశాల మేరకు, సిడబ్ల్యూపిఆర్ఎస్ బృందం, మెడిగడ్డ బ్యారేజ్ దెబ్బతిన్న పిల్లలకు, ఎన్డిటి పరీక్షలను బృందం సభ్యులు రెండవ రోజు కొనసాగించడం జరుగుతుంది. మెడిగడ్డకు సంబంధించిన కుంగిపోయిన పిల్లర్ల, మరమ్మత్తు కొరకు సి డబ్ల్యూ పి ఆర్ ఎస్ బృందం, గురువారం నుండి ఎన్ డి టి పరీక్షలను కొనసాగిస్తుంది, యధావిధిగా శుక్రవారం రెండవ రోజు పరీక్షలను కొనసాగించింది, బృందం పరీక్షల్లో, ప్రస్తుతం పిల్లర్ల పరిస్థితి, డ్రిల్లింగ్ సహాయంతో పరీక్షించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ఉన్నారు.

106 బాల కార్మికులకు విముక్తి

- జిల్లాలో ఆపరేషన్ స్మైల్ విజయవంతం
- వికారాబాద్ ఎస్పీ స్నేహమే నెహ్రా

వికారాబాద్ జిల్లా బ్యూరో జనవరి 23 (జనంసాక్షి): జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఆపరేషన్ స్మైల్-చీఏఏ లో భాగంగా 106 మంది పిల్లల రక్షణ కల్పించినట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో బాలల రక్షణ , బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం చేపట్టిన "ఆపరేషన్ స్మైల్-చీఏఏ" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ఇప్పటివరకు మొత్తం 106 మంది పిల్లలను రక్షించడం జరిగిందని, ఇందులో 90 మంది బాలురు, 16 మంది బాలికలు ఉన్నారని ఎస్పీ తెలిపారు.ముఖ్యంగా జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కుటుంబాలకు చెందిన పిల్లలను కూడా ఈ ఆపరేషన్ ద్వారా గుర్తించడం జరిగింది. ఇలా రక్షించిన వారిలో బీహార్ నుండి 05, రాజస్థాన్ నుండి 02, ఆంధ్రప్రదేశ్ నుండి 01, పశ్చిమ బెంగాల్ నుండి 01, జార్ఖండ్ నుండి 01 మరియు కర్ణాటక నుండి 01 చొప్పున పిల్లలు ఉన్నారు. వీరిని వారి తల్లిదండ్రుల చెంతకు లేదా సంరక్షణాలయాలకు చేర్చడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఇటుక బట్టీలు, బేకరీలు, హోటళ్లు మరియు ఇతర వాణిజ్య సముదాయాలలో తనిఖీలు నిర్వహించి, అక్కడ వెట్టిచాకిరి చేస్తున్న పిల్లలకు విముక్తి కల్పించారు. చదువుకోవాల్సిన వయసులో పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు అతిక్రమించి పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ హెచ్చరించారు.

ఈ క్రమంలో ఇప్పటివరకు బాధ్యులైన యజమానులపై మొత్తం 23 ఎఫ్.ఐ.ఆర్ లను నమోదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. పిల్లల భవిష్యత్తు బడిలోనే ఉందని, వారి బాల్యాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా పిల్లలు పని చేస్తూ కనిపిస్తే లేదా బాలల హక్కులకు భంగం వాటిల్లే ఘటనలు దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని ప్రజలకు తెలిపారు.

విజయ డైరీలో బిల్లులు రాక రైతులు ఆందోళన

వెల్దండ మేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన రైతులు

వెల్దండ జనవరి 23 (జనంసాక్షి) : వెల్దండ మండల కేంద్రంలో విజయ పాల ఉత్పత్తి సహకార సంఘం పాడి రైతులు బిఎంసి మేనేజర్ మమతకి వినతి పత్రం అందజేయడం జరిగింది.వెల్దండ మండల కేంద్రంలో ఉన్నటువంటి విజయ పాల సెంటర్లలో బిల్లులు సకాలంలో రావడం లేదని, బిఎంసి నుండి వచ్చే ఇన్ఫర్మేషన్ ఫ్యాట్ , ఎస్ఎన్ఎఫ్ కరెక్టుగా లేదని, ఎన్నిసార్లు చెప్పినా బిఎంసి సిబ్బంది పట్టించుకోవడం లేదని వెల్దండ సొసైటీ మొత్తం లావాదేవీలలో నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత తొందరగా చర్య తీసుకోవాలని బిఎంసి మేనేజర్ మమతకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడి రైతులు యన్నం విజేందర్ రెడ్డి, గోసుల సాయిలు, చలిచీమల నిరంజన్, సిర్సనగండ్ల శేఖర్, యన్నం రాజేందర్ రెడ్డి, అన్నెపు ప్రశాంత్, రఘుమా రెడ్డి, రవీందర్ రెడ్డి, అంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

జనంసాక్షి నిష్పక్షపాత పత్రిక

బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ శైలజ

బోడుప్పల్ జనవరి (జనంసాక్షి): ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకవస్తున్న పత్రిక జనంసాక్షి అని బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ శైలజ అన్నారు. జనంసాక్షి దినపత్రిక క్యాలెండర్ ను ప్రతినిధి, మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుందర్ తో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. అవినీతిపై సమరం చేస్తూ విశ్వసనీయతను సంపాదిం చుకుందని, ప్రజలకు ఉపయోగపడే వార్తలతో పాటు సమాజ అభివృద్ధికి దోహదపడే సమాచారాన్ని అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ హరిలాల్, డీఈ సాయినాథ్ గౌడ్, ఏఈ రాకేష్, జర్నలిస్టులు ఎన్ రాము యాదవ్, చిన్నం మధు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు పక్కా

- మంత్రి వివేక్ వెంకటస్వామి ధీమా

సంగారెడ్డి, జనవరి 23 (జనంసాక్షి) : రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు పక్కా అని ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్వెంకటస్వామి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ బై పోల్, సర్పంచ్ ఎన్నికల తర్వాత పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ వచ్చిందన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం ముత్తంగి, జిన్నారంలో మంత్రి పర్యటించారు. ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, జిన్నారం, గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు లేవని, తాను చేయించిన సర్వేలో పార్టీ తప్పక విజయం సాధిస్తుందని తేలిందన్నారు. అభ్యర్థుల ఎంపిక సక్రమంగా జరగాలన్నారు. టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, అలాంటి వారికి భవిష్యత్తులో అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారని, అందరూ కలిసి పార్టీ అభ్యర్థులను గెలిచింపుకోవాలన్నారు. కొత్త రేషన్ కార్డుల ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్న మంత్రి.. ఇండ్ల విషయంలో గత ప్ర భుత్వం ప్రజల్ని మోసం చేసిందని విమర్శించా రు. ప్రజల దగ్గరకు వెళ్ళినప్పుడు 6 గ్యారంటీల గురించి వివరించాలన్నారు. మహిళలకుకు పెట్రోల్ బంకులు శాంక్షన్ చేయిస్తామన్నారు. ఎదుటి పార్టీ విమర్శలకు గట్టి కౌంటర్అవ్వాలని సూచించారు. పఠాన్ చెరులో పోల్ మేనేజమెంట్ సరిగా లేక ఓడిపోయామన్నారు. కార్మికుల వైపే కాంగ్రెస్ పార్టీ ఉందని చెప్పారు.

గణతంత్ర దినోత్సవ వేళ బాంబు బెదిరింపులు

- యూపి, గుజరాత్‌లో స్కూళ్లకు బెదిరింపు కాల్స్

న్యూఢిల్లీ, జనవరి 23 (జనంసాక్షి) : గణతంత్ర దినోత్సవానికి ముందు దేశ వ్యాప్తంగా భద్రతా దళాలు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉత్తర్ ప్రదేశ్ నొయిడాలోని శివనాడార్ పాఠశాల సహా గుజరాత్ అహ్మదాబాద్‌లోని సెయింట్ కబీర్, సెయింట్ జేవియార్ పాఠశాలలకు బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చాయి. ఈ విషయమై వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ముమ్మర తనిఖీలు చేపట్టారు. పాఠశాల నిర్వాహకులు, తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో పాటు సెలవు ప్రకటించి విద్యార్థులను ఇంటికి పంపించారు. పాఠశాలల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లు క్షుణ్ణంగా గాలింపు చర్యలు చేపట్టాయి. అయితే ప్రాథమిక తనిఖీల అనంతరం ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు తెలిపారు. ఇటీవల ఇలాంటి బెదిరింపు కాల్స్ ఎక్కువ అవుతున్నాయని, సంఘ విద్రోహులు సహా కొంతమంది ఆకతాయిలే ఇలాంటి కాల్స్ చేసి బెదిరిస్తున్నారన్నారు. సదరు బెదిరింపు కాల్, ఇ-మెయిల్ ఎక్కడ నుంచి వచ్చాయన్న విషయాన్ని తెలుసుకునే దిశగా ఐటీ అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు.

ఔదార్యం చాటుకున్న కెసిఆర్

- మెడిసిన్ చదువుకోవడానికి విద్యార్థికి సాయం

గజ్వేల్, జనవరి 23 (జనంసాక్షి) : మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మరోసారి ఔదార్యాన్ని చాటారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు, ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీశ్ కుటుంబానికి కేసీఆర్ అండగా నిలిచారు. పార్టీలో మొదటి నుంచి క్రియాశీలకంగా వ్యవహరించిన కుసుమ జగదీశ్ రెండేళ్ల క్రితం అనారోగ్యంతో కన్నుమూశారు. జగదీశ్ కుమార్తె సుకీర్తి మెడిసిన్ చదవడానికి ప్రయత్నిస్తున్న విషయం గురించి కేసీఆర్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్నారు. ఆమె మెడిసిన్ చదవడానికి అవసరమైన ఫీజు చెక్కును శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో సుకీర్తికి అందజేశారు. మంచిగా చదువుకోవాలని, ఆమె కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని సుకీర్తిని ఆశీర్వదించారు. సుకీర్తితో పాటు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ములుగు బీఆర్ఎస్ శ్రేణులు కేసీఆర్‌ను కలిశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ కార్యకర్తల పట్ల చూపే ఆదరణకు ఈ సంఘటన ఒక నిదర్శనమని ఆ పార్టీ నేతలు తెలిపారు. కుసుమ జగదీశ్ కుటుంబానికి అధినేత అందించిన ఈ ఆర్థిక సహాయం ఆ కుటుంబంలో కొత్త వెలుగును నింపిందని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.

అండమాన్ -నికోబార్ దీవుల పేరును ఆజాద్ హిందూగా మార్చాలి

- నేతాజీ జయంతి సందర్భంగా కవిత డిమాండ్..
- ప్రధాని మోడీకి కవిత లేఖ

హైదరాబాద్ (జనంసాక్షి) : అండమాన్ -నికోబార్ దీవుల పేరును ఆజాద్ హిందూగా మార్చాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో శక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. నివాళుల అనంతరం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నేతలతో కవిత సమావేశమయ్యారు. అండమాన్-నికోబార్ దీవుల పేరును మార్చి 'ఆజాద్ హిందూ'గా నామకరణం చేయాలన్న ఫార్వర్డ్ బ్లాక్ డిమాండ్‌కు తెలంగాణ జాగృతి సంపూర్ణ మద్దతు ఇస్తుందని కవిత స్పష్టం చేశారు. ఈ డిమాండ్‌కు సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసినట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, అండమాన్ నికోబార్ అనే పేరు బ్రిటిష్ పాలకులు పెట్టినదని, వారి గుర్తింపును కొనసాగించకుండా దేశ స్వాతంత్ర్య పోరాటానికి ప్రాణం పెట్టిన నేతాజీ పేరును ఆ దీవులకు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న దేశవ్యాప్తంగా ట్విట్టర్‌లో హ్యాష్‌ట్యాగ్ ఉద్యమం నిర్వహిస్తామని, జాగృతి నెట్‌వర్క్ ద్వారా అన్ని రాష్ట్రాల్లో ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం జనవరి 26న నేతాజీ గౌరవార్థం అండమాన్ పేరు మారుస్తుందని ఆశిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. స్వాతంత్రం అడిగితే రాదని, తీసుకోవాలని నేతాజీ చెప్పిన మాటలను గుర్తు చేశారు. యువత రక్తం ఇస్తే స్వాతంత్రం తెస్తానని ఆయన ఇచ్చిన పిలుపు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఉన్నత కుటుంబంలో పుట్టి, ఐఏఎస్‌లో నాలుగో ర్యాంక్ సాధించినప్పటికీ బ్రిటిష్ ప్రభుత్వానికి పని చేయలేనని ఆ పదవిని వదిలేసి ఆజాద్ హిందూ ఫౌజ్‌ను స్థాపించిన నేతాజీ త్యాగాన్ని కవిత కొనియాడారు.

ఝాన్సీ లక్ష్మీభాయ్ రెజిమెంట్‌ను ఏర్పాటు

మహిళలకు సైన్యంలో అవకాశం కల్పించి ఝాన్సీ లక్ష్మీభాయ్ రెజిమెంట్‌ను ఏర్పాటు చేసిన నేతాజీ దూరదృష్టిని కవిత గుర్తు చేశారు. నేటికీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వాలు ఆలస్యం చేస్తున్నాయని విమర్శించారు. నేతాజీ దేశం గర్వించదగ్గ మహానాయకుడని, ఆయన లెగసీని కాపాడుకోవాలంటే అండమాన్ - నికోబార్ దీవులకు తప్పకుండా 'ఆజాద్ హిందూ' అనే పేరు పెట్టాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. గతంలో రాజకీయ లబ్ధి కోసం హైదరాబాద్ పేరు మార్పు హామీలు ఇచ్చిన బీజేపీ, నేతాజీ వంటి మహానాయకుల విషయంలో మాత్రం చిత్తశుద్ధితో ముందుకు రావాలని ఆమె కోరారు.

10 కోట్ల పరిహారం.. బేషరతుగా క్షమాపణ

- స్పీకర్ మాజీ ఎమ్మెల్యేకు లీగల్ నోటీస్
- గడ్డం మెతుకు మధ్య మాటల మంటలు
- వ్యక్తిగత ప్రతిష్టకు భంగం

వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 23 (జనంసాక్షి): మున్సిపల్ ఎన్నికల ముందు ఇద్దరు అగ్రనేతల మధ్య మాటల మంటలు మొదలైంది. మొదటిసారిగా ఒక ఉన్నత హోదాలో ఉన్న నాయకులు మొదటిసారిగా పరువుకు సంబంధించి లీగల్ నోటీస్ ఇచ్చారు. భవిష్య వికారాబాద్ చరిత్రలో ఇది మొదటిది కావచ్చు. మున్సిపల్ పోరు కు ముందు లీగల్ నోటీస్ జారీ తెరపైకి రావడంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది వివరాల్లోకి వెళితే.తనపై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించిన వికారాబాద్ మాజీ శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీసులు పంపించారు.మానసికంగా క్షోభ పెట్టినందుకు పది కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించడంతో పాటుగా వారం రోజుల్లో బహిరంగంగా క్షమాపణలు లీగల్ నోటీసులో పేర్కొన్నారు. లేకపోతే చట్టం ప్రకారం న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ జనవరి జనవరి 14 జనవరి 19, 2026 తేదీలలో మీడియా సమావేశాలలో నిర్లక్ష్యంగా మాట్లాడుతూ తనపై నిరాధార, తప్పుడు, అసత్య, అభూత కల్పనలు, కట్టు కథలతో కూడిన అవినీతి ఆరోపణలతో పాటుగా తన వ్యక్తిగత జీవితానికి, గౌరవానికి భంగం కలిగించే విదంగా వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటిసులో పేర్కొన్నారు. జనవరి 19న మీడియా సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ శాసన వ్యవస్థ లో అత్యున్నతమైన శాసన సభాపతి పదవిని అవమానించే విదంగా శాసనసభ్యుల అనర్హత అంశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వందల కోట్లు లంచంగా తీసుకున్నారని మెతుకు ఆనంద్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది రాజ్యాంగ బద్దమైన పదవిని అవమానించడమేనని పేర్కొన్నారు. అదేవిధంగా వికారాబాద్ పురపాలక సంఘాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నారనే కట్టు కథలు అల్లారని వివరించారు. జనవరి 14, 2026న మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనను బుల్లెట్ రాజు అంటూ అవహేళనగా మాట్లాడి వ్యక్తిగతంగా మనసును గాయపరిచారు. అదేవిధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్ల నుండి లంచాలు వసూలు చేస్తున్నానని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ప్రజాస్వామ్యంలో, రాజకీయ వ్యవస్థలో ఇతరులపై విమర్శలు చేసే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం రాజ్యాంగం కల్పించింది. కానీ నిరాధార ఆరోపణలు చేయడం మాత్రం అత్యున్నత పదవులను అవమానించడం మరియు వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడానికి చేసే ప్రయత్నం అవుతుంది. ఇలాంటి చర్యలను సమాజంతో పాటుగా, న్యాయస్థానాలు కూడా సమర్దించవు. భారతీయ న్యాయ సంహిత 2023 లోని సెక్షన్ 499, 500 ల ప్రకారం దురుద్దేశ ఆరోపణలు చేసిన వారు శిక్ష అర్హులు అని లీగల్ నోటీసులో పేర్కొన్నారు .అట్టడుగు స్థాయి నుంచి వచ్చి శాసన వ్యవస్థలో అత్యున్నతమైన శాసన సభాపతి హోదాలో ఉంటూ, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంతో పాటుగా, వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయిస్తున్న గడ్డం ప్రసాద్ కుమార్ పై ఇలాంటి అసత్యమైన ఆరోపణలు చేయడం వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించడమేనని పేర్కొన్నారు.అసత్య ఆరోపణలతో నా మనసును క్షోభ పెట్టినందుకు మెతుకు ఆనంద్ పది కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించడంతో పాటుగా ఏడు రోజులలో తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని మీడియా ద్వారా బహిరంగంగా క్షమాపణలు తెలపాలని లేకపోతే న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు తీసుకుంటామని న్యాయవాదుల ద్వారా (పోస్ట్ లో) లీగల్ నోటీసులను తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పంపించారు.

విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత

- రూ.200 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 23 (జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా కొల్లూరు గ్రామంలోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన-2026 ముగింపు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల వైజ్ఞానిక ఆవిష్కరణల స్టాళ్లను పరిశీలించి, వాటి ఉపయోగాలు, సాంకేతిక అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఆలోచనా విధానం, సృజనాత్మకతను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పోటీ ప్రపంచంలో మన పిల్లలు రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్‌మెంట్, సృజనాత్మకత తప్పనిసరిగా అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రాథమిక విద్య నుంచి ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తూ విద్యా రంగాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌తో కూడిన క్వాలిటీ ఎడ్యుకేషన్, అలాగే మెరుగైన వైద్య సేవలను సామాన్యులకు ఉచితంగా అందించడం తెలంగాణ ప్రభుత్వ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాస్థాయిలోనే 90 శాతం వైద్య చికిత్సలు అందేలా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని, సూపర్ స్పెషాలిటీ సేవల కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజా వైద్యాన్ని పటిష్టం చేస్తున్నామని తెలిపారు. నర్సింగ్ వృత్తిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తోందని, నర్సింగ్ విద్యార్థులు విదేశాల్లో సేవలందించేందుకు జపనీస్, జర్మన్ వంటి విదేశీ భాషల్లో శిక్షణ అందిస్తున్నామని మంత్రి వివరించారు.విద్యార్థులు సృజనాత్మకత, స్కిల్, క్వాలిటీ, భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు. ప్రదర్శనలో అద్భుతమైన ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు మంత్రి నగదు బహుమతులు, షీల్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య, అంజి రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్, ఎస్సీఆర్టి డైరెక్టర్ రమేష్, అదనపు కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ సీఈఓ రామకృష్ణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తెలంగాణవ్యాప్తంగా 26న గ్రామసభలు

- కేంద్ర ఆదేశాలతో ఏఐ ఆధారిత 'సభా సార్' అమలు
- గ్రామ సభల డిజిటలైజేషన్‌కు 'సభా సార్' ప్లాట్‌ఫామ్

హైదరాబాద్, జనవరి 23 (జనంసాక్షి) : కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ గ్రామ సభల డాక్యుమెంటేషన్‌ను డిజిటల్‌గా మార్చేందుకు 'సభా సార్' అనే ఏఐ ఆధారిత ప్లాట్‌ఫామ్‌ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాట్‌ఫామ్ 2025 ఆగస్టు 14న ప్రారంభమై, ఆడియో/వీడియో రికార్డింగ్‌ల నుంచి బహుభాషల్లో ఆటోమేటిక్‌గా సమావేశ మినిట్స్‌ను రూపొందించే సౌకర్యం కలిగి ఉంది. దీనివల్ల శ్రమ తగ్గి, పారదర్శకత, సామర్థ్యం పెరుగుతాయి. రిపబ్లిక్ డే సందర్భంగా 2026 జనవరి 26న నిర్వహించనున్న ప్రత్యేక గ్రామ సభల్లో ఈ 'సభా సార్' (https://sabhasaar.panchayat.gov.in) ప్లాట్‌ఫామ్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలని కేంద్ర ప్రభుత్వం కోరింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులు తమ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులకు 'సభా సార్' వినియోగంపై ఆదేశాలు జారీ చేయాలని కమిషనర్, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ శృతి ఓఝా ఉత్తర్వులు జారీ చేశారు. సభా సార్ వల్ల పరిపాలనా భారం తగ్గి, గ్రామ సభల చర్చల సమగ్ర రికార్డులు డిజిటల్‌గా మారి, సమయానికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

27 వరకు 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమాలు

- నిజామాబాద్‌లో పాల్గొన్న డీజిపి బి.శివధర్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 23 (జనంసాక్షి) : 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా జనవరి 27వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ నెల 13న ప్రారంభమైన ఈ కార్యక్రమాలు సెలవు రోజులు మినహాయించి దాదాపు పది రోజుల పాటు కొనసాగనున్నాయి. ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈనెల 20వ తేదీన నిర్మల్ జిల్లాలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి శుక్రవారం నాడు నిజామాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు నిర్వహించిన కార్యక్రమాల సంఖ్య 3,836కు చేరింది.రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా ఈ రోడ్ సేఫ్టీ అవగాహన ప్రచారాన్ని అమలు చేస్తోంది. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతను సామూహిక ఉద్యమంగా మార్చడమే ప్రధాన ఉద్దేశంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రతి పౌరుడిలో రోడ్డు భద్రత పట్ల బాధ్యతాభావం పెంపొందించడం, ప్రమాదాలకు దారితీసే నిర్లక్ష్యపు ప్రవర్తనను తగ్గించడం, డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని బలోపేతం చేయడం ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్టం చేస్తూ సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా స్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ ఈ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. డివిజన్ స్థాయిలో ఎస్డీపీఓలు, మండల స్థాయిలో సీఐలు, ఎస్సైలు, గ్రామాల్లో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ ట్రాఫిక్ సేఫ్టీ కమిటీల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్నారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎన్‌సీసీ ప్రతినిధులు, యువత, ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ యజమానులు తదితరులను ఈ ఉద్యమంలో భాగస్వాములుగా చేస్తున్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్, విద్యార్థులు-యువత అవగాహన, గ్రామీణ రోడ్డు భద్రత, మహిళలు-కుటుంబ భద్రత, మద్యం సేవించి వాహనం నడపేవారిపై జీరో టాలరెన్స్, కార్పొరేట్-రవాణా రంగ సహకారం వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామ సభలు, విద్యాసంస్థలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్, క్యాబ్ సేవలు, మాల్స్, మార్కెట్లు, రైతు బజార్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మత సంస్థలు, స్వయం సహాయక సంఘాలతో కలిసి విస్తృత ప్రచారం చేపడుతున్నారు. ప్రమాదాలకు కారణమ వుతున్న బ్లాక్ స్పాట్ల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి, తెలంగాణను రోడ్డు భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలబెట్టే దిశగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

మిథున్ రెడ్డికి ముగిసిన ఈడీ విచారణ

హైదరాబాద్, జనవరి23 (జనంసాక్షి) : వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిర్వహించిన విచారణ ముగిసింది. దాదాపు ఏడు గంటల పాటు ఈడీ అధికారులు ఆయనను ప్రశ్నించారు. ఈ విచారణ సందర్భంగా పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక వివరాలు సేకరించినట్లు సమాచారం. ఏపీ లిక్కర్స్ స్కామ్‌కు సంబంధించిన అంశాలపై కోర్టు ఉత్తర్వులు ఉన్నందున తానేమీ మాట్లాడలేనని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా.. లిక్కర్స్ స్కామ్‌కు సంబంధించి ఇప్పటికే పలువురు నేతలపై విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో ఈడీ దర్యాప్తు మరింత కీలకంగా మారింది.

115మంది రైతులకు ప్లాట్ల కేటాయింపు

అమరావతి, జనవరి23 (జనంసాక్షి) : అమరావతిలో రాజధాని రైతులకు ఈ-లాటరీ ద్వారా 115 ప్లాట్ల కేటాయింపు చేసినట్లు ఏపీ సీఆర్డీఏ అధికారులు తెలిపారు. నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్లాట్లను కేటాయించిన వారు పేర్కొన్నారు. ల్యాండ్ అక్విజిషన్ స్థలంలో లేని ప్లాట్లు మాత్రమే కేటాయిస్తున్నామన్నారు. పల్లపు ప్రాంతాలు, సమాధుల సమీపంలో ప్లాట్లు కేటాయిస్తున్నారనేది కొంత మంది అపోహ మాత్రమేనని తెలిపారు. దక్షిణ ముఖంగా వచ్చిన ప్లాట్లను మొదటి నుంచీ రోడ్డు శూల ప్లాటుగా పరిగణించలేదని అన్నారు. రిటర్నబుల్ ప్లాట్ లేఅవుట్ రూల్స్ ప్రకారమే మొత్తం పక్రియ జరిగిందని సీఆర్డీఏ అధికారులు తెలిపారు.

మదర్ డెయిరీ ఛైర్మన్ రాజీనామా

నల్లగొండ, జనవరి23 (జనంసాక్షి) : నార్ముల్ మదర్ డెయిరీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మందడి ప్రభాకర్ రెడ్డి రెండు వారాలు తిరగకముందే తన పదవికి రాజీనామా చేశారు. నల్గొండ- రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నార్ముల్ మదర్ డెయిరీకి ఛైర్మన్ గా పనిచేసిన మధుసూదన్ రెడ్డి రాజీనామా చేయడంతో ప్రభాకర్ రెడ్డి ఆ బాధ్యతలు చేపట్టారు. పాడి రైతుల పెండింగ్ బిల్లుల విషయంలో విభేదాల కారణంగానే ప్రభాకర్ రెడ్డి.. ఛైర్మన్, డైరెక్టర్ పదవులకు రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. దీంతో తదుపరి ఛైర్మన్ ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

హోర్డింగ్ కూలడంతో వ్యక్తికి గాయాలు

ములుగు, జనవరి 23 (జనంసాక్షి) : మేడారంలో అధికారుల నిర్లక్ష్యం భక్తుల ప్రాణాల మీదకు తెచ్చింది. హరిత వై-జంక్షన్ దగ్గర లైటింగ్ నేమ్ బోర్డు ప్రమాదవశాత్తు కిందపడటంతో ఎడ్ల నర్సయ్య అనే భక్తుడికి గాయాల య్యాయి. నేను ప్రమాదంలో చిక్కుకున్న పోలీసులు, అధికారులు మానవమాత్రంగానైనా సాయం చేయలేదని క్షతగాత్రుడు వాపోయాడు. బోర్డు కుప్పకూలడానికి పోలీసులే కారణం. లైటింగ్ నేమ్ బోర్డులో ఇరుకున్న నన్ను పోలీసులు కాపాడలేదని అన్నాడు. నా భార్య బ్రతిమలాడిన అక్కడ ఉన్న పోలీసులు కనికరించలేదన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370